ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

తాడేపల్లిగూడెం : fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR,SRIKAKULAM

4-5-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 93, పేజీలు : 10+4 వెల : 6.50


రష్యా అధ్యక్షుడు పుతిన్ హత్యకు కుట్ర

'మహా' వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో షిండేకు షాక్

5లో

# జాబ్‌హాబ్‌గా ఉత్తరాంధ్ర



బుధవారం భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానకి భూమిపూజచేసిన సిఎం జగన్

## విజయనగరం జిల్లా భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయానికి సిఎం జగన్ శంకుస్థాపన

### ఉత్తరాంధ్రులకోసం మరికొన్ని ప్రాజెక్టులు: సిఎం జగన్

**భోగాపురం (విజయనగరం), మే3 (ప్రభాత వార్త) :** రాబోయే రోజుల్లో ఉత్తరాంధ్ర జాబ్ హబ్‌గా మారనుందని దీనితో ఉత్తరాంధ్ర యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరగనున్నాయని ముఖ్యమంత్రి వైఎస్.జగన్ అన్నారు. జిల్లాల పర్యటనలో భాగంగా బుధవారం సిఎం జగన్ పలు నిర్మాణాలకు శంకుస్థాపనచేశారు. జిల్లా భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం, తారకరామ తీర్థసాగర్, చింతపల్లి ఫిష్‌ల్యాండింగ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్, అదానీ డేటా సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్ట్‌కు సిఎం జగన్ పునాదిరాళ్లు వేశారు.
అనంతరం భోగాపురం మండలం సవరవిల్లి వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగించారు. రానున్న కాలంలో ఉత్తరాంధ్రుల కోసం తీసుకురానున్న అభివృద్ధి ప్రాజెక్టులు, పథకాల గురించి వివరించారు.అదానీ డేటా సెంటర్, చింతపల్లిలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్, భోగాపురం ఎయిర్ పోర్టుకు శంకుస్థాపన చేశామని, ఇందుకు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశామన్నారు. 2026 నాటికి రెండు రన్‌వేలతో ప్రాజెక్ట్ ఎయిరోపోర్టు టేక్ ఆఫ్ అవుతుందని, రూ.23.73 కోట్లతో చింతపల్లి ఫిష్ ల్యాండింగ్ సెంటర్ నిర్మాణం చేపట్టామని తెలిపారు. ఈ ప్రాంతానికి భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం కీర్తికిరీటంగా నిలవబోతోందని అభివర్ణించారు. ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర వైభవానికి భోగాపురంఎయిర్‌పోర్టు కేంద్ర బిందువుగా నిలవబోతోందన్నారు. భోగాపురం ≫2



పంటను కాపాడుకునేందుకు ప్రయత్నిస్తున్న రైతు

# అకాల వర్షంతో తీవ్ర నష్టం

## భారమవుతున్న సేద్యం

### ప్రభుత్వసాయానికై రైతన్నల ఎదురుచూపు

**మాచర్ల (పల్నాడుజిల్లా), మే 3 ప్రభాతవార్త:** తరాలు మారుతున్నాయి.. ప్రభుత్వాలుమారుతున్నాయి.. కానీ రైతుకు మాత్రం బాధలు తీరడం లేదు.. నిన్నా మొన్నటి దాకా ఎండిపోతున్న పంటను ఎలా కాపాడుకోవాలా అనే దిగులు.. ఇప్పుడు అకాల వర్షంతో నీట మునిగిన పంటను చూసి బతికేదెలా అని బెంబేలు.. చీడ, పీడల నుంచి గట్టెక్కాం.. చేతికందిన పంటతో హాయిగా ఉండొచ్చులే అనుకుంటూ ఊరట పొందిన రైతన్నకు ఆ సంతృప్తి కొద్ది కాలం కూడా నిలవలేదు.. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు నట్టేట ముంచి రోడ్డున పడేశాయి.. తడిచిన పంటను కొనే దిక్కు లేదు.. ఆదుకునే అండ లేదు.. పొలం వెళ్తే చేజారిన పంట.. ఇంటికెళ్తే అప్పుల బాధలు.. నెత్తిన బండెడు బాధతో మిగిలాడు రైతన్న.. మాచర్ల సహా పలు నియోజకవర్గాల్లో మూడు రోజులుగా వర్షాలు ≫2



నరసరావుపేట ప్రాంతంలో తాలు కాయలుగా మార్చిన మిర్చి

# సర్కారుకు 'సుప్రీం'లో ఊరట

## సిట్ ఏర్పాటు ఉత్తర్వుల కొనసాగింపునకు ఆదేశం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వానికి సుప్రీం కోర్టులో భారీ ఊరట లభించింది. గత ప్రభుత్వ నిర్ణయాలను సమీక్షించేందుకు ప్రభుత్వం జారీచేసిన సిట్ ఏర్పాటు ఉత్తర్వులను కొనసాగించాలని ఆదేశించింది.దీనిపై స్టే విధిస్తూ గతంలో ఏపీ హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను దేశ అత్యున్నత న్యాయ స్థానం తోసిపు ≫2



# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

## భారీ లోడ్‌తో లారీ వెళ్తుండగా దుర్ఘటన

### 94 యేళ్లు సేవలందించిన ఇచ్ఛాపురంలోని బ్రిడ్జి

**ప్రభావార్త-ఇచ్ఛాపురం (శ్రీకాకుళం జిల్లా):** శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం బాహుదానదిపై ఉన్న వంతెన బుధవారం ఉదయం కుప్ప కూలింది. 94ఏళ్ల నాటి బాహుదా వంతెన రెండుగా తెగిపడింది. ఒడిశా అస్కా నుంచి బెంగుళూరునకు 80 టన్నుల గ్రానైట్ రాయి లోడుతో వెళ్తున్న ఒంగోలుకు చెందిన ట్రాలర్ ఇచ్ఛాపురం నుంచి చీకటిపేట మీదుగా కంచిలి వైపు వెళ్తుండగా ఒక్కసారిగా వంతెన కృంగిపోయి కూలిపోయింది. గ్రానైట్ రాయితో సహా లారీ వంతెన కింద ఉండిపోయింది. ఈ ప్రమాదంలో ఎవరికి ఎటువంటి గాయాలు కాకపోవడం విశేషం. 1929లో అప్పటి మద్రాస్ ప్రభుత్వం నిర్మించిన బాహుదా వంతెన 94 ఏళ్ల పాటు సేవలందించింది. శ్రీరామచంద్ర మరద్‌రాజా పేరుతో ఈ బ్రిడ్జిని నిర్మించారు.
అప్పటి బ్రిటిష్ ప్రభుత్వం ఈ వంతెన కాలపరిమితి కేవలం 50 ఏళ్లుగానే నిర్ణయించారు. అయినప్పటికి సేవలందిస్తూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ ముఖద్వారంలోకి అడుగుపెట్టిన తర్వాత దక్షిణాది రాష్ట్రాలకు వారధిలా నిలబడే వంతెన కూలిపోవడంతో బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగినట్టయ్యింది. ఒకప్పటి కలకత్తా, మద్రాస్ పాత 5వనెంబరు జాతీయ రహదారి గుండా ఈవంతెన నిర్మించారు. జాతీయ రహ ≫2






కన్నడనాట ఎన్నికల ప్రచారం చేస్తూ ఉత్తర కన్నడ ప్రాంతంలో 'పద్మశ్రీ' అవార్డు విజేతలైన ఇద్దరు వృద్ధమహిళలకు అభివాదం చేస్తున్న ప్రధాని మోడీ

# జాబ్‌హాబ్‌గా ఉత్తరాంధ్ర

≫ఎయిర్‌పోర్టు విశాఖ, విజయనగరం, శ్రీకాకుళం నగరాలకు దాదాపు సమానదూరంలో ఉంటుందని ముఖ్యమంత్రి చెప్పారు. మరో మూడేళ్లలో ఈ గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయ నిర్మాణం పూర్తవుతుందని.. 2026 నుంచి ఇక్కడ విమానాలు ఎగిరే పరిస్థితి వస్తుందన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ నుంచి విశాఖపట్నంలోనే తాను నివాసముంటానని జగన్ పునరుద్ఘాటించారు. విజయనగరం జిల్లాలో 49 గ్రామాలు, విజయనగరం పట్టణం, భోగాపురం ఎయిర్‌పోర్టుకు తాగునీటితో పాటు.. సుమారు 30 వేల ఎకరాలకు సాగునీరు అందించే తారకరామతీర్థ సాగర్ పనులను ముందుకు తీసుకెళ్లేందుకు రూ.195 కోట్లను ఖర్చు చేస్తూ శంకుస్థాపన చేశామన్నారు. ఈ పనులన్నీ 2024 డిసెంబర్ నాటికి పూర్తి చేసి రాష్ట్ర ప్రజలకు అంకితమిస్తామన్నారు. చింతపల్లిలో రూ.24 కోట్లతో ఫిష్‌లాండ్ సెంటర్‌కు శంకుస్థాపన చేశామని చెప్పారు.

**ఉత్తరాంధ్రకు నాలుగు వరాలు:**

దాదాపు 2,203 ఎకరాల విస్తీర్ణంలో రూ. 4,592 కోట్ల వ్యయంతో 36 నెలల్లో జీఎంఆర్ విశాఖ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు లిమిటెడ్ దీన్నినిర్మిస్తోంది. తొలి దశ నిర్మాణమే ఏటా 60 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు వీలుగా ఉంటుంది. అనంతరం ఏటా 1.8 కోట్ల మంది ప్రయాణించే విధంగా దశలవారీగా సౌకర్యాలను విస్తరిస్తారు. విశాఖ భోగాపురం మధ్య రూ. 6,300 కోట్లతో 55 కిలోమీటర్ల మేర 6లేన్ల రహదారి నిర్మాణం కానుంది. రూ. 21,844 కోట్లతో వైజాగ్ టెక్‌పార్క్ అదానీ గ్రూప్ ఆధ్వర్యంలో రూ.14,634 కోట్లతో మధురవాడలో 200 మెగావాట్ల ఇంటిగ్రేటెడ్ డేటా సెంటర్ టెక్నాలజీ బిజినెస్ పార్క్‌లను అభివృద్ధి చేస్తారు. తద్వారా 39,815 మందికి ప్రత్యక్షంగా మరో 10,610 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. ఆగానీ డెటా సెంటర్‌తో ఐటీ బూమ్ డేటా హాబ్‌తో డేటా స్పీడ్ గణనీయంగా పెరగనుంది సింగపూర్–విశాఖ వరకు సముద్ర సబ్‌మెరైన్ కేబుల్ ఏర్పాటు ద్వారా ఇంటర్నెట్ బ్యాండ్ విడ్త్ ఐదు రేట్లు పెరుగుతుంది. తద్వారా భవిష్యత్‌లో ఈ ప్రాంతంలో మరిన్ని ఐటీ సంస్థలు ఏర్పాటు కానున్నాయి. విశాఖలో హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుతో ఐటీ ఐటీ అనుబంధ భారీ స్థాయిలో హైటెక్ ఉద్యోగాల కల్పనకు సానుకూల వాతావరణం నెలకొంటుంది.

**తారకరామతీర్థ సాగరం ప్రాజెక్టు**

జలయజ్ఞంలో భాగంగా విజయనగరం జిల్లాలో 24,710 ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో పంపావతి నదిపై 2005 సంవత్సరంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఈ ప్రాజెక్టు నిర్మాణానికి నాంది పలికారు. ఆయన హఠాన్మరణంతో ఈ ప్రజెక్టు పనులు మందగించాయి. పెండింగ్ పనులను రూ. 194.90 కోట్లతో పూర్తి చేసేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి సంకల్పించారు. పూసపాటిరేగ భోగాపురం, డెంకాడ మండలాల్లోని 49 గ్రామాల ప్రజలకు తాగునీరు 24,710 ఎకరాలకు సాగునీటితో పాటు భోగాపురం, ఎయిర్‌పోర్ట్‌కు అవసరమైన నీటిని అందించడం లక్ష్యంగా తారకరామ తీర్థ సాగరం ప్రాజెక్ట్ చేపట్టారు. 20214 డిసెంబర్ నాటికి పనులు పూర్తి చేసేలా ప్రణాళిక రూపొందించారు.



మధురైలో బుధవారం మీనాక్షి అమ్మవారి చిత్తిరై వేడుకలకు అశేష సంఖ్యలో హాజరైన భక్తులు

# కుప్పకూలిన బాహుదా బ్రిడ్జి

≫ దారి విస్తరణలో భాగంగా బైపాస్ మార్గం గుండా మరో వంతెన నిర్మించినప్పటికి స్థానికంగా రవాణా రంగం ఉండడంతో లారీలన్నీ ఈ రోడ్డు గుండానే ప్రయాణాలు సాగిస్తున్నాయి. గ్రామదేవత స్వేచ్ఛావతి అమ్మవారి సంబరాలు జరుగుతున్న వేళ భారీ జనాభా రద్దీ, వాహనాల రద్దీ ఉంటుంది. కేవలం లారీ దిగబడిన సమయంలో ఎటువంటి వాహనాలు రాకపోవడంతో ప్రాణనష్టం జరగక పోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బెందాళం అశోక్ సంఘటనా స్థలానికి చేరుకుని తాత్కాలిక రవాణా సౌకర్యం కల్పించాలని అధికారులను డిమాండ్ చేశారు. శాశ్వత వంతెన నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ పిరియా విజయ, మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, ఎమ్మెల్సీ నర్తు రామారావులు వంతెనను పరిశీలించి జిల్లా కలెక్టర్‌తో ఫోనులో మాట్లాడారు. జిల్లాకలెక్టర్ నిధుల నుంచి తక్షణం తాత్కాలిక రహదారి సౌకర్యం కల్పించేందుకు 40లక్షల నిధులుమంజూరు చేసినట్లు సాయి రాజ్ తెలిపారు. నూతనవంతెన నిర్మాణానికి యుద్ధ ప్రాతిపదికన అంచనాలు తయారు చేసి, నిధులు మంజూరు చేసి నిర్మాణం చేపట్టాలని ఆర్‌అండ్‌బి అధికారులను కోరారు. జనసేన నాయకులు దాసరి రాజు ఆధ్వర్యంలో వంతెన దుస్థితిపై అక్కడే ధర్నా చేపట్టారు. నూతనవంతెన నిర్మాణానికి కాల పరిమితి తెలపాలంటూ అధికారులను డిమాండ్ చేశారు. టౌన్ ఎస్సై కె.గోవిందరావు సంఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను బెల్లుపడ రోడ్డు గుండా మళ్లించారు. లొద్దపుట్టి వీఆర్వో రుంకు భీమారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రూరల్ ఎస్సై రమేష్ ట్రాలర్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలాఉండగా ఈవంతెన దుస్థితిపై 2009 లోనే ప్రభాతవార్త 'ఆయుష్షు తీరిన వంతెనతో క్షణక్షణం భయంభయం' అనే శీర్షికన హెచ్చరిస్తూ కథనం కూడా ప్రచురించింది. అప్పటి నుంచి పాత జాతీయ రహదారి అధికారులు గాని, ప్రస్తుత ఆర్‌అండ్‌బి అధికారులు గాని పట్టించుకోలేదు. తిత్లీ తుపాన్ సమయంలో బెల్లుపడ వరదగట్టు కొట్టుకుపోయి నాలుగేళ్లు గడుస్తున్నా ఇప్పటి వరకు గట్టు నిర్మాణం చేపట్టలేదు.

వరదగట్టు నిర్మాణంచేసి ఉంటే ప్రస్తుతం ప్రమాదం నుంచి పాదచారులకు, ద్విచక్ర వాహనాలకు దారి మళ్లించేందుకు ఉపశమనం ఉండేది. ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహన్‌రెడ్డి ఉత్తరాంధ్రలో పర్యటించిన రోజు భోగాపురం ఎయిర్‌పోర్టు శంకుస్థాపనకు వచ్చిననాడే ఇటువంటి సంఘటన చోటు చేసుకోవడం శోచనీయం. ఇప్పటికైనా అధికారులు స్పందించి యుద్ధప్రాతిపదికన వంతెన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## జగన్ రివర్స్ పాలనతో రాష్ట్రంలో సంక్షోభం: చంద్రబాబు

**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో రివర్స్ పాలన సాగుతోందని జగన్ పాలనలో అన్నీ వ్యవస్థలు భ్రష్టుపట్టిపోయి పతనావస్థకు చేరుకున్నాయని టిడిజి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ధ్వజమెత్తాడు.బుధవారం స్థానిక టిడిపి జాతీయ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు సన్‌రైజ్ స్టేట్‌గా వెలుగొందిన ఆంధ్రప్రదేశ్ నేడు దివాళ తీసిందని జగన్‌రెడ్డి పాలనలో విదేశీ పెట్టుబడులను ఆకర్షించడంలో ఏపి 14వ స్థానంలో ఉందని కేంద్ర సంస్థ తెలిపిందన్నారు.పెట్టుబడులు రాకపోతే యువతకు ఉద్యోగాలు ఎలా వస్తాయి? ఇది ఎవరు చేసిన పాపం చెప్పాలన్నారు.ప్రజావేదిక కూల్చివేత విధ్వంసంతో మొదటిగా జగన్ రాష్ట్రంలో రివర్స్ పాలనకు తెరతీశారన్నారు.ఏపిలో పెట్టుబడులు పెటాలంటేనే పారిశ్రామికవేత్తలు భయపడిపోతున్నారని పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ కు వెళ్ళాలని అనుకోవడం లేదు.ఎందుకంటే అక్కడి ప్రభుత్వం విధానాలను ఎప్పుడూ మారుస్తూ ఉంటందని వేదాంత గ్రూఫ్ చైర్మన్ అనిల్ అగ్గార్ అనిల్ అగర్వాల్ అన్నారని గుర్తుచేశారు. ఏపిలో పెట్టుబడి పెట్టాలనుకున్నందుకు పశ్చాత్తాప పడుతున్నామని పలు కంపెనీ ప్రతినిధులు భవిష్యత్ మళ్లీ ఏపి మొఖం కూడాచూడడం అన్నారంటే జగన్‌రెడి అరాచకం ఏ స్థాయిలో ఉందో పడుతోందని అన్నారు.టిడిపి హాయాంలో తీసుకొచ్చిన అదానీ డేటాసెంటర్ స్టార్పప్ ఏరియి డెవలప్‌మెంట్ ప్రాజెక్టు అమరావతి,ప్రకాశం జిల్లాలో కాగిత పరిశ్రమ,రిలయన్స్ ఎలక్ట్రానిక్ యూనిట్ తిరుపతి అమర్‌రాజా తదితర వంటి దిగ్గజ సంస్థలు కోట్లు పెట్టుబడులతో ఒప్పందాలు కుదుర్చుకుంటే జగన్‌రెడ్డి వాటిని కమీషన్ల కోసం వాటిని పొరుగు రాష్ట్రాలకు తరిమివేశారని విమర్శించారు. కియా కార్స్ టిడిపి హాయాంలో శంకుస్థాపన చేసి మొదటి కారును కూడా విడుదల చేశాం కానీ జగన్‌రెడ్డి మరోసారి ప్రారంభించారని ఎద్దేవ చేశారు.

# 'సుప్రీం'లో ఊరట

≫చ్చింది. మేరిట్ ప్రాతిపదికనే కేసు విచారణ చేపట్టాలని,దీనిపై విచారించి తుది నిర్ణయం వెలువరించాలని హైకోర్టుకు సూచించింది.ఈ మేరకు జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ ఎంఎం సుందరేశ్ నేతృత్వంలో ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. వైకాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేస్తూ ఇచ్చిన జీవోలను సవాల్ చేస్తూ హైకోర్టులో తెలుగుదశం పార్టీ నేతలు వర్ల రామయ్య, ఆలపాటి రాజా పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై అప్పట్లో విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం సిట్ ఏర్పాటుపై స్టే ఇచ్చింది.హైకోర్టు నిర్ణయాన్ని ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది.ఈ మేరకు స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. దీనిపై విచారణ చేపట్టిన అనంతరం బుధవారం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఇక ఏపీ ప్రభుత్వం గత ప్రభుత్వానికి సంబంధించి పలు ఆరోపణలను పరిగణనలోకి తీసుకుని విచారణకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేసింది.జధాని ప్రకటనకు ముందస్తు సమాచారంతో భూముల కొనుగోళ్లు జరిగాయని,క్యాపిటల్ సిటీ, రీజియన్‌లో భూముల కొనుగోళ్ళను బినామీ పేర్లతో తెలుగు దేశం నాయకులు కొనుగోళ్లు చేపట్టినట్లు వచ్చిన ఆరోపణలపై పక్కా ఆధారాలను మంత్రివర్గ ఉపసంఘం నివేదికను రూపొందించింది.రాజధాని సరిహద్దుల నిర్ణయం జరిగిందని స్పష్టం చేసింది. లంక. పోరంబోకు, ప్రభుత్వ భూముల రికార్డుల్లో భారీ అక్రమాలు గుర్తించింది.ల్యాండ్ పూలింగ్ స్కీమ్ కోసం రికార్డులు తారుమారు చేసినట్లు నిర్ధారణ కావడంతో పాటు భూ కేటాయింపుల్లోను భారీ అక్రమాలకు అప్పటి చంద్రబాబు ప్రభుత్వం పాల్పడినట్లు మంత్రివర్గ ఉపసంఘం స్పష్టం చేసింది. 1977 అసైన్డ్ భూముల చట్టంతో పాటు 198 ఎస్సీ.ఎస్టీ హక్కుల చట్టాన్ని ఉల్లంఘించారని నిర్ధారణ అయింది.ఇన్‌సైడర్ ట్రేడింగ్‌పై పక్కా ఆధారాలున్నట్లు మంత్రి ఉపసంఘం తన నివేదికలో తెలిపింది.ఈ2014 జూన్ 1 నుంచి డిసెంబర్ 31 వరకు భూముల కొనుగోళ్లు జరిగినట్లు ఉపసంఘం తన నివేదికలో వివరించింది.ఇందులో 4.70వేల ఎకరాలు భూమిని ఆన్‌సైడర్ ట్రేడింగ్‌లో వాళ్ళు కొనుగోళ్ళు చేసినట్లు వివరించారు.ఈ వ్యవహారాలన్నింటిని పరిశీలించిన మీదట ప్రభుత్వం సిట్ విచారణకు చేసింది.దీనిపై టిడిపి నేతలు ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టు సిట్ ఏర్పాటు ఉత్తర్వులపై స్టే విధించింది.దీనిపై ఏపీ ప్రభుత్వం సుప్రీం కోర్టును ఆశ్రయించింది. సుప్రీం కోర్టు హైకోర్టు ఉత్తర్వులను పక్కన పెట్టింది. ఆయా అభియోగాల విచారణకు సిట్‌కు అనుమతినిచ్చింది.

## ప్రకాశంలో పలుచోట్ల
# కుండపోత వర్షం

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా పొదిలి, కొనకనమిట్ల, నాగులుప్పలపాడు మండలంలో ఉన్నట్లు ఉండి ఒక్కసారిగా కుండపోత వర్షం కురిసింది. ఈ వర్షంతో మిరప పంటలు, వరి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మిరప కళ్లాల్లో రైతులు పట్టలతో కప్పుకున్నా వర్షపు నీరు కళ్ళాల్లోకి ప్రవేశించి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. ఎకరాకు లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టి పండించిన పంట గిట్టుబాటు ధర లేక ఒక వైపు అకాల వర్షాలతో మరో వైపు జిల్లా రైతాంగం అతలాకుతలమవుతున్నారు. గత రెండు రోజుల నుంచి మేఘావృతమై ఉండగా రైతులు తీసుకొని కొద్దిపాటి జాగ్రత్తలు ఏ మాత్ర ఉపయోగపడలేదు. ఒకసారి కుండపోతవర్షంతో పొలాల్లోని పంటలు పూర్తిగా పంటలు కాపాడుకునేందుకు రైతులు ప్రయత్నాలు సాగిస్తున్నారు. ప్రభుత్వమే తమను నష్టాల భారీ నుంచి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - SINGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 835197
2nd Prize Rs.7000/- 72296
3rd Prize Rs.3500/-
02058 40588 47465 48064 51711
58341 59865 60340 62883 77068
4th Prize Rs.200/-
0489 1612 2327 2571 3138 3741 5979
6594 6933 7309
5th Prize Rs.100/-
1838 2080 2731 4149 4161 4461 4481
5198 5511 8805
6th Prize Rs.50/-
0044 1890 3619 4591 6182 7453 9314
0234 2136 3756 4766 6208 7610 9364
0336 2216 3821 4850 6682 7668 9383
0490 2344 3895 4870 6881 7776 9425
0634 2355 3910 5049 7043 7867 9436
0796 2453 4006 5075 7088 7888 9492
1011 2474 4104 5200 7100 8012 9607
1045 2510 4109 5489 7134 8054 9926
1122 2758 4296 5516 7189 8601 9946
1187 2842 4297 5686 7311 8837 9988
1251 2856 4348 5694 7318 9025
1332 3029 4380 5875 7405 9078
1644 3044 4503 6012 7423 9167
1747 3169 4504 6126 7438 9209
1821 3334 4567 6149 7442 9212

DAY - KUIL SERIES Dr No:185
1st Prize Rs.100000/- 497362
2nd Prize Rs.7000/- 90890
3rd Prize Rs.3500/-
06994 14849 21937 38855 57620
71033 73168 79236 89102 98957
4th Prize Rs.200/-
1867 2166 3348 3620 3735 4599 6020
7515 8232 8273
5th Prize Rs.100/-
0148 0871 2462 2466 2632 5215 5765
5915 8171 8864
6th Prize Rs.50/-
0106 0970 2077 3334 5453 7157 9183
0109 1062 2088 3338 5669 7403 9201
0117 1260 2193 3350 5753 7653 9242
0193 1391 2247 3683 5913 7699 9267
0286 1442 2309 3705 5976 7751 9464
0323 1525 2319 3706 6139 7829 9488
0407 1587 2326 4072 6154 7945 9538
0448 1610 2379 4201 6337 8049 9578
0490 1672 2409 4308 6349 8376 9768
0649 1714 2417 4311 6599 8567 9931
0675 1785 2658 4372 6787 8724
0770 1834 2771 4724 6873 8954
0806 1837 2959 5208 7011 9115
0859 1946 3065 5236 7053 9143
0888 2019 3177 5335 7070 9151

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - ROSA SERIES Dr No:185
1st Prize Rs.100000/- 649625
2nd Prize Rs.7000/- 42441
3rd Prize Rs.3500/-
01793 02671 03915 35834 52767
58209 60789 80617 89831 95932
4th Prize Rs.200/-
2826 2903 3290 3953 4194 6447 6908
7604 8228 9208
5th Prize Rs.100/-
0657 4936 5476 6353 6687 7618 8303
9054 9080 9575
6th Prize Rs.50/-
0044 1424 3094 4052 5442 7255 9205
0171 1761 3171 4063 5894 7476 9240
0190 1958 3351 4233 5897 7539 9306
0209 2094 3373 4239 5953 7571 9376
0242 2126 3546 4250 6050 7620 9451
0253 2254 3613 4297 6415 7644 9470
0309 2442 3619 4315 6626 7719 9527
0357 2543 3670 4655 6652 7732 9535
0381 2561 3761 4698 6672 7743 9805
0502 2580 3803 5036 6684 7782 9984
0689 2635 3877 5047 6830 7873
0873 2650 3926 5051 6878 8288
1110 2773 3934 5120 6889 8291
1214 2851 3998 5271 7064 8923
1414 2856 4019 5290 7241 9150

DAY - DEAR SERIES Dr No:185
1st Prize Rs.100000/- 428349
2nd Prize Rs.7000/- 39110
3rd Prize Rs.3500/-
08654 11200 25683 28510 39769
56584 79553 80244 84398 98923
4th Prize Rs.200/-
0379 0390 0530 2603 3085 3165 3413
4682 6008 6696
5th Prize Rs.100/-
0836 1486 3483 3587 5022 6130 7593
7709 8445 9465
6th Prize Rs.50/-
0011 1499 2840 4528 6758 7586 9391
0171 1554 3050 4757 6834 7741 9403
0301 1605 3167 4801 6869 7791 9458
0303 1675 3235 4853 6877 8316 9645
0439 1701 3290 5133 6942 8388 9706
0461 1811 3439 5138 7020 8411 9725
0486 1883 3454 5465 7067 8427 9726
0521 2072 3478 5599 7133 8472 9844
0706 2145 3505 5702 7148 8664 9852
0957 2171 3507 5750 7233 8895 9959
1080 2181 3540 5789 7252 9028
1103 2330 3681 6107 7292 9088
1110 2529 4130 6561 7410 9098
1176 2574 4295 6569 7492 9119
1323 2785 4441 6757 7506 9381

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - THANGAM SERIES Dr No:185
1st Prize Rs.100000/- 139853
2nd Prize Rs.7000/- 76923
3rd Prize Rs.3500/-
17439 19227 25764 45636 58912
63382 71857 84210 93967 93968
4th Prize Rs.200/-
1850 3062 3532 5697 6181 6580 6704
8176 9089 9355
5th Prize Rs.100/-
0669 2567 4442 5406 5653 5668 6701
7030 8469 9322
6th Prize Rs.50/-
0063 1695 3380 4843 7017 7892 9319
0280 1794 3414 4991 7114 8015 9369
0286 1855 3495 5186 7177 8041 9418
0443 1913 3594 5224 7185 8108 9590
0469 1992 3636 5302 7188 8209 9594
0522 2418 3731 5448 7251 8306 9649
0574 2461 3940 5477 7424 8367 9753
0644 2519 4105 5490 7475 8438 9759
0724 2690 4211 5686 7491 8461 9820
0876 2854 4219 6187 7537 8620 9913
1251 3004 4350 6547 7577 8677
1253 3162 4374 6613 7636 8784
1412 3211 4477 6620 7704 8943
1420 3237 4606 6737 7711 8979
1474 3341 4755 6869 7810 9105

DAY - VAIRAM SERIES Dr No:44
1st Prize Rs.50000/- 361574
2nd Prize Rs.7000/- 84380
3rd Prize Rs.3500/-
12653 19572 46633 53523 64534
67335 72122 74453 83174 93197
4th Prize Rs.200/-
0033 5673 5927 6245 6671 6769 7123
7317 8437 9798
5th Prize Rs.100/-
1334 1797 3963 4828 5047 5133 6575
6626 8886 9429
6th Prize Rs.50/-
0003 1120 2060 3740 5433 6951 9268
0107 1129 2099 3835 5663 7040 9315
0207 1170 2153 4036 5725 7268 9318
0331 1214 2199 4237 5768 7348 9526
0361 1229 2317 4256 5885 7447 9539
0441 1359 2360 4332 5956 7600 9643
0485 1432 2458 4582 5961 7819 9681
0585 1509 2464 4665 6017 7861 9703
0621 1661 2807 4736 6140 8045 9732
0676 1796 2845 4769 6147 8089 9853
0705 1823 2972 4800 6508 8190
0865 1905 3164 4842 6542 8262
1053 1913 3286 5076 6713 8902
1103 1997 3571 5102 6803 9081
1116 2039 3739 5176 6809 9103

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - NALLANERAM SERIES Dr No:185
1st Prize Rs.50000/- 255157
2nd Prize Rs.7000/- 38558
3rd Prize Rs.3500/-
02681 20340 33925 45472 51239
57012 71008 76925 78625 79929
4th Prize Rs.200/-
1226 1501 1659 2429 3300 4484 7309
8866 9045 9846
5th Prize Rs.100/-
1215 1898 2781 3651 3737 4219 6277
7286 9210 9251
6th Prize Rs.50/-
0004 1871 3150 4524 5976 7615 9423
0037 1888 3259 4554 6229 7716 9438
0127 1926 3289 4613 6305 7729 9506
0177 1948 3312 4778 6469 7876 9524
0284 2029 3313 4935 6629 7950 9573
0293 2060 3632 5008 6667 8060 9631
0901 2155 3802 5051 7040 8085 9792
1197 2157 3817 5090 7119 8179 9878
1258 2264 3826 5148 7208 8280 9907
1434 2399 3837 5416 7214 8295 9910
1514 2511 3877 5550 7261 8335
1583 2876 4119 5759 7317 8388
1811 2904 4261 5862 7392 8720
1815 2933 4471 5887 7462 9085
1816 2977 4477 5915 7481 9193

DAY - MANI SERIES Dr No:44
1st Prize Rs.50000/- 785379
2nd Prize Rs.7000/- 94366
3rd Prize Rs.3500/-
05240 05580 32785 38874 46095
77599 89394 89677 93984 95486
4th Prize Rs.200/-
1818 2813 3073 3763 3986 5420 6239
6834 8956 9738
5th Prize Rs.100/-
0244 0669 0788 0915 1802 2536 4648
4833 6817 9439
6th Prize Rs.50/-
0050 1894 2533 4482 6275 7810 8973
0140 1976 2585 4572 6539 7817 9000
0211 1980 2637 4748 6661 7838 9076
0509 2011 2711 4935 6732 7944 9161
0563 2033 2757 5034 6862 8146 9309
0648 2040 2840 5152 6928 8244 9322
0969 2100 3041 5287 6946 8347 9703
1350 2176 3319 5323 6965 8383 9809
1452 2239 3547 5478 7121 8472 9870
1468 2244 3884 5550 7165 8484 9938
1536 2261 3965 5680 7257 8524
1647 2350 4115 5689 7334 8621
1699 2359 4233 5794 7506 8704
1776 2420 4403 6008 7539 8769
1833 2465 4407 6167 7575 8877

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:03/05/23

DAY - KUMARAN SERIES Dr No:185
1st Prize Rs.50000/- 939329
2nd Prize Rs.7000/- 35905
3rd Prize Rs.3500/-
13043 26029 27294 31424 36879
38881 48072 58774 68187 78832
4th Prize Rs.200/-
0651 0879 1136 3189 5709 7032 8605
8637 8809 9894
5th Prize Rs.100/-
0058 3374 3881 4364 7334 8305 8360
8761 8790 9026
6th Prize Rs.50/-
0023 2162 3321 4375 6338 7513 9220
0045 2278 3402 4452 6349 7581 9297
0065 2306 3474 4466 6359 7650 9383
0228 2323 3552 4845 6653 7704 9394
0371 2469 3696 4882 6911 7974 9406
0629 2492 3731 5047 7008 8095 9508
0765 2516 3806 5139 7162 8115 9521
0835 2559 3815 5160 7196 8331 9652
1091 2689 3828 5186 7312 8363 9679
1110 2708 3946 5466 7327 8448 9710
1219 2817 3955 5679 7407 8484
1727 3184 4009 5846 7419 8527
1764 3197 4012 5912 7431 8726
1790 3231 4148 6102 7443 8943
1964 3284 4350 6158 7471 8992

DAY - VISHNU SERIES Dr No:185
1st Prize Rs.50000/- 736815
2nd Prize Rs.7000/- 56257
3rd Prize Rs.3500/-
07134 28964 29232 51822 54560
75352 76115 77761 94915 95559
4th Prize Rs.200/-
0186 1269 1468 4050 5605 5680 5834
6879 7923 8788
5th Prize Rs.100/-
0790 3096 3317 3650 3977 4865 5648
7168 8515 9092
6th Prize Rs.50/-
0023 1658 3054 4611 6445 7886 9156
0064 1745 3339 4687 6566 7967 9334
0230 2086 3583 4699 7022 8108 9453
0374 2154 3606 4771 7061 8144 9454
0404 2257 3647 4804 7083 8152 9592
0426 2259 3671 4855 7116 8179 9644
0582 2316 3735 5283 7259 8219 9659
0689 2422 3748 5367 7282 8294 9860
0884 2464 3958 5509 7293 8458 9929
1141 2500 4029 5511 7365 8492 9969
1195 2518 4118 5554 7415 8583
1398 2574 4151 5579 7448 8815
1411 2671 4319 5593 7556 8835
1613 2820 4406 5927 7658 8948
1652 2962 4456 6174 7866 8962

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:03/05/23

SWARNALAXMI SERIES Dr No:185
1st Prize Rs.50000/- 843130
2nd Prize Rs.7000/- 54425
3rd Prize Rs.3500/-
19292 21142 32305 43621 54700
65468 65835 76504 87144 98335
4th Prize Rs.200/-
0999 1414 3565 4096 4811 4913 7654
7740 9170 9547
5th Prize Rs.100/-
0723 1986 2932 3223 3483 3850 7027
8739 9647 9665
6th Prize Rs.50/-
0205 1929 3582 4786 6329 7374 8719
0328 2022 3583 4912 6342 7540 8737
0527 2151 3632 5001 6458 7687 8790
0558 2161 3647 5016 6505 7696 9242
0694 2251 3826 5212 6514 7737 9291
0937 2341 3885 5229 6590 7759 9479
1155 2371 3984 5523 6660 7964 9506
1208 2542 4189 5543 6734 8009 9621
1339 2550 4213 5657 6739 8065 9720
1523 2650 4276 5676 6871 8300 9902
1657 2970 4326 5704 6887 8314
1774 2976 4338 5826 7002 8340
1784 3104 4488 6116 7072 8402
1868 3189 4583 6118 7335 8454
1919 3503 4668 6308 7346 8691

DAY - LION SERIES Dr No:44
1st Prize Rs.50000/- 742973
2nd Prize Rs.7000/- 64145
3rd Prize Rs.3500/-
18128 29298 31569 42517 53486
64889 75784 86590 86989 97811
4th Prize Rs.200/-
0525 2534 3334 4289 4579 4971 6167
6228 9195 9317
5th Prize Rs.100/-
1295 1691 2001 2070 3450 4310 4723
5127 8848 8901
6th Prize Rs.50/-
0122 1666 2975 4225 6500 8227 9398
0389 1886 3045 4256 6560 8305 9512
0429 1954 3101 4648 6669 8382 9517
0595 1981 3183 4650 6765 8573 9551
0898 2093 3406 4881 6807 8602 9579
0981 2139 3474 4931 6865 8731 9580
1100 2199 3610 5032 6936 8852 9731
1103 2352 3645 5206 6941 9054 9749
1138 2390 3738 5257 7336 9059 9952
1203 2433 3799 5464 7385 9115 9955
1270 2513 3858 5577 7678 9193
1461 2556 3904 5639 7771 9265
1478 2580 3913 5776 7798 9267
1578 2592 3955 6103 7969 9297
1590 2950 3964 6181 8034 9374

# తీవ్ర నష్టం

≫ కురుస్తున్నాయి. నియోజకవర్గంలో వరి, మిర్చి, మొక్కజొన్న అధికంగా సాగు చేశారు. మొన్నటి దాకా కుడి కాలువకు నీరు విడుదల కాకపోవడంతో పంటలను ఎలా కాపాడుకోవాలని రైతులు అయోమయంలో పడ్డారు. తీరా కాలువల ద్వారా నీరు విడుదల కావడంతో పంట చేతిదాకా వచ్చింది. మిర్చి రైతుల్లో కల్లాలో మిర్చిని ఆరబోశారు. వరి రైతులు కోతలకు సిద్ధమయ్యారు. అంతా సవ్యంగా ఉందనుకుంటుండగా ఒక్కసారిగా అకాలవర్షాలు వచ్చిపడ్డాయి. మాచర్ల మండలం జమ్మలమడక, కంభంపాడు, రెంటచింతల మండలంలోని పలు గ్రామాల్లో వరి పైరు పూర్తిగా నేలకొరిగింది. వెల్దుర్తి, దుర్గి, కారంపూడి మండలాలతో పాటు రెంటచింతలలోని పలు గ్రామాల్లోని మిర్చి కల్లాల్లోకి వర్షపు నీరు చేరింది. మిర్చిని ఆరబెట్టుకునేందుకు కూడా ప్రకృతి అవకాశం ఇవ్వడం లేదు. కారుమబ్బులు కమ్ముకొని అడపాదడపా వర్షాలు పడుతూనే ఉన్నాయి. మొక్కజొన్న పంట కూడా వర్షానికి పూర్తిగా దెబ్బతింది.

**ఆపన్న హస్తానికై అన్నదాత ఎదురుచూపు:**

అకాల వర్షాలకు పంటలు పూర్తిగా దెబ్బతినడంతో ఆదుకునే వారి కోసం రైతులు ఎదురుచూస్తున్నారు. గతంలో రూ. 20 వేల దాకా ఉన్న మిర్చి ధర ఇప్పుడు రూ. 10 వేలకు పడిపోయింది. మిర్చి కాయ పూర్తిగా రంగు పోవడంతో పాటు నాణ్యత లోపించడంతో ఆ మాత్రం ధరకు కూడా కొనే వారు లేకుండా పోయారు. ఎన్నో వ్యయ ప్రయాసాలతో కాపాడుకొస్తున్న పంట అకాల వర్షంతో రోజుల వ్యవధిలోనే చేజారిపోవడంతో రైతులు తలలు పట్టుకుంటున్నారు. వ్యవసాయం యేడాదికేడాది భారంగా మారుతోందని రైతులు కన్నీరు పెట్టుకుంటున్నారు. ఇప్పటికే చాలా చోట్ల రైతులు వ్యవసాయం వదిలేసి పట్టణాల వైపు మళ్లారు. కొందరు రైతులు అప్పుల బాధను తాళలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. మరికొందరు రైతులు ప్రభుత్వ ఆదుకుంటుందని ఎదురు చూస్తున్నారు. ఇంకొందరు రైతులు మంచి రోజులు రాకపోతాయా అని గుండెనిబ్బరంతో కాలం గడుపుతున్నారు. తమది రైతుల ప్రభుత్వమనే చెప్పుకునే ఈ రాజకీయ పార్టీలు ఏ మేర రైతన్నల వెతలు తీరుస్తాయంటూ పలువురు విమర్శిస్తున్నారు.

**భారీవర్షంతో తాలు కాయలుగా మారిన మిర్చి**

మంచి ధర పలుకుతున్న మిర్చి ఇటీవల కురిసిన వర్షాలకు తాలు కాయలుగా మారాయి. అదే విధంగా నిమ్మ తోటలు నరసరావుపేట మండలంలో అత్యధికంగా దెబ్బతిన్నాయి. దీంతో పాటు బొప్పాయి, అరటి, మొక్కజొన్న పంటలు దెబ్బతిని రైతులకు నష్టం జరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలు మరింత నష్టాన్ని రైతులకు మిగిల్చాయి.కాయకూరల తోటలకు సంబంధించి దిగుబడి, నాణ్యత అంశాలలో రైతులకు నిరాశ మిగిలింది. దొండ, అకుకూరల తోటలు వర్షాలకు నేలవాలాయి. రైతులు అత్యధికంగా ఆశలు పెట్టుకున్న మిర్చి కళ్ళలో ఉండటంతో తడిచి పోయాయి. నాణ్యత పూర్తిగా దెబ్బ తిన్నట్లు రైతులు చెప్పుతున్నారు. వరి పంట విషయంలో సైతం ఇదే విధంగా వర్షానికి సంబంధించి సమస్యలు ఉన్నట్లు రైతులు వివరించారు. కొన్ని గ్రామాలలో ఉన్న పూల తోటలు వర్షాలకు దెబ్బతిన్నాయి. తమను ఆదుకోవాలని, పంట నష్టం అంచనా వేసి అధికారులు తమ ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లాలని నష్ట పోయిన రైతులు కోరుతున్నారు.

**అన్నదాత విలవిల**

**కోనసీమ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** మండుటెండల సమయంలో రోజుల తరబడి అకాల వర్షాలు కురుస్తూ అన్నదాతలను కుదురుకోనీయకుండా చేస్తున్నాయి. అన్ని రకాల పంటలు చేతికందే తరుణంలో వర్షం, ఈదురుగాలులు విరుచుకుపడి రైతులకు తీరని నష్టా్టన్ని మిగులుస్తు_ండగా ధాన్యం సేకరణలో జాప్యం అన్నదాతలను మరింతగా వేధిస్తో ంది. "తొలకరి పంట పోయింది... ఈ పంటైనా చేతికి వస్తు_ందని అనుకున్నాం.. చేతికి వచ్చే సమయంలో వానలు వచ్చాయి.. కురుస్తు_న్న అకాల వర్షాలు రైతులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. చేతికందిన పంట కళ్లముందే తడిసిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. అకాల వర్షాలకు పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్_ం చేస్తున్నారు. గత పంట కాలం ఆశించినా దిగుబడులు రాక నష్టా్టన్ని చవిచూశామని.. ఈ సారి పంటలైనా నష్టాల గురించి గట్టెక్కిస్తాయని అనుకుంటే వర్షాలు వచ్చాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. చేతికి అందిన పంట కల్లాల్లో ఆరబెట్ట్టిన ధాన్యం భారీ వర్షాలకు తడిసిపోయింది. ఆరబెట్ట్టటానికి వీలు లేకుండా ఆకాశంలో మబ్బులు, వానతో ధాన్యం ఆరడం లేదని రైతులు వాపోతున్నారు. అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలో లక్షల ఎకరాల్లో వరి పంట కోత దశకు చేరుకున్నాయి. 40శాతం వరకు రైతులు పంటలను కోసి కల్లాల్లో ఆరబెట్ట్టినట్లు వ్యవసాయ అధికారులు చెబుతున్నారు. అకాల వర్షాలతో ధాన్యం కల్లాల్లోనే తడిసి పోయింది. కోయకుండా మిగిలిని పంటలు పొలాల్లోనే తడిసి ముద్దయ్యాయి. చేతికి అందిన పంట కళ్ల ముందే తడుస్తు_న్నా ఏమి చేయలేని పరిస్థితిలో రైతులు ఉన్నారు. నిల్వ చేయటానికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో వర్షానికి ధాన్యం తడిసిపోతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ధాన్యం వర్షానికి తడవకుండా ఉండేందుకు పరదాలు దొరకటం లేదని.. ప్రభుత్వం కనీసం గోనె సంచులు కూడా సరఫరా చేయటం లేదంటున్నారు. ఈ అకాల వర్షాల వల్ల ఏం చేయాలో అర్థం కావటం లేదని ఆందోళన చెందుతున్నారు. కూలీలకు అధిక డబ్బులు చెల్లించి పంటలు పండించాం.. ప్రభుత్వాలు ఇచ్చే రాయితీలు భూ యజమానులకే వరి_స్తున్నాయని కౌలు రైతులు ఆరోపిస్తున్నారు. 90శాతం వరకు కౌలు రైతులే పంటలు పండిస్తున్నారని .. ప్రభుత్వం అందించే ఒక్క రూపాయి కౌలు రైతులకు అందటం లేదని వాపోతున్నారు.ధాన్యాన్ని కొనుగోలు చేయటానికి ప్రభుత్వం సరైన నిర్ణయం తీసుకోక పోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. దళారులు క్వింటాలుకు 1100 రూపాయల నుంచి 1200 రూపాయల వరకు కొంటామంటున్నారని వాపోతున్నారు. కౌలు రైతు నాశనమైపోతున్నాడు. ఈ సంవత్సరం పంటలు నష్టపోయాం.. ప్రభుత్వం దీనిని దృష్టిలో పెట్టుకుని కౌలు రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## వారం - వర్జ్యం

**4-5-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తె భరణి
చతుర్దశి రా.10-53; చిత్త రా.08-58
శే.వర్జ్యం ఉ.05-56 ల
తిరిగి వర్జ్యం రా.02-41 ల 04-19
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. వృత్తి ఉద్యోగస్తులకు ఆర్థికంగా బాగుంటుంది.

**వృషభం:** రుణాలు తీర్చి ఊరట పొందుతారు. వ్యాపారులకు లాభం.

**మిథునం:** విలువైన వస్తువులు కొనుగోలు. కుటుంబ సమస్యలు తీరుతాయి.

**కర్కాటకం:** స్త్రీల వల్ల సమస్యలు. అధిక ధనం ఖర్చు చేస్తారు.

**సింహం:** ఆకస్మిక ధన లాభం. కుటుంబంలో ఐకమత్యం ఏర్పడుతుంది.

**కన్య:** బంధు, మిత్రులతో మనస్పర్థలు. ఆరోగ్యం కుదుట పడుతుంది.

**తుల:** శారీరక, మానసిక అలసటకు లోనవుతారు. ఉద్యోగాభివృద్ధి బాగుంటుంది.

**వృశ్చికం:** ఊహించని వార్తలు వింటారు. సామాన్య ధన లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** వృథా కాలక్షేపం చేస్తారు. ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది.

**మకరం:** ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండండి. ఖర్చులు అధికంగా ఉంటాయి.

**కుంభం:** దుర్వ్యసనాలకు దూరంగా వుండాలని నిశ్చయించుకుంటారు.

**మీనం:** శత్రువుల వల్ల స్వల్ప నష్ట సూచనలున్నాయి. వ్యాపారులకు సామాన్యం.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# భక్తులకు వెదురుబొంగు నీళ్ల సీసాలు!



## త్వరలో తిరుమలలో అందుబాటులోకి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో పర్యవరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ మంచినీటి సీసాలను నిషేధించిన తిరుమల తిరుపతి దేవస్థానం వాటి స్థానంలో గాజుసీసాల నీటిని భక్తులకు అందిస్తోంది. గాజుసీసాల నీరు ధర అమాంతం 60రూపాయల వరకు విక్రయిస్తుండటంతో సామాన్యభక్తులకు భారంగా మారింది. గాజు సీసా ఖాళీది తిరిగి దుకాణాల్లో ఇస్తే 35రూపాయల వరకు భక్తులకు వెనక్కుఇస్తున్నారు. అంతేగాక గాజుసీసాలు ప్రమాదవశాత్తు క్రిందపడి పగిలిపోతున్న ఘటనలు కూడా జరుగుతున్నాయి. ప్రమాదవశాత్తు గాజుసీసా భక్తుల చేతిలోనుంచి జారిక్రిందపడితే 30రూపాయలు నష్టపోవాల్సిందే. కేవలం 10, 20 రూపాయలు ధర ఉన్న ప్లాస్టిక్ సీసాల నీరు మూడురెట్లు అధికంగా వెచ్చించి కొనాల్సి వస్తుండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు. ఇదే సమయంలో దాదాపు రెండేళ్ల తరువాత టిటిడి అధికారులు భక్తులకు అందుబాటులో ఉండేలా ఇప్పుడు వాటి స్థానంలో రాగి, స్టీల్ మంచినీటి సీసాలను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ సీసాలను భక్తులకు మరింత సులభంగా విక్రయించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. వాటిస్థానంలో టిటిడి అధికారులు భక్తులకు సరసమైన ధరలకు రాగి, స్టీల్ మంచినీటి సీసాలు విక్రయించేందుకు చర్యలు తీసుకుంది. వీటి ధరలుకూడా రాగినీటి సీసాలు ధర 450 రూపాయలుగా, స్టీల్ సీసాలను 200 రూపాయలకు విక్రయిస్తున్నారు. వీటిల్లో జలప్రసాదిని నీటినిపట్టుకుని సేవించేందుకు వీలుకలుగుతుంది.

తిరుమలకు రోజువారీగా లక్షమందివరకు భక్తులు వస్తున్నారు. భక్తుల అవసరాలకు తగ్గట్లు దుకాణాలు, హోటళ్ళు, ఫాస్టుఫుడ్ కేంద్రాలు, టీ దుకాణాలు, ఇతరత్రా దుకాణాల్లో మంచినీటి గాజు సీసాల విక్రయాలు ఉన్నాయి. అయితే వీటి ధరలు అధికంగా ఉండటంతో సామాన్యభక్తులు కొంత ఇబ్బందిపడుతున్నారు.

**త్వరలో వెదురుబొంగు నీటిసీసాలు:**

సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధంలో భాగంగా ఇప్పటికే తిరుపతి నుంచి తిరుమలకు వస్తున్న భక్తులు తమ వెంట ప్లాస్టిక్ నీళ్లసీసాలు తీసుకురాకుండా టిటిడి అధికారులు మరింత కఠినంగా వ్యవహరిస్తున్నారు. తిరుమలకు ప్రధాన ప్రవేశముఖద్వారం అలిపిరి తనిఖీ కేంద్రంలో ప్లాస్టిక్ నీళ్లసీసాలు అనుమతించడంలేదు. ఇక్కడ భద్రత సిబ్బంది ఈ సీసాలను తీసి పడేస్తున్నారు.

ఇలా రోజువారీగా 30వేలవరకు ప్లాస్టిక్ సీసాలు కుప్పలుకుప్పలుగా పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్లాస్టిక్ నీళ్ల సీసాలు అనుమతించక పోవడంతో భక్తులు కూడా ప్రత్యామ్నాయాలపై దృష్టి సారిస్తున్నారు. తమవెంట తెచ్చుకున్న స్టీల్, రాగి నీటి సీసాలను వాడుకుంటున్నారు. జలప్రసాదిని నీటిని పట్టుకుంటున్నారని టిటిడి అధికారుల సమాచారం. ఇప్పుడు ఇంకా సరసమైన ధరల్లో వెదురుతో తయారుచేసిన నీళ్లసీసాలు తీసుకువచ్చి భక్తులకు అందుబాటులోకి తెచ్చేందుకు ప్రతిపాదనలు ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వెదురుబొంగు నీళ్లసీసాలను ఒరిస్సాలో తయారుచేసి పలురకాల వాటిని ప్రయోగాత్మకంగా అందుబాటులోకి తీసుకువచ్చే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఇది సఫలీకృతమైతే భక్తులకు తాగునీటికి ఇబ్బందిపడే పరిస్థితి ఉండదు.



బుధవారం డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న టిటిడి అధికారులు

## భక్తిశ్రద్ధలతో పూజిస్తే గంగమ్మ ఆశీస్సులుంటాయి

### డిఆర్‌డిఓ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి

**తిరుపతి,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** సాక్షాత్తు కలియుగప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి చెల్లెలుగా విరాజిల్లుతున్న తిరుపతి తాతయ్యగుంట గంగమ్మతల్లిని భక్తితో పూజిస్తే అమ్మవారి ఆశీస్సులందరికీ ఉంటాయని రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. గంగమ్మదేవతకు గత 700 సంవత్సరాలుగా జాతరలు నిర్వహించడం జరుగుతుందన్నారు. దేశంలోనే తొలుత జాతర తిరుపతిలోనే మొదలైనట్లు ఆధారాలున్నాయన్నారు.

స్వామివారు కూడా తన చెల్లెలు గంగమ్మకు సారె ఇవ్వడం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇదే ఆనవాయితీ దేశంలో ప్రతి కుటుంబంలో అక్కచెల్లెలకు సారె ఇవ్వడం మొద లైందన్నారు. నేడు అమ్మవారి ఆలయ పునరు ద్ధరణ,పున:ప్రతిష్ట కార్యక్రమాలను పీఠాధిపతులు స్వరూపానందస్వామి, విజయేంద్ర సరస్వతిలు పాల్గొనడం జరుగుతుందని తెలిపారు.

ఇకపై తిరుమలకు వచ్చే భక్తులు ముందుగా తిరుపతి గంగమ్మను దర్శించుకునే ఆచారం గుర్తుతెచ్చుకుని అందరూ భక్తిశ్రద్ధలతో పూజించాలని కోరారు. అంతకుముందు బుధవారం ఉదయం ఆలయం వద్దకు విచ్చేసిన రక్షణశాఖ సలహాదారుడు డాక్టర్ సతీష్‌రెడ్డి దంపతులకు తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డి, నగరపాలకమేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, ఆలయ ఛైర్మన్ గోపీయాదవ్, ఇఓ ఎం.మునికృష్ణ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి మహాకుంబాభిషేక పూజల్లో పాల్గొన్నారు. గంగమ్మను దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ట్రైకార్‌కు ఇద్దరు డైరెక్టర్ల నియామకం

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) డైరెక్టర్లుగా ఇద్దరిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ జారీ చేసింది. అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలానికి చెందిన సుమర్ల సరస్వతి, సుర్లలోవరాజులను డైరెక్టర్లుగా నియమిస్తూ సాంఘిక సంక్షేమశాఖ కార్యదర్శి కాంతిలాల్ దండే జీవో ఆర్టీ సంఖ్య 121 ద్వారా ఆదేశాలు జారీ చేసారు. ట్రైకార్ డైరెక్టర్లుగా వీరు పదవి బాధ్యతలను చేపట్టిన నాటి నుండి రెండేళ్ళపాటు ఆ పదవిలో కొనసాగుతారని ఆ ఉత్తర్వులల్లో పొందుపర్చారు. ఈ ఉత్తర్వులు వెంటనే అమలులోకి వస్తాయని ఉత్తర్వుల్లో స్పష్టం చేసారు. ఆంధ్రప్రదేశ్ షెడ్యూల్డ్ తెగల సహకార ఆర్థిక సంస్థ (ట్రైకార్) ఎస్టీల సంక్షేమానికి అండగా ఉంటుంది. వారికి సహకారరంగంలోను ఉపాధి అవకాశాల కల్పనకు అవసరమైన చేయూతను అందిస్తోంది. కీలకంగా గిరిజన ప్రాంతాల్లో వారిఉత్పత్తుల విక్రయం, ఇతర అంశాలకు సంబంధించి అండగా ఉంటుంది. ఈ సంస్థకు ఎస్టీ తెగలకు చెందిన వారినే డైరెక్టర్లుగా నియమిస్తోంది. తాజాగా సుమర్ల సరస్వతి, సుర్ల లోవరాజులను నియమించారు. తమ నియామకాల పట్ల వారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఉపముఖ్యమంత్రి దొరకు తమ ధన్యవాదాలు తెలిపారు.

## విద్యుత్ మోటార్‌సైకిల్ విరాళం

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణ పరిరక్షణలో భాగంగా తిరుమలకొండపై టిటిడి విద్యుత్‌తో నడిచే వాహనాలను అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఇందులో భాగంగా వాహనాలను విరాళంగా ఇచ్చే దాతలు కూడా విద్యుత్ వాహనాలను టిటిడికి అందిస్తున్నారు. బుధవారం తిరుపతి గాయత్రి ఆటోమోటివ్‌కు చెందిన రవి 1.08లక్షలు రూపాయలు విలువైన బగస్ సి 12ఐ మాక్స్ మోటారుసైకిల్‌ను విరాళంగా అందించారు.

## రేపు పున్నమి గరుడసేవ

**తిరుమల,మే 3ప్రభాతవార్తప్రతినిధి:** పున్నమి సందర్భంగా శుక్రవారం సాయంత్రం తిరుమలలో వెంకన్న గరుడసేవ జరగనుంది. ప్రతినెలాపౌర్ణమి వేళ ఏడుకొండలవాడు తనకెంతో ఇష్టమైన గరుడుని వాహనంగా చేసుకుని మాఢవీధుల్లో భక్తులకు దర్శనమిస్తాడు. సర్వాలంకార భూషితుడై మలయప్ప స్వామి గరుడవాహనంపై భక్తులను కటాక్షించనున్నాడు.

## ఉత్తరాంధ్ర ద్రోహిగా జగన్‌రెడ్డి మిగిలిపోతారు

### -అచ్చెన్నాయుడు



**మంగళగిరి, మే 3, ప్రభాతవార్త :** విశాఖలో 40వేల కోట్ల విలువైన భూములను దోచుకున్నారు. నాడు ఉచిత ఇసుక నేడు బకాసురుల్లా బొక్కేస్తున్నారు. రూ.10వేల కోట్లు దోచుకొని ఉత్తరాంధ్ర ద్రోహిగా సిఎం జగన్మోహనరెడ్డి మిగిలిపోతారని ఏపి టిడిపి అధ్యక్షులు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తన అవలక్షణాలను ఎదుటివారికి అంటగట్టడం జగన్‌రెడ్డి నైజం, దోచుకో పంచుకో తీసుకో అనే దోపిడికి నిలువెత్తు రూపం జగన్‌రెడ్డి అని ఘాటుగావిమర్శించారు. నాసిరకమైన మద్యాన్ని ప్రజలపై రుద్దుతూ రూ.41వేల కోట్లు మింగేశారని, గనులు దోచేస్తున్నారు. కొండలు కొల్లగొడుతున్నారని భూములు స్వాహా చేస్తున్నారని మండిపడ్డాడు. దొరికినంతా దోచుకుంటూ రాష్ట్రాన్ని గుల్లచేస్తూ ప్రతిపక్షాలపై నిందలేయడం అలవాటై పోయిందని విమర్శించాడు. దొంగే దొంగ దొంగ అని అరుస్తున్నారని, పోలవరం నాశం చేశారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతిని నీర్వీర్యం చేశారని ఆరోపించారు. సిఎం జగన్ విశాఖ స్టీల్ ప్లాంట్ అమ్మకానికి పరోక్షంగా సహకరిస్తున్నాడని ఆరోపించారు. విశాఖ రైల్వే జోన్ లేదు, భోగాపురం ఎయిర్ పోర్టు భూముల్లో 500 ఎకరాలు కొట్టేయడానికి రిజర్వ్ చేసుకున్నాడని ఆరోపించారు. రుషికొండను బోడి గుండు చేశాడు. పోర్టులను ధారాదత్తం చేస్తున్నారు. జీఓ నెం.3ద్వారా ఆదివాసీల ప్రయోజనలాకు గండి కొట్టాడని విమర్శించారు. విద్యుత్ ప్లాంట్ల పేరుతో 75వేల ఎకరాల ఆదివాసీలయు భూముల కబ్జాకు తెరలేపారన్నారు. ఈ రకంగా దోచుకోవడం ద్వారా సిఎం జగన్‌రెడ్డి ఉత్తరాంధ్ర ద్రోహిగా మారారన్నారు. పేదలకు రూ.10లు ఇచ్చి, రూ.100 కొట్టేస్తున్నాడు. రూ.6లక్షల కోట్లు అప్పుచేసి 4ఏళ్లల్లో రూ.2లక్షల కోట్లే డిబిటికి ఇచ్చారు. మిగిలిన రూ.4 లక్షల కోట్లు ఏమయ్యాయని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. చంద్రబాబు నాయుడు పన్నులు, చార్జీలు, ధరలు పెంచకండా తక్కువ బడ్జెట్‌ఉన్న మూడేళ్లలో సంక్షేమానికి రూ.2 లక్షల కోట్లు ఖర్చు చేశామని చెప్పారు. జగన్‌రెడ్డి పన్నులు, చార్జీలు, భారాలు వేసి నాలుగేళ్లలో రూ.2లక్షల కోట్లు ఇచ్చాడు. అమ్మఒడి రూ.13వేలు.... నాన్న బుడ్డి రూ.72వేల కొట్టేశారని ఎద్దేశాచేశారు. డ్రైవర్లకు రూ.10వేల ఇచ్చి పోలీసులు, ఆర్టివోల జరిమానాలు, మద్యం రేట్లు, డీజిల్ రేట్లు పెంచి రూ.లక్ష కొట్టేస్తున్నారని విమర్శించారు. ప్రశ్నిస్తున్నాడని బాబాయ్ గొడ్డలి వేటును గుండెపోటుగా చిత్రీకరించే ప్రయత్నం చేశారని అచ్చె న్నాయడు ఆరోపించారు.



దుర్గగుడి కార్యాలయ సూపరింటెండెంట్ ఇంటిలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్న దృశ్యం

## దుర్గగుడి సూపరింటెండెంట్ ఇంటిపై ఎసిబి దాడి

### పటమట సబ్‌రిజిస్ట్రార్ ఇంటిపై కుడా!

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారాన్ని అనుసరించి విజయవాడ దుర్గగుడి కార్యాలయ సూపరిండెంట్ వాసా నగేష్‌పైన అవినీతి నిరోధక శాఖ అధికారులు బుధవారం దాడులు నిర్వహించారు. వాసా నగేష్‌పై గత కొద్ది కాలం నుంచి ఆర్థికంశాలకు సంబంధించి పలు అవినీతి ఆరోపణలు వెల్లువెత్తున్నాయి. ఎసిబి యాప్‌కు సైతం ఈ ఆరోపణలు వెళ్లాయి.

వీటన్నింటి పరిశీలించిన తరువాత డిజిపి రాజేంద్ర నాథ్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎసిబి అధికారులు రంగంలోకి దిగారు. వారు బృందాలుగా ఏర్పడి ఏకకాలంలో వాసా నగేష్‌కు చెందిన కుమ్మరి పాలెంలోని లోటస్ లెజెండ్ అపార్ట్‌మెంట్ ప్లాట్ నెంబరు ఎఫ్-34 దాడులు ప్రారంభించారు. దుర్గ గుడిలోని వాసా నగేష్ కార్యాలయంలోను ఎసిబి దాడులు నిర్వహిస్తోంది. ఆయనకు, ఆయన బంధువులకు చెందిన తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాల్లోని బంధువుల ఇళ్లలోను ఎసిబి సోదాలు జరుగుతున్నాయి, ఈ సందర్భంలో మరొక విషయం వెలుగులోకి వచ్చింది. ఎవో నగేష్ ఈ రోజు ఎసిబి దాడులు జరుగుతాయనే సమాచారం ముందస్తుగానే తెలిసినట్లుగా నేటి నుంచి నాలుగు రోజు సెలవు పెట్టారు, ఈ అంశంపైన ఎసిబి అధికారులు వాకబు చేస్తున్నారు. ఇదే సందర్భంలో పటమట సబ్ రిజిస్ట్రార్ రాఘవరావు కార్యాలయంలోను ఎసిబి సోదాలు నిర్వహిస్తుంది. రాఘవరావుపై ఆదాయానికి మించిన ఆస్తులు కలిగివున్నారనే ఆరోపణలున్నాయి.

ఆయన కుడా సోదాలు సమాచారం ముందే తెలిసినట్లు సెలవుపై వెళ్లడం అనుమానాలకు తావిస్తోంది. అయితే ఈ అంశాన్ని ఎసిబి అధికారులు తీవ్రంగానే తీసుకుంటున్నారు. వారి సెలువు యాదృశ్చికమా? ఎవ్వరైనా తమ శాఖ నుంచి సమాచారాన్ని అందించారా ! అనే విషయంపైన ఎసిబి అధికారులు దృష్టి పెట్టారు.

## వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు



### నేడు స్వామివారి తిరుకల్యాణోత్సవం

**జగ్గయ్యపేట, మే 3, ప్రభాతవార్త :** ఉత్తర భారతదేశంలో పాంచనరసింహ క్షేత్రాల్లో విశిష్టమైన పౌరాణిక, చారిత్ర ప్రాశృత్యం కలిగివున్న ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనృశింహుని దేవస్థానంలో ఈనెల 4వ తేదీ రాత్రి గం.12లకు శ్రీభూనీళా సమేత శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం జరుగనుంది. దివ్యశక్తి స్వరూపునిగా, సకల రుగ్మతలను రూపుమాపే ఖడ్గధారిగా, విశ్వవైద్యునిగా భక్తుల సేవలను అందుకునే యోగానంద నృసింహుని దర్శనం పాపవినాశం అనేది అత్యంత ప్రాచీనమైన వేదాద్రి క్షేత్ర విశిష్టత. సుప్రసిద్ధ పంచనారసింహ క్షేత్రాల్లో విశిష్టమైన, అతిప్రాచీనమై, పావనకృష్ణ నదీ తీరాన యోగానంద లక్ష్మీనరసింహునిగా కొలువుదీరిన దివ్యమైన పుణ్యక్షేత్రం వేదాద్రి క్షేత్రం. విజయవాడ- హైదరాబాదు ప్రధాన రహదారిలో జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు కూడలికి 10 కిలోమీటర్ల దూరంలో వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణానది ఒడ్డున ఈక్షేత్రం వుంది. పంచనారసింహ క్షేత్రంగా (జ్వాలా, సాలగ్రామ, వీర, యోగానంద, లక్ష్మీనరసింహమూర్తులను) పూజిస్తూ ఉభయ తెలుగు రాష్ట్రాల నుండేకాకుండా ఇతర రాష్ట్రాలు, నలుమూలల నుండి భక్తులను ఆకర్షిస్తూ ఈక్షేత్రం ప్రఖ్యాతి చెందింది.

ఈక్షేత్రానికి పౌరాణిక చారిత్రక ప్రసిద్ధికూడా వుంది. గాలి, పీడ, దడుపు, నైరాశ్యం, నిస్తేజమైన జీవనం, కఠికదారిద్రం, నిద్రలేమి, అశాంతి, అవివాహంతో పాటు సంతాన యోగం ఇంకా లభించని వారు ఈక్షేత్రానికి విచ్చేసి రాత్రిళ్లు నిద్రచేసిన వెంటనే రుగ్మతలు, బాధలు తొలగించుకుని నిర్మలమనస్కులై వెళతారనేది ఇక్కడ దైవిక శాసనం. దేవాదాయ శాఖ తరపున కార్యనిర్వహణాధికారి కె నాగరాజు పాలనా వ్యవహారాలు నిర్వహిస్తున్నారు. ప్రతి నిత్యం పూజాకార్యక్రమాలు ఉదయం గం.11లకు శ్రీస్వామివారి తులసీ సహస్ర నామార్చన, రాత్రి గం.7.30లకు అమ్మవారికి కుంకుమ సమస్రనామార్చన, అష్టోత్తర నామార్చన నిర్వహిస్తారు. యాత్రికులకు బసచేయుటకు దేవాలయంలో గదుల వసతి కల్పించారు.

**తిరుక్కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు**

స్వామివారి తిరుక్కళ్యాణ మహోత్సవాన్ని గురువారం రాత్రి వైభవంగా నిర్వహించేందుకు సకల ఏర్పాట్లు పూర్తి చేనట్లు ఇఓ కె నాగరాజు తెలిపారు. ఈనెల 7వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు కొనసాగుతాయని తెలిపారు. రాత్రి అంకురార్పణ, ధ్వజారోహణ కార్యక్రమాలను దేవస్థాన అర్చకులు వేదాంతం శేషాచార్యుల పర్యవేక్షణలో వాసుదేవా చార్యుల యాగ్నికంలో అర్చకస్వాములు శ్రీభూనీళా సహిత యోగానంద లక్ష్మీనరసింహస్వామివారి బ్రహ్మోత్సవా లను నిర్వహిస్తున్నట్లు ఇఓ నాగరాజు తెలిపారు. భక్తులు క్షేత్రానికి కుటుంబాలతో విచ్చేసి స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆయన ఆకాంక్షించారు.

## అన్నదాత గోడు ఆలకించేదెవరు?



**కాకినాడ బ్యూరో, మే 3, (ప్రభాతవార్త):** బిక్కవోలు మండలంలో మామిడి, వరి, పంట రైతులు అకాల వర్షాలకు విపరీతంగా నష్టపోయారు. వరి పంటకు ఎకరాకు రూ.40వేలకు పైబడి పెట్టుబడి పెట్టి పంట చేతికి వచ్చే సమయానికి వర్షం వచ్చి పంట పాడు అయ్యి రైతు కంట నీరు మిగిల్చింది. భూమిని నమ్ముకొని రైతుల వద్ద కౌలుకు తీసుకుని ఆరుగాలం శ్రమించిన కౌలు రైతులు ఈ రకంగా నష్ట పోవడంతో చేసిన అప్పులు ఎలా తీర్చుకోవాలో అర్థం కాక తలలు పట్టుకొంటున్నారు. చేలో ఉన్న పంట చేలో, కళ్ళంలో ధాన్యం కళ్ళంలో తడిసి ముద్ద అవుతుంటే ఏమీ చెయ్యలేని నిస్సహాయ పరిస్థితిలో రైతు ఉన్నాడు. ప్రభుత్వం స్పందించి తడిసిన ధాన్యం కొనుగోలు చేసేలా నిబంధనలు సడలించి, ఆర్థికంగా రైతులను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షం అన్ని రకాల పంటలను నష్ట పర్చింది. అసలే అంతంత మాత్రంగా ఉన్న కౌలు రైతుల జీవితాలు ఇప్పుడు రైతులకు నష్టాలు ఎలా చెల్లించాలని ఆందోళన చెందుతున్నారు.

## రాజీవ్‌నగర్ పట్టాల బాగోతంలో సూత్రధారులెవరు?పాత్రధారులెవరు?



శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలో ఉన్న రాజీవ్‌నగర్ దృశ్యం

### ఎంఎల్‌ఏ ఆదేశించే వరకు అధికారులకు తెలియలేదా?

### విచారణ నిష్పక్షపాతంగా జరుగుతుందా?

**శ్రీకాళహస్తి,మే 3 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లాలోని పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తిలోని రాజీవ్ నగర్‌లో పేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇంటి పట్టాలు, ఇంటి నిర్మాణాల్లో కొందరు రాజకీయ నాయకుల జోక్యంతో కోట్ల రూపాయల కుంభకోణం చోటు చేసుకుంది. ఓవైపు విచారణలు మరో వైపు నివేదికలు ఇంకో వైపు విచ్చల విడిగా అమ్మకాలు సాగుతున్నాయి. ఈ విషయాలు స్థానిక శాసనసభ్యుడు అధికారుల దృష్టికి తెచ్చేవరకు అధికారులకు తెలియదా? అనేది నేడు చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికైనా విచారణ నిష్పక్షపాతంగా సజావుగా పూర్తి స్థాయిలో జరుగుతుందా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలు బయట పడ్డాయంటే ఈ ప్రాంతంలో నిరుపేదలకు ఇళ్లస్థలాలు ఎంత వరకు సద్వినియోగం అయ్యాయో ఆ ముక్కంటీశునికే ఎరుక. రాజకీయ నాయకులు నాటి పాలకులు మున్సిపల్ చైర్‌పర్సన్ డాక్టర్ అన్నపూర్ణమ్మ మొదలుకొని నేటి ఉద్యోగి అల్లూరయ్య వరకు అలాగే నాటి రెవెన్యూ అధికారి సురేంద్రబాబు నుంచి జరీనా వరకు రాజీవ్ నగర్ భూములను అడ్డుపెట్టుకొని ఇటు రెవెన్యూ అధికారులు అటు రాజకీయంగా ఏ పార్టీ అధికారంలో ఆ పార్టీ నాయకులు లబ్దిపొందుతున్నారన్నది జగమెరిగిన సత్యం.

**రాజీవ్‌నగర్‌లో ఏం జరుగుతుంది?**

శ్రీకాళహస్తిలోని నిరుపేదల కోసం 2006-2007లో కోట్లు వెచ్చించి సేకరించిన 295 ఎకరాల స్థలం నాటి పాలకుల మంచితనంతో కొందరు కౌన్సిలర్లకు వరంగా మారింది. కొందరు అధికారులకు కల్పతరువుగా మారింది. ఈ భూములను అడ్డుపెట్టుకొని కొందరు రెవెన్యూ అధికారులు కోట్లు కుమ్మరించుకుంటున్నారు. నేడు శాసనసభ్యుడు ఆదేశించారని రెవెన్యూ, మున్సిపల్, పోలీసు అధికారులు హఠాత్తుగా రంగంలో దిగి ఓ చిరుద్యోగి వద్ద సుమారు 2వేల పట్టాలను స్వాధీనం చేసుకున్నట్లు ప్రకటించారు. అయితే శాసనసభ్యుని పేరుతో కొందరు మీడియాకు చెందిన వ్యక్తులు విచ్చలవిడిగా సాగించిన వ్యాపారంపై ఎంఎల్‌ఏ స్పందన ఏమిటనే విమర్శలు కూడా వినబడుతున్నాయి. వీటిమీద విచారణజరపరా? అని గుసగుస లాడుతున్నారు. 2007లో అప్పటి శాసనసభ్యుడు ఎస్‌సివి నాయుడు హయాంలో భూసేకరణ జరిగింది. సుమారు 7వేల మందికి పట్టాలు జారి చేసారు. ఆయన ఉదాసీన వైఖరితో అప్పటి కౌన్సిలర్లు కొందరు తమ అవినీతి పంజాను విసిరారు. ఒక్కొక్కరు వందకు తక్కువ కాకుండా ప్లాట్లు తమ బంధువులు, సన్నిహితుల పేర్లతో నమోదు చేసుకొని రెవెన్యూ అధికారులను అడ్డుపెట్టుకొని సంపాదించుకొని తరువాత ఐదేళ్ల పాటు అమ్మకాలు సాగించి కోట్లు జేబులు నింపుకున్నారు. ఎవరు అధికారంలో ఉంటే ఆ పార్టీ ముసుగులో కొందరు దళారులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. సుమారు ఐదారేళ్లుగా అల్లూరయ్యలాంటి ఉద్యోగులు రాజీవ్ నగర్‌లో విచ్చలవిడిగా పట్టాలను రెవెన్యూ సహకారం లేకుండా సాగిస్తున్నారా?అనేది డాలర్ల ప్రశ్న. శ్రీకాళహస్తిలో 2007 నుంచి విచ్చల విడిగా రాజీవ్ నగర్ వేదికగా సాగుతుంది. నాటి పరిస్థితి ఎలా ఉన్నా నేడు జగనన్న కాలనీల పేరుతో కొందరు అధికార పార్టీ నాయకుల పేర విచ్చల విడిగా ఎలాంటి కాగితాలు లేకుండా ప్లాట్లు అమ్ముతున్నారు. మరి ఈ విషయం శాసనసభ్యునికి తెలియకుండా సాగుతాయా? అనే చర్చ చోటు చేసుకుంది. నిత్యం రాజీవ్ నగర్, జగనన్నకాలనీల్లో ఆక్రమణలు, అమ్మకాలు సాగుతుంటే ఎందుకు పట్టించుకోలేదనే విమర్శలు లేకపోలేదు. ఈ తతంగంలో రెవెన్యూ శాఖ సహకారం లేకుండా సాగుతుందా? రెవెన్యూ సహకారం లేనిదే విద్యుత్ కనెక్షన్లు ఎలా వస్తాయి? మున్సిపల్ సహకారం లేనిదే సాగుతుందా? అయితే రెవెన్యూ అధికారులకు ఉన్న పళంగా 'రాజీవ్‌నగర్ అవినీతి కంపు కొట్టిందా? అనేది చర్చనీయాంశంగా మారింది. శాసనసభ్యుడు చెబితే దాడులు చేసామని చెబుతున్న అధికారులకు వాస్తవాలు తెలియలేదా? రెవెన్యూ అధికారులు మరి ఏం విధి నిర్వహిస్తున్నట్లు? ఇప్పటికైనా పూర్తి స్థాయిలో విచారణ జరుగుతుందా? ఒక్క అల్లూరయ్యకే విచారణ పరిమితం చేస్తారా? లేక నిజమైన అక్రమణ దారుల భాగోతాన్ని అధికారులు బయట పెడతారా? లేక మాకు సంబంధం లేదని చేతులు దులుపుకుంటారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా మరికొన్ని వేసవి రైళ్లు

**గుంతకల్లు రైల్వే, మే 3 ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం ప్రస్తుత వేసవి సీజన్‌లో రైల్వే శాఖ వివిధ ప్రాంతాల మధ్య ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి.

**విశాఖ-సికింద్రాబాద్-విశాఖ ప్రత్యేక రైళ్లు :**

విశాఖ పట్నం నుంచి సికింద్రాబాద్ వెళ్లే నెంబర్ 08579 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు జూన్ 28 వరకు ప్రతి బుధవారం సాయంత్రం 7:00 గంటలకు విశాఖ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:05 గంటలకు సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో సికింద్రాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 08580 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ ఈ నెల 04 నుంచి జూన్ 29 వరకు ప్రతి గురువారం సాయంత్రం 7:40 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు విశాఖపట్నం చేరుకుంటుంది. మార్గమధ్యలో ఈ రైళ్లు దువ్వాడ, అనకాపల్లి, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, కైకలూరు, గుడివాడ, విజయవాడ, గుంటూరు, సత్తెనపల్లి, మిర్యాలగూడ, నల్గొండ, రైల్వేస్టేషన్లలో నిలుస్తాయి.

**భువనేశ్వర్-తిరుపతి-భువనేశ్వర్ ప్రత్యేక రైళ్లు :**

భువనేశ్వర్ నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 02809 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 06నుంచి జూన్ 24వరకు ప్రతిశనివారం మధ్యాహ్నం 1:30 గంటలకు భువనేశ్వర్ నుంచి బయల్దేరి మరుసటి రోజు ఉదయం 10:30 గంటలకు తిరుపతి చేరుకుంటుంది.

తిరుగు ప్రయాణంలో తిరుపతి నుంచి భువనేశ్వర్ వెళ్లే నెంబర్ 02810 ప్రత్యేక వీక్లీ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 07 నుంచి జూన్ 25 వరకు ప్రతి ఆదివారం రాత్రి 8:15 గంటలకు తిరుపతినుంచి బయల్దేరి మరుసటిరోజు సాయంత్రం 5:25గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది.

మార్గ మధ్యలో ఈ రైళ్లు ఖుర్దారోడ్, బలుగాన్, బరంపురం, పలాస, శ్రీకాకుళం, విజయనగరం, దువ్వాడ, అన్నవరం, సామర్లకోట, రాజమండ్రి, నిడదవోలు, తణుకు, భీమవరం టౌన్, ఆకివీడు, కైకలూరు, గుడివాడ, విజయవాడ, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట రైల్వే స్టేషన్లలో నిలుస్తాయి.

వార్త

నీటివల్ల శరీరం, సత్యం వల్ల మనస్సు, తపస్సు వల్ల జీవాత్మ, తత్వవిజ్ఞానం వల్ల బుద్ధి పరిశుభ్రమవుతాయి.

-మనువు

# కాలుష్యకాసారంలో నగరాలు!


ఊదురుగొట్టం వాడు ఊదుతూ ఉంటే చల్లార్పుడు గొట్టంవాడు చల్లార్పుతున్నట్లు ఉంది కాలుష్యం విషయంలో పాలకులు, కొందరు పారిశ్రామికవేత్తలు వ్యవహరిస్తున్న తీరు. కాలకూటవిషంగా మారుతున్న కాలుష్య విషవాయువుల నుంచి ప్రజలను కాపాడేందుకు పాలకులు చట్టాలు చేస్తున్నా,ఎందరిపైనో చర్యలు తీసుకుంటున్నట్లు చెప్తున్నా కాలుష్యకాటుకు బలయ్యేవారి సంఖ్య అంతకంతకు పెరిగిపోతుండడం ఆందోళన కలిగించే అంశం. ఈ సమస్యను పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఇంకా జాప్యంచేస్తే కాలుష్యకాటుకు దేశవ్యాప్తంగా కోట్లాది మంది బలికాక తప్పదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు. జీవించే హక్కు కల్పించాల్సిందిగా కోరుతూ ఎందరో కాలుష్యకాసారంలో చిక్కుకున్న నిర్భాగ్యుల వేదన అరణ్యరోదనగా మిగిలిపోతున్నది. కాలుష్య నియంత్రణ మండళ్లను ఏర్పాటు చేశారు. అనేక చట్టాలు తెచ్చారు. చర్యలు తీసు కుంటున్నారు. అయినా ఈ కాలుష్యం నుండి ప్రజలను కాపాడలేకపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా స్థూల దేశీయో త్పత్తిలో అరవైశాతం ఆరువందల పట్ట ణాలలో కేంద్రీకృ తమై ఉందంటే ఇక నగరాల ప్రాధా న్యత ఎంతగా ఉందో వేరే చెప్పక్కర్లేదు. వ్యవసాయ రంగంలో ఏర్పడిన సంక్షోభం, గ్రామీణ ప్రాంతాన్ని అతలాకుతలం చేస్తున్నది. ఈ కారణంగానే వలసలు పెరిగిపోతున్నాయి. అందుకే గ్రామ జనాభా తగ్గిపోతుండగా పట్టణ జనాభా అందుకోలేనంతగా పెరిగిపోతున్నది. 2001లో పట్టణ ప్రాంతాల్లో జనాభా 28.5 కోట్లు కాగా ఇప్పుడది నలభై,యాభైకోట్లకు చేరుకున్నది. 2005లో ప్రారంభించిన జవహర్‌లాల్‌నెహ్రూ జాతీయ పట్టణ నవీకరణ కార్యక్రమం (జెఎన్‌ఎన్‌యుఆర్‌ఎమ్‌) కింద పట్టణ ప్రాంతాలకు, మరికొన్ని సౌకర్యాలు కల్పించి మెరుగైన జీవనం కల్పించేందుకు ప్రయత్నాలు చేసినా పెరుగుతున్న అవసరాలను, జనాభాను అవి అందుకోలేకపోతున్నాయి. 1951లో జనాభాలెక్కల ప్రకారం మనదేశంలో కేవలం ముప్పైఆరు కోట్లు మాత్రమే. ప్రస్తుతం మన దేశజనాభా 142కోట్ల 86లక్షలకు చేరుకొని ప్రపంచంలోనే చైనాను మించి మొదటిస్థానంలోకి చేరుకొన్నది. పెరుగుతున్న జనాభాతో పాటు సమస్యలు పెరిగిపోతున్నాయి. నగరాలపై ఒత్తిడి పెరుగుతున్నది. ఒక నిర్దిష్టమైన ప్రణాళికలంటూ ఏమీ లేకుండా ఇష్టానుసారంగా కొత్తకొత్త కాలనీలు వెలుస్తున్నాయి. దాదాపు దేశంలోని అన్ని నగరాల్లోనూ ఇదే పరిస్థితి. పాలకులు ఎంత ప్రయత్నం చేసినా వలసలను నిరోధించలేకపోతున్నారు. అమెరికాలో చదరపు మీటరుకు 34మంది ఉంటే మనదేశంలో 425మందికి పైగా ఉన్నారు. భారత్‌లో ఆరు మెట్రో నగరాల్లో హైదరాబాద్, చెన్నై,ఢిల్లీ, ముంబాయి,బెంగళూరు, కోల్‌కతాలలో ఒక ప్రైవేట్‌సంస్థ నిర్వహించిన సర్వేలో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూశాయి. పర్యావరణం, గాలి, నీటి నాణ్యతలు, అటవీ విస్తీర్ణం, పచ్చదనం వాతావరణంలో మార్పులు,చెత్తనిర్వహణ ప్రాతిపదికగా ఈసర్వే నిర్వహించారు. విస్తరణ తదితర అంశాల్లో నిర్దిష్టమైన ప్రణాళిక లేకపోవడంతో తీవ్రమైన దుష్ప్రభావం చూపుతున్నట్లు వెల్లడయింది. ప్రధానంగా నగరాల్లో వాయుకాలుష్యం వల్ల పౌరుల ఊపిరితిత్తులకు తూట్లు పొడుస్తున్నదని హెచ్చరించింది.చెన్నై, కోల్‌కతా, ముంబాయిలలో వాయు కాలుష్యం తీవ్రంగా ఉంటే తర్వాత స్థానంలో పారిశ్రామిక కాలుష్యం ఉంది. బెంగళూరులో పరిస్థితి మరోరకంగా ఉంది.పరిశ్రమల కారణంగాఅక్కడ వాయుకాలుష్యం తీవ్ర స్థాయిలోకి చేరినట్లు సర్వేలో బయటపడింది.వాహనాలు, నీటికాలుష్యంలో హైదరాబాద్ అగ్రస్థానంలోఉంది. నిర్మాణరంగం వల్ల పీల్చేగాలిలో అధికశాతం దుమ్ము పేర్కొనడంతో ప్రజారోగ్యం రానురాను ప్రశ్నార్థకంగా మారుతున్నది. హైదరాబాద్ మహానగరంలో ఈ వాయుకాలుష్యంతో పాటు నీటికాలుష్యం కూడా చోటు చేసుకుంటున్నది. నగర శివారులో ఉన్నపరిశ్రమల నుండి గాలిలో వదులుతున్న కాలుష్యాలకు అడ్డూఅదుపు లేకపోవడం దురదృష్టకరం. మరో పక్క విషపూరితమైన రసాయనిక కలుషిత జలాలను శుద్ధిచేయకుండా మూసీలో కలుపుతున్న పరిశ్రమలపై చర్యలు అంతంత మాత్రంగా ఉండడంతో మూసీ పరివాహక ప్రాంతం కాలుష్యకాసారంలో కొట్టుమిట్టాడుతున్నది. గతంలో పాలకుల నిర్వాకం కారణంగా మూసీతో పాటు ఎన్నో చిన్ననీటి వనరులు కాలుష్య కాసారాలుగా మారిపోయాయి.మూసీకాలుష్యం విస్తరించేకొద్దీ ముందు జల చరాలు,ఆ తర్వాత పశుపక్ష్యాదులతోపాటు మానవ జీవనం కూడా ప్రశ్నార్థకంగా మారే ప్రమాదాలున్నాయి. ఇలా ఒక్క హైదరాబాదేకాదు అటు విజయవాడ, గుంటూరు, తదితర ఆంధ్రప్రదేశ్‌లోని పట్టణాల పరిస్థితి కూడా ఇందుకు భిన్నంగా లేదు. భారతదేశంలో వాతావరణంలో ధూళికణాలు ఉండాల్సిన స్థాయికన్నా ఐదురెట్లుఅధికంగా ఉండడంతో శ్వాస సమస్యల నుంచి కేన్సర్ దాకా అనేక రోగాల బారినపడుతున్నారని డాక్టర్లు చెబుతున్నారు. ముఖ్యంగా భావితరానికి ప్రతినిధులైన బాలల బతుకులు ఈ వాయు, నీటి కాలుష్యం చిదిమేస్తున్నదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వాయుకాలుష్యం మనిషికే కాదు. దేశ సుసంపన్నమైన చరిత్ర సంస్కృతులకు ప్రతీకలుగా భాసిల్లుతున్న వారసత్వ కట్టడాలకు కూడా ముంపు ముంచుకొస్తున్నదని పర్యావరణ శాస్త్రజ్ఞులు హెచ్చరిస్తున్నారు.ప్రజలు తమ జీవితాలను తీర్చిదిద్దే పరిణామాలు, ప్రక్రియల్లో అర్థవంతంగా పాలుపంచుకోలేకపోతే జాతీయ మానవాభివృద్ధి పథంలో పయనం ఆశించిన మేరకు సుస్థిరంగా సాగదని ఐక్యరాజ్యసమితి మానవాభివృద్ధి కార్యక్రమం వెల్లడించిన అభిప్రాయాన్ని పాలకులు మనసుపెట్టి అర్థం చేసుకోవాలి.

కాలం మారినా, స్థలం మారినా మనసు మారదు. దాని స్థలంలోనే అది ఉంటుంది.



మిల్టన్

వస్త్రధారణ మనసును తెలిపేదిగా ఉండాలి. అంటే వస్త్రాలను బట్టి మనసు శుభ్రతను అర్థం చేసుకోగలగాలి.



మహాత్మాగాంధీ

# ప్రజావాక్కు



## ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయాలి!

బీహార్ రాష్ట్ర ప్రభుత్వం 1.78లక్షల ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని నిర్ణయించడం ఆహ్వానించదగిన పరిణామం. మన రాష్ట్రంలోకూడా సుమారు 50వేలపోస్టులు భర్తీ కావాల్సి ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్క ఉపాధ్యాయుని కూడా నియమించని పరిస్థితి చూస్తున్నాం. గత ప్రభుత్వంలో ఉన్న విద్యా వలంటీర్లను కూడా తొలగించారు. ఇందువలన పేద వర్గాలకు చెందిన విద్యార్థులు ఎంతో నష్టపోతున్నారు. విద్యాబోధన లోపభూయిష్టంగా ఉండడంతో మధ్యలోనే విద్యను మానివేస్తున్న వారిసంఖ్యగణనీయంగా పెరుగుతోంది. సంక్షేమం పేరుతో అన్ని శాఖల్లో సంక్షోభం నెలకొంది. ఇప్పటికైనా పాలకులు ఉపాధ్యాయ ఖాళీలను సత్వరం భర్తీ చేయాలి.

-జి.భారతీయదేవి, ఏలూరు, ఏలూరుజిల్లా

## మంత్రిగారు దృష్టి పెట్టాలి!

రాష్ట్రంలో పరిశ్రమలకు ఇవ్వవలసిన ప్రోత్సాహకాలు ఎన్నికల కోడ్ తొలగిపోగానే విడుదల చేస్తామని పరిశ్రమల శాఖామంత్రి గుడివాడ అమర్‌నాథ్ గత ఫిబ్రవరి మాసంలో చెప్పారు. ఎన్నికలకోడ్ తొలగి రెండుమాసాలు అయినా ప్రోత్సాహకాలు విడుదలచేయలేదు. అప్పట్లో పత్రికలు దుష్ప్రచారం చేస్తున్నాయని, కోడ్ తొలగిన వెంటనే చెల్లిస్తామని మంత్రిగారు నర్మగర్భంగా చెప్పారు. పెట్టుబడులు, పరిశ్రమలు రావాలంటే విశ్వసనీయత కీలకం. పాలకులు ఆ వాస్తవాన్ని విస్మరించరాదు.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

## ప్రభుత్వ నిర్వాకం మాటేమిటి?

రాష్ట్రంలో చిట్‌ఫండ్ సంస్థలు తమ లాభాలను వివిధ రూపాల్లో తిరిగి పెట్టుబడులు పెడుతున్నాయి. అది ఏ వ్యాపారం సంస్థకైనా వారి వ్యాపారాభివృద్ధికి కీలకం. అయితే ఎటువంటి ఫిర్యాదు లేకుండానే ప్రభుత్వం ఆయా సంస్థల కార్యాలయాలపై ఎటువంటి అర్హత, అధికారం లేని సి.ఐ.డి అధికారులచేత దాడులుచేయించడం,సిబ్బందిని, ఖాతాదారులను భయభ్రాంతులకు గురి చేయడం ఆశ్చర్యంగా ఉంది. మరి ప్రభుత్వమే ఉద్యోగులకు చెందిన జిపిఎఫ్ పొదుపు మొత్తాలను ఉద్యోగులకు తెలియకుండా మళ్లించడంతో ఉద్యోగ సంఘాల నేతలు గగ్గోలు పెడుతున్నారు. ఇందుకు బాధ్యులు ఎవరు? ప్రభుత్వాలు వస్తూ ఉంటాయి, పోతూ ఉంటాయి. అధికారులు తాము చేసిన తప్పులకు మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుంది.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

## ప్రజలను మభ్యపెడుతున్నారు

రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖలో త్వరలోఖాళీల భర్తీ అంటూ ముఖ్యమంత్రి మరోసారి ప్రకటన చేశారు. ఇలాంటి ప్రకటనలు ప్రతి మూడు మాసాలకు ఒకసారి వస్తున్నాయి. అయినా ఖాళీలు భర్తీ కావడం లేదు. ప్రభుత్వ టెండర్లకు గుత్తేదార్లు ముందుకు రానట్లుగా వైద్యశాఖలో పని చేయడానికి వైద్యులు ఆసక్తి చూపడంలేదన్నది స్పష్టమవుతున్నది.నిశితంగా పరిశీలిస్తే వైద్య, ఆరోగ్యశాఖలో పని చేయడానికి అనువైన పరిస్థితులు లేవు. మౌలిక వసతుల లేమి, సిబ్బంది, మందుల కొరత, వేతనాలు, ఇతర బకాయిల చెల్లింపులో అంతులేని జాప్యం,ఆ పైన రాజకీయ జోక్యంతో వైద్యులు పనిచేయడానికి ముందుకు రావడం లేదు. పాలకుల్లో కూడా ఈ సమస్య తెలిసీ, ప్రజలను మభ్యపెట్టడానికి ఖాళీల భర్తీ అని ప్రకటనలతో సరిపెడుతున్నారు. వైద్య,ఆరోగ్యశాఖలో ఇది కూడా విప్లవంగా అర్థం చేసుకోవాలి.

-జి.ఆర్.కృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

## చేతలు శూన్యం

ద్రవ్యోల్బణం, నిరుద్యోగం పేదరికంప్రభుత్వ తప్పిదాల గురించి చట్టసభల్లో మాట్లాడారు. సభ్యులు అడిగినా జవాబు చెప్పరు. ప్రతీనెల రేడియోలో ప్రసారమవుతున్న మన్ కీ బాత్‌లోనూ వాటి ఊసు ఎత్తరు మోడీ. ఎక్కడో ఎవరో ఏదో సాధించారని వారిని ప్రశంసిస్తుంటారు. వారి వ్యక్తిత్వం గురించి గొప్పగా చెబుతుంటారు. 99ఎపిసోడ్లను ఇలానే పూర్తి చేశారు. ఇప్పుడు మన్‌కి బాత్ 100వ ఎపిసోడ్ అంటూ నిమిష నిమిషానికి చెప్పడం, పాతవి రిపీట్ చేయడం చేస్తున్నారు. 100వ మన్ కి బాత్ ఎపిసోడ్ కోసం విపరీతంగా ప్రచారం అందిస్తున్నారు. అయితే ప్రజలకు ఉపయోగపడని ఇలాంటి కార్యక్రమాలు ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారమయినా ఏముంది? ఇలాంటివి ఎన్ని ఎపిసోడ్‌లు ప్రసారం చేసినా ఎవరికి ఏమీ లాభం ఉండదు.

-మిథునం, హైదరాబాద్

## దళితుల సమస్యలు పట్టించుకోండి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల సంక్షేమం కోసం కృషి చేస్తుంది. అందులో దళితులకు ఉన్న భూములకు సరిహద్దులు, సర్వే నంబర్లు, రైతుకు పాసుబుక్కులు, వారసత్వచట్టాలు,అసైన్మెంట్ భూముల యాజమాన్య హక్కుల గురించి నూతనచట్టాలు అమలుచేయాలి. దళితుల భూములను వారికే చెందేలా చట్టాలు చేయాలి. దళితుల కు సంబంధించిన అన్నిసమస్యలను పరిష్కరించేలా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# అవినీతి ఆరోపణలు,ప్రత్యారోపణల నిగ్గు తేలేదెలా?

**కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరిక ఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి.**



డాక్టర్ నీలం సంపత్

ఆధునిక ప్రపంచంలో అన్ని పాలనా విధానాలలో కెల్లా అత్యంత మేలైన పాలనా విధానం నిర్ద్వందంగా ప్రజాస్వామ్యమే. ప్రజల ద్వారా, ప్రజల చేత, ప్రజల కొరకు ప్రజలే ఎన్నికల ద్వారా తమను తామే పాలించుకునే పాలకులను ఎంపిక చేసుకునే రాజ్యాంగపరమైన వెసులుబాటు కలిగిన ఈ పాలనా వ్యవస్థలో భాగంగా కొనసాగుతున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు పరస్పరం ఒకరిపై మరొకరు చేసుకుంటున్న ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతి ఆరోపణల తీరుతెన్నుల్ని పరిశీలించినప్పుడు 75 వసంతాల తర్వాత ప్రజాస్వామ్యం మళ్లీ ప్రయోగశాలలోకి నెట్టి వేయబడుతుందేమోననే భయం కలుగుతోంది. ఎన్నికల నిర్వహణ వ్యవస్థ ప్రతిష్టకు మచ్చ తెచ్చే విధంగా ఎన్నికల్లో గెలుపు కోట్లరూపాయల ఖర్చులతో కూడినదిగా చట్టసభల్లోకి నిరుపేదలూ, మధ్యతరగతుల వారికి దారులు మూసుకుపోతున్నాయి. ఫలితంగా కోట్ల రూపాయల సంపదతో తులతూగుతున్న కుబేరులు, ఘోర నేరచరిత్ర కలిగిన వారే అధిక సంఖ్యలో ప్రజాప్రతినిధులుగా ప్రవేశిస్తున్నారు.ఘోర నేరాభియోగాలను మోస్తున్న వారి నుండి నేరరహిత ఆదర్శ సమాజ నిర్మాణం ఎలా జరుగుతుందో తెలియక బుద్ధిజీవులు విస్తుపోతున్నారు. ఈ పరిణామాల పట్ల సచ్ఛీలురెంతో మంది తమకు పాలనా నైపుణ్యాలున్నా ప్రజలకు సేవ చేయాలనే బలమైన కోరికఉన్నా ఎన్నికల్లో గెలవడానికి అవసరమైన నేరచరిత్ర లేక, కోట్లరూపాయల సంపదలేక చట్టసభల్లోకి ప్రవేశించలేకపోతున్నారు. ఈ పరిస్థితులు ఇలాగే కొనసాగితే సమీప భవిష్యత్‌లో ప్రజాస్వామ్యంవైపు ధనస్వామ్యం మరోవైపు నేర ప్రపంచం చేతుల్లో బందీగా మారి ఊపిరాడక ఉక్కిరిబిక్కిరవుతుందేమోననే భయాందోళనలు పెచ్చుమీరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంతోపాటు మరో పదమూడు రాష్ట్రాలు సాక్షాత్తూ ఈ దేశ ప్రధాని ఈ దేశ ప్రజల సంపదను ప్రైవేటీకరణ పేరుతో అంబానీ, అదానీ లాంటి తన స్నేహితులకు అప్పణంగా అప్పగిస్తున్నాడని ఆరోపిస్తున్నాయి. బిజెపి పాలనలోనున్న ఓ రాష్ట్రం 40శాతం కమిషన్‌లతో నడుస్తుందనే ఆరోపణలు వెలువెత్తడమే కాదు. సదరు ప్రజాప్రతినిధులలో ఒకరిద్దరిపై చర్యలు తీసుకోకతప్పలేదు. తెలంగాణ రాష్ట్రంలోని బిజెపిపార్టీ రాష్ట్ర అధ్యక్షుడు దళితబంధు లాంటి పథకంలో 30 శాతం కమిషన్‌లతో శాసనసభ్యులే అవినీతి వ్యవహారాన్ని నడిపిస్తున్నారని సాక్షాత్తూ ముఖ్యమంత్రే ఆక్షేపించిన వైనాన్ని గమనించండంటూ చెప్పడాన్ని బట్టి ఆయా రాష్ట్రాలలో ప్రజాప్రతినిధులే ఆర్థిక అసమానతలకు పాల్పడుతూ ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారనే సంకేతాలనిచ్చేవేనని చెప్పకతప్పదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం తన ప్రత్యక్ష పర్యవేక్షణలో విధులను నిర్వర్తించే ఈ.డి, సిబిఐ, ఐ.టి లాంటి నేరపరిశోధన సంస్థలతో దాడులు చేయిస్తూ అక్రమ కేసులతో తమ ప్రభుత్వాలను భయభ్రాంతులకు గురిచేస్తూ తమ పార్టీలకు చెందిననాయకులను ప్రజాప్రతినిధులను బెదిరిస్తూ, కోట్లరూపాయల ముడుపులతో ఉన్నత పదవులతో ప్రలోభపెడుతూ తమ ప్రభుత్వాలను కూలదోయడానికి కుట్ర చేస్తుందనే ప్రతిపక్ష పార్టీలు వాదిస్తున్నాయి.ఇకప్రతిపక్ష పార్టీల పాలనలో ఉన్న రాష్ట్రాలలో రాజ్యాంగేతర శక్తులుగా వ్యవహరిస్తున్న గవర్నర్లు ప్రజాప్రభుత్వాలను అస్థిరపరుస్తున్నారనే ఆరోపణలు షరా మామూలే. ఇక నిన్నటికి నిన్న కేంద్ర హోంశాఖామాత్యుల తెలంగాణ రాష్ట్ర పర్యటనను ఉటంకిస్తూ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు పులివేట మొదలైందని రాష్ట్ర ప్రభుత్వం దాని వేటకు వేటు దూరంలో ఉన్నదని చేస్తున్న ప్రకటనలు ఫెడరల్ స్ఫూర్తికి భంగం కలిగించేవే.మరోవైపు ప్రధాన మంత్రి రాష్ట్రాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని, అది జరగాలంటే కేంద్రంలో,రాష్ట్రంలో ఒకేపార్టీ ప్రభుత్వం



ఉండాలని వాదిస్తుండడాన్ని బట్టి ప్రతిపక్ష పాలిత రాష్ట్రాల పట్ల కేంద్ర వైఖరి స్పష్టమవుతోంది. ఈ నేపథ్యంలో ప్రతిపక్ష పార్టీల నేతృత్వంలో కొనసాగుతున్న రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం వేటాడుతుందో, కాపాడుతుందో ప్రత్యేకించి చెప్పాల్సిన అవసరం లేదు. ఇకపోతే డబుల్ ఇంజన్ సర్కార్ కొనసాగుతున్న రాష్ట్రాలలో బుల్‌డోజర్ సంస్కృతితోపాటు పోలీస్ రాజ్యం స్వైరవిహారం చేయడం ద్వారా మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందని పాలనానిపుణులతోపాటు హక్కుల ఉద్యమకారులు వాపోతున్నారు. కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ ప్రతిపక్షమే లేకుండా చేస్తున్న ప్రయత్నాలు ప్రజాస్వామ్య వ్యవస్థ మనుగడను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. కేంద్ర ప్రభుత్వపెద్దలు వివిధ సందర్భాల్లో ప్రతిపక్ష పార్టీలకు చెందిన అనేకమంది శాసనసభ్యులు తమతో టచ్‌లో ఉన్నారనే ప్రకటనలతోపాటు రాష్ట్ర ప్రభుత్వం కూడా పదుల సంఖ్యలో ప్రతిపక్ష శాసనసభ్యులను తమ పార్టీలో చేర్చుకుని తాముచేస్తున్న అభివృద్ధి చేత ఆకర్షితులైన వారే తమ ప్రభుత్వంలో భాగస్వాములవుతున్నారని చేస్తున్న ప్రకటనలు రాజకీయాల్లో దిగజారుతున్న విలువలకు నిలువెత్తు ఉదాహరణగా చెప్పకతప్పదు. ఈ చర్యలకు అదనంగా ఈ దేశ ప్రధాని, హోంశాఖామాత్యులతో సహా కేంద్రమంత్రులు, పార్లమెంటు సభ్యులు తెలంగాణ రాష్ట్రంతోసహా ఇంకా అనేక ప్రతిపక్ష పార్టీల పాలనలో కొనసాగుతున్న రాష్ట్రాల్లో కుటుంబాల పాలన కొనసాగుతుందనీ, ఆయా రాష్ట్రాల ప్రజలను పాలకులే వివిధ రకాల కుంభకోణాలలో నిలువునా దోపిడీ చేస్తున్నారనీ ఆరోపిస్తూ వారి కోసం జైళ్లను సిద్ధం చేస్తున్నామని ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు తమతమ పత్రికలూ, ప్రసార సాధానాలతోపాటు ఏర్పాటు చేసుకున్న సోషల్ మీడియా సైన్యంతో తమకు అనుకూలమైన కథనాలను వండివారుస్తూ పరస్పరం ఒకరిపై మరొకరు ఆరోపణల బురద జల్లుకునే క్రమంలో ఉపయోగిస్తున్న భాషను సభ్య సమాజం అసహ్యించుకుంటున్నా ఆయా పార్టీల అధినేతలు మాత్రం వారిని సెహభాష్ అంటూ రెచ్చ గొడుతుండడం అత్యంత దురదృష్టకరం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు లక్షలకోట్ల రూపాయలు అప్పులు చేస్తూ ఈ దేశాన్ని, రాష్ట్రాలను అప్పులకుప్పగా మారుస్తుండడాన్ని అధికారిక గణాంకాలే తేటతెల్లం చేస్తున్నాయి. అప్పులతో బడ్జెటరీ ప్రొవిజన్‌లను సమృద్ధిగా సమకూర్చినా రైతుల ఆత్మహత్యలు, నిరుద్యోగం, ఆర్థిక అసమానతలు, ఆకలి చావులు, విద్యావైద్య సదుపాయాల కొరత, ఆకాశాన్నంటుతున్న నిత్యావసర సరుకుల ధరలు, విధ్వంసం పాలవుతున్న పర్యావరణం, మంటగలుస్తున్న మానవ సంబంధాలు పౌర హక్కుల హననం, పత్రికాస్వేచ్ఛ పాతాళానికి చేరుకోవడం,మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ లైంగికదాడులు, మత విద్వేషాలను రెచ్చగొడుతూ భారతీయ సెక్యులర్ ఆత్మపై ముప్పేటదాడి లాంటి వాస్తవిక ప్రజాసమస్యలపై పోరాడకుండా ఈ పరిస్థితులకు కారణం మీరంటే మీరేనని పరస్పరం దుమ్మెత్తి పోసుకుంటున్నారు. ఫలితంగా సదరు ప్రజాసమస్యల పరిస్థితి పెనంపై నుండి పొయ్యిలోపడుతున్న చందంగా మారుతుండడంతో ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారు. ప్రజాసమస్యల పరిష్కారం కోసం న్యాయవ్యవస్థ జోక్యం అనివార్యంగా మారడం పాలకుల చిత్తశుద్ధిని ప్రశ్నార్థకంగా మారుస్తోంది. న్యాయమూర్తుల నియామకాల్లో మా పాత్ర ఉండాల్సిందేననే కేంద్ర ప్రభుత్వ వైఖరి రాజ్యాంగ స్ఫూర్తికి విఘాతం కలిగిస్తోంది. వేల సంఖ్యలో కోర్టుల తీర్పులను ప్రభుత్వాలే ధిక్కరిస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. దీనికి అదనంగా భాగ్యలక్ష్మి టెంపుల్‌లోనో, యాదాద్రి ఆలయంలోనో తడిబట్ట ప్రమాణాలతో న్యాయాన్యాయాల నిర్ణయం జరుగుతుందనే అధికార, విపక్ష రాజకీయ పార్టీల ఒరవడి ఈ దేశ న్యాయవ్యవస్థ అస్థిత్వాన్ని ప్రశ్నార్థకంగా మారుస్తూ మళ్లీ సమాజాన్ని మధ్య యుగాలవైపు మళ్లిస్తోంది. ఈ దేశ అత్యున్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులుగా వ్యవహరించి, ఎన్నో జాతీయ స్థాయి వివాదాలపై తీర్పులు చెప్పిన న్యాయమూర్తులు పదవీ విరమణ తర్వాత ప్రభుత్వ ప్రాపకంతో ప్రభుత్వ ప్రాయోజిత పదవుల్లో చేరడం గతంలో వారిచ్చిన తీర్పుల్లో న్యాయాత్మకతను ప్రశ్నార్థకంగా మారుస్తున్నాయి. రాజ్యాంగ నిర్మాత స్మృతి చిహ్నాలను దేశవ్యాప్తంగా ఏర్పాటు చేయడం అభినందనీయమే అయితే ఈ నేపథ్యంలో ఆ మహనీయుని భావజాల వ్యాప్తి కోసం కృషి చేయకుండా అసలు ఈ రాజ్యాంగమే సరిగా లేదు దీన్ని రద్దు చేసి కొత్త రాజ్యాంగాన్ని రాసుకుందామనే పాలకుల వైఖరిని నిశితంగా పరిశీలించినప్పుడు రాజ్యాంగ నిర్మాతతోపాటు ఇతర మహనీయులు స్మృతి చిహ్నాల ఏర్పాటు ఓటు బ్యాంకును సృష్టిం చుకోవడం ద్వారా ఎన్నికలలో రాజకీయ లబ్ధిని పొందడం కోసం రాజకీయ పార్టీలు ఎంచుకున్న ఓ ఎత్తుగడగా భావించక తప్పదని బుద్ధిజీవులనుకుంటున్నారు. ●

# పోడు పట్టాలపై ప్రభుత్వం తీరు మారదా?

పి.క్రాంతి

ఫిబ్రవరి నెలాఖరులోగా పోడు భూములకు పట్టాలు ఇస్తామని సాక్షాత్తు ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా సాగుదారులకు ఇచ్చిన హామీని తెలంగాణ ప్రభుత్వం మర్చిపోయినట్లేనా అన్న అనుమానం పోడుసాగుదారుల్లో కలుగుతుంది. ప్రస్తుతం ఏప్రిల్ నెలచివరి రోజుల్లో ఉండటం దీనికి కారణంకావచ్చు. ఎన్నికలముందు ఇచ్చిన అనేక హామీల మాదిరిగానే ఈ హామీ కూడా మరుగునపడుతుందేమో నన్న భయం కూడా గిరిజన రైతుల్లో వ్యక్తమవుతున్నది.ఆదివాసీ రైతుల అనుమానానికి కారణం లేకపోలేదు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రత్యేకించి ఆదివాసీలకు చేసిందికూడా ఏమీలేదు. ఇంకా గట్టిగా చెప్పాలంటే ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు ఇతరప్రాంతాల్లో ఖర్చు చేయబడ్డాయి. యేటా ట్రైకార్ పేరుతో ఆదివాసీలకు ఇచ్చే రుణాలు కూడా పూర్తిస్థాయిలో ఇవ్వలేకపోయింది. అనేకచోట్ల బ్యాంకర్లు ట్రైకార్ లబ్ధిదారులకు ఏదోఒక కారణంచూపి రుణాలు ఇచ్చేందుకు అంగీకరించకపోవడంతో ఎవరితో చెప్పుకోవాలో అర్థంకాక నిస్సహాయులుగా ఉండి పోయారు.ముఖ్యంగా ఐటిడిఏలు నిర్వీర్యం అయ్యాయి అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇలాంటి అనేక కారణాలతో తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల నమ్మకాన్ని కోల్పోయిందనే చెప్పాలి. పోడు వ్యవహారం మరీ ముఖ్యంగా అటవీశాఖ అధికారులకు ప్రాణ సంకటంగా మారింది. ఒకపక్క రాష్ట్ర ప్రభుత్వం పోడుభూములకు పట్టాలు ఇస్తామని చెప్పడంతో ఆదివాసీల్లో ఆ భూమిపై ఆశ కలిగి పెద్ద మొత్తంలో అడవి ధ్వంసానికి గురై పోడు పెరిగింది. మరోపక్క అటవీ చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని, ఆక్రమణకు గురైన అటవీ భూములు గుంజుకొని వాటిల్లో తిరిగి అడవులు పెంచాలని ఒత్తిడితీసుకువస్తుంది. అనేకచోట్ల పేదలు సాగు చేస్తున్న పోడు భూములు గుంజుకొని వాటిల్లో ప్లాంటేషన్లు ఏర్పాటు చేశారు. ఇంకో పక్క హరితహారాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు



చేస్తూ అటవీ అధికారులకు టార్గెట్లు ఇస్తుంది. దీంతో ఓవైపు పోడుసాగుదారులను పట్టాల పేరుతో ప్రోత్సహిస్తూ ఇంకో పక్క అటవీ అధికారులకు అటవీ విస్తీర్ణం పెంచాలని ఆర్డర్లు వేయడంలో ప్రభుత్వఆంతర్యం ఏమిటో అంతుపట్టడంలేదు.ప్రస్తుతం తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభం అవుతుంది. వ్యవసాయం కోసం ఆదివాసీలు తమ పోడు భూములను సిద్ధం చేస్తున్నారు. ఎప్పటి మాదిరిగానే అటవీశాఖ పోడువ్యవసాయాన్ని అడ్డుకుంటూనే ఉంది. వ్యవసాయ సీజన్ మొదలైందంటే ఇటు పోడు సాగుదారులు అటవీ అధికారులకు మధ్య రోజుల తరబడి ఆదివాసీ గ్రామాల్లో పెద్దయుద్ధమే జరుగుతుంది. అనేకసార్లు కొట్లాటల్లో రెండువైపుల నుంచి తీవ్ర గాయాలు కావడం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు అనేక చోటు చేసుకున్నాయి. ఇస్తానన్న పట్టాలు ఇంతవరకూ పత్తాలేవు. పైగా ఇస్తారన్న గ్యారంటీ లేదు.ఈ క్రమంలోనే తిరిగి వ్యవసాయ సీజన్ ప్రారంభమైంది. ఇప్పుడు క్షేత్రస్థాయిలో అటవీ అధికారులు ఏం చేయాలో, ఎలా ముందుకు సాగాలో అర్థంకావట్లేదు. పోడు సాగును అడ్డుకుంటే అధికారపార్టీనుంచి తీవ్రస్థాయిలో బెదిరింపులు ఎదురవుతున్నాయి.పోడుసాగు ఆపకుంటే ఉన్నతాధికారుల నుంచి తీవ్రస్థాయిలో ఒత్తిడి ఎదురవుతుంది.ఈ యేడాది వ్యవసాయ సీజన్‌లో పోడు సాగుదారుల నుంచి తీవ్ర ప్రతిఘటన ఎదురయ్యే పరిస్థితులు కనిపిస్తున్నాయి.కెసిఆర్ కానీ, బిఆర్ఎస్‌పార్టీ కానీ పోడుభూముల సమస్యను ఆశామాషీగా తీసుకొని మాట తప్పితే ఆదివాసీలు కెసిఆర్‌ను ఎప్పటికీనమ్మరు.తెలంగాణలోఉన్న ఆదివాసీసమాజం బిఆర్ఎస్ పార్టీకి దూరంకాక తప్పదు. రాష్ట్రంలో 12 గిరిజన అసెంబ్లీ స్థానాలపై ఆప్రభావం ప్రత్యక్షంగానో,మరికొన్ని స్థానాల్లో పరోక్షంగానో పడనుంది. ఆదివాసీలను మోసం చేసిన చరిత్రలో కెసిఆర్ నిలిచిపోతారు.ఇప్పటికే అనేక సామాజికవర్గాల్లో ఆ పార్టీ అప్రతిష్టలను మూటగట్టుకుంది.ఏపథకాన్ని కూడా పూర్తిస్థాయిలో అమలుచేయలేని ప్రభుత్వంగా ముద్రపడినమాట వాస్తవం. వర్షాకాలం మొదలు కాకముందే, ఎలాంటి భయం లేకుండా హక్కు పత్రాలతో తమ పోడు భూముల్లోకి ఆనందంగా అడుగు పెట్టి వ్యవసాయం చేసుకునేలా ప్రభుత్వం మాట నిలుపుకోవాలి. ●

# ఎన్నికలవేళ వాగ్దానాల జోరు

రావుశ్రీ

గత మూడు దశాబ్దాలుగా దేశవ్యాప్తంగా జరుగుతున్న పార్లమెంట్, వివిధ రాష్ట్రాల శాసనసభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు దండుకునే క్రమంలో రాజకీయ పార్టీ లు, వివిధ రకాల పథకాలు, వాగ్దానాలతో ఓటర్ల ముందుకు వస్తూ ఒకరికి మించి ఒకరు సాధ్యం కాని ఆ మాటకొస్తే ఆదా యానికి మించి అప్పులు చేసే విధంగా వాగ్దానాలు ఇస్తూ అధి కారం చేపట్టడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. ఆంధ్ర ప్రదేశ్ నవరత్నాలు పేరుతో అధికారం చేపట్టిన ప్రస్తుతం ప్రభు త్వం ఆ వాగ్దానాలు అమలు కొరకు గత నాలుగేళ్లుగా ఎన్నివేల కోట్ల రూపాయలు అప్పులు చేస్తున్నారో అందరం చూస్తూనే ఉన్నాం.సంక్షేమపథకాలు అర్హులైన పేదలకు అందించుట మంచిదే.కానీ ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించకుండా, ముఖ్యంగా చదువుకున్న యువతకు ఉద్యోగ ఉపాధిఅశకాశాలు కల్పించకుండా,పరిశ్రమలు స్థాపించకుండా, కేవలం వచ్చిన ఆదాయం, కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధులు, రుణాల ద్వారా వచ్చిన సొమ్ము అంతా ఉచితాలకు ఖర్చు చేసుకుంటూపోతే భవిష్యత్తు ఏమిటి? ఆలోచన చేయాలి.ఇటీవలకాలంలో పంజాబ్‌లో జరిగినఎన్నికల్లో కూడా ఎన్నిపథకాలు, వాగ్దానాలు ఇస్తూ ఆప్ పార్టీఅధికారంలోకి వచ్చిందో మనం అందరం చూస్తూనేఉన్నాం. ప్రస్తుతంఅధికారంలో ఉన్న వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు అన్నీ ఆయా ప్రజలకు అనేక ఉచిత పథకాల హామీల ద్వారా అధికారంలోకి వచ్చాయి. సంక్షేమ పథకాలు అమలు ద్వారా సమాజంలో అసమానతలు తొలగించేందుకు ప్రయత్నాలు చేయాలి. సంక్షేమ రాజ్యస్థాపనకు కృషి చేయాలని రాజ్యాంగం కూడా సూచిస్తుంది. కానీ ప్రజలను ప్రలోభాలకు గురి చేయకూడదు. ముఖ్యంగా ప్రజలను, యువతను తమకాళ్లపై తాము స్వతంత్రంగా బతికే పరిస్థితికి ప్రభుత్వాలు కృషిచేయాలి.దానికి అనుగుణంగా విద్య, నైపుణ్యాలు అందించాలి. పరిశ్రమలు స్థాపించి ఉద్యోగఉపాధి అవకాశా లు కల్పించాలి. అప్పుడు మాత్రమే తలసరి ఆదాయం పెరుగుతుంది. పేద,మధ్యతరగతి ప్రజల జీవితాలు మెరుగుపడుతుంది. రాష్ట్ర, దేశ జిడిపి వృద్ధి చెందుతుంది. వస్తు ఉత్పత్తి, రవాణా ఎగుమతుల ద్వారా ఆదాయం సమ కూర్చుకుంటూ రాష్ట్రాలు, దేశం కూడా పురోభివృద్ధి సాధిస్తాయి. ఆ విధంగా పార్టీలు తమ ఎజెండాతో ఎన్నికలవేళ ప్రజలముందుకు రావాలి. ఇక ప్రస్తుతం



జరుగుతున్న కర్ణాటక రాష్ట్ర ఎన్నికలవేళ ఆయాపార్టీలు ఎన్నెన్నో వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి డెబ్బైఐదు సంవత్సరాలు పూర్తయినా,అనేక సంవత్సరాలుగా అనేక వర్గాల ప్రజలకు అనేక రాయితీలు ఇస్తున్నా నేటికీ చాలామంది పేదరికంలో ఉండటానికి కారణం ఏమిటి?ఈ వాస్తవాన్ని అందరూ ఆలోచన చేయాలి. ప్రజల అందరికీ విద్య, వైద్యం అందించకుండా, వీటి కొరకు తగిన నిధులు మంజూరు చేయకుండా ఎన్ని పథకాలు, అమలు చేసినా దేశంలోని పేదరికం నిర్మూలించడం అసాధ్యం అని పార్టీలు,ప్రభుత్వాలు ఇకనైనా గ్రహించాలి. చదువుకున్న యువతకు ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించేవిధంగా ప్రభుత్వాలు ఉత్పాదక రంగాలకు బడ్జెట్ కేటాయింపులు పెంచాలి. మేధోవలసలు అరికట్టాలి. ప్రతీ సంవత్సరం మనదేశం నుంచి అనేక లక్షలమంది దేశ పౌరసత్వం వదులుకుని, ఇతర దేశాలకు శాశ్వతంగా వెళ్లిపోవడం దేనికి సంకే తమో ఇకనైనా పాలకులు గ్రహించాలి.ధరల పెరుగుదల ముకుతాడు వేయాలి. వ్యవసాయ రంగానికి, రైతులకు ప్రభుత్వాలు భరోసా కల్పించాలి. కేవలం ఉచితాల ద్వారా వాస్తవ పరిస్థితిని మార్చలేం అని గ్రహించాలి. ఇటీవలకాలంలో ప్రతీనెలా పేద మధ్యతరగతి ప్రజల కొనుగోలు శక్తి ద్వారా ప్రభుత్వానికి జిఎస్టీ రూపంలో వస్తున్న లక్షల కోట్ల రూపాయలు ఏయే రంగాలకు ఖర్చు చేస్తున్నారో ప్రజలందరికీ తెలియాలి. గతనెల ఏప్రిల్ నెలలో రికార్డుస్థాయిలో 1.87లక్షల రూపాయలు జిఎస్టీ రాబడివచ్చింది అని గణాంకాలు చెబుతున్నాయి. ఈ రాబడులతో వ్యవసాయం, పారిశ్రామికరంగాల్లో ఎక్కువగా ఖర్చు చేయుటద్వారా దేశం స్వావలంబన దిశగాఅడుగులు వేస్తోంది. అంతేకానీ అనుత్పాదకరంగాల్లో ఖర్చుచేయడం ద్వారా ఫలితాలు శూన్యం అని గ్రహించాలి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం అనేక లక్షల కోట్లరూపాయల అప్పులఊబిలో కూరుకుపోయింది. అదేబాటలో వివిధ రాష్ట్రాలు ఉన్నాయి. ఎఫ్ఆర్‌బియం పరిధి దాటి అనేక వేల కోట్లరూపాయల అప్పులు చేస్తున్నాయి. కావున ఎన్నికలవేళ పార్టీలు ప్రజల వాస్తవజీవితాల్లో వెలుగులు నింపేందుకు అవసరమైన విద్య,వైద్యం ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే వాగ్దానాలు ఇస్తూ అధికారం చేపట్టడానికి ప్రయత్నాలు చేయాలి.అదేవిధంగా ప్రజలు కూడా తమ భవిష్యత్తుకు భరోసా ఇచ్చే పార్టీలకు అండగానిలవాలి. తాత్కాలిక ఉపశమనం పొందే ఉచితాలకు లొంగరాదు. కుల,మత, వర్గప్రాంతీయ భాషా లింగ వంటి సంకుచిత భావాలకు లొంగకుండా తమకు తమపిల్లల భవిష్యత్తుగురించి ఆలోచించే పార్టీలకు అండగాఉండుట ద్వారానే భారత్ భవిష్యత్తులో అభివృద్ధిచెందిన దేశాల జాబితాలో చేరుతుందని గ్రహించాలి. ఎన్నికలవేళ అప్రమత్తంగా ఉండాలి. ●

## రెజ్లర్ల దీక్షకు ఒలింపిక్ సంఘం చీఫ్ పిటి ఉష మద్దతు

**న్యూఢిల్లీ, మే 3:** రెజ్లింగ్ సమాఖ్యచీఫ్ బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడుతున్నాడని నిరసన తెలుపుతూ గడిచిన పదిరోజులుగా జంతర్‌మంతర్‌వద్ద దీక్ష చేస్తున్న రెజ్లర్ల శిబిరానికి భారత్ ఒలింపిక్ అసోసియేషన్ చీఫ్, ఎంపి పిటి ఉష వెళ్లి బాధితులను పరామర్శించారు. దీక్షచేస్తున్న రెజ్లర్లకు తన మద్దతును ప్రకటించారు. మొదట తాను అథ్లెట్‌నని ఆ తర్వాతనే ఒలింపిక్ అసోసియేషన్‌ప్రెసిడెంట్‌ను అని ఆమె చెప్పారు. గతనెల 23వ తేదీనుంచి నిరవధిక నిరసన దీక్షలునిర్వహిస్తున్న రెజ్లర్లకు తన సంపూర్ణ మద్దతును ప్రకటిస్తున్నట్లు తెలిపారు. మీడియాలో తన వ్యాఖ్యలను తప్పుగా ప్రచారంచేశారని ఆమె పేర్కొంటూ రెజ్లర్లకు తన మద్దతు ఉంటుందని పేర్కొన్నారు. గతంలో ఆమె ఛైర్మన్ హోదాలో దీక్షచేస్తున్న రెజ్లర్లు క్రమశిక్షణ తప్పారని, ముందు ఐఒఎను సంప్రదించి ఉంటే చర్యలకు సిఫారసు చేసే వారమని ముందు ఆటపై దృష్టిసారించాలని వ్యాఖ్యలుచేయడంతో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తునవిరసనలు వెల్లువెత్తాయి. తాజాగా శిబిరంలో పిటి ఉష సుమారు గంటపాటు రెజ్లర్లతో గడిపారు. ప్రభుత్వంపై పోరాటం తమ లక్ష్యం కాదని, తమకు న్యాయం జరగాలన్నదే తమ అభిమతమని రెజ్లర్లు పిటి ఉషకు స్పష్టంచేసినట్లు రెజ్లర్ బజరంగ్‌పునియా తెలిపారు.



### మహారాష్ట్ర వ్యవసాయ కమిటీ ఎన్నికల్లో

## ఏక్‌నాథ్‌షిండేకు షాక్

### ఎంవిఎ కూటమికి మెజార్టీ కమిటీలు

**ముంబయి, మే 3:** మహారాష్ట్రలో మార్కెట్ కమిటీలకు జరిగిన ఎన్నికల్లో మహావికాస్ అఘాడి అత్యధిక స్థానాలను గెలుచుకుని తన సత్తాను చూపించింది. వ్యవసాయ ఉత్పత్తుల మార్కెట్‌కమిటీలకు ఇటీవలే మహారాష్ట్రలో ఎన్నికలు జరిగాయి. ఏక్‌నాథ్‌షిండే ప్రభుత్వం ఏర్పాటయ్యాక జరిగిన ఎన్నికల్లో ఎంవిఎ కూటమికి పట్టం కట్టారు. కాగా షిండేకు ఇదొక షాక్ అనే చెప్పాలి. ఉద్ధవ్‌థాకరే శివసేన, శరద్‌పవార్ నేతృత్వంలోని నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ సంగ్లిలో 18 స్థానాలు గెలిచింది. మొత్తం 148 ఎపిఎంసి స్థానాలు ఎన్నికలకు రాగా బారామతి ఎపిఎంసి ఎన్సిపి 18 స్థానాలు గెలిచింది. కాంగ్రెస్ మాజీ సిఎం అశోక్‌చవాన్ స్వస్థలం పార్లి, నాందేడ్‌లో కూడా గణనీయంగా ఎపిఎంసి స్థానాలు గెలిచినట్లుప్రకటించారు. పూణెలో మొత్తం 18 స్థానాల్లో బిజెపి ఆధీనంలోని ప్యానెల్ 13స్థానాలు గెలిచింది. బారామతి ఎపిఎంసి ఎన్నికల్లో నలుగురు అభ్యర్థులు భారీ మెజార్టీతో గెలిచారు. 20 ఏళ్ల తర్వాత పూణె ఎపిఎంసికి ఎన్నికలు జరిగాయి. అన్నాసాహెబ్ మగర్ షెట్కారి వికాస్ ప్యానెల్‌కు బిజెపి మద్దతునివ్వడంతో 13స్థానాలు గెలిచింది. ఎన్సిపికి ఈ స్థానిక పార్టీకి గట్టిపోటీ ఎదురయింది. బారామతి ఎపిఎంసిలో ఎన్సిపి అభ్యర్థులు అన్నిస్థానాలనుగెల్చుకున్నారు. బారామతి ఎమ్మెల్యే అజిత్‌పవార్ మాట్లాడుతూ రైతులు, వ్యవసాయ సొసైటీలు మంచి తీర్పును ఇచ్చారన్నారు. బారామతిలో ప్రతిసారి 80 నుంచి 85శాతం ఓట్లుసాధించామని, కొత్తగ ఎన్నికైన అభ్యర్థులు మార్కెట్ల వృద్ధికి కృషిచేస్తారని హామీ ఇచ్చారు. శరద్‌పవార్ మార్గదర్శకత్వంలో బారామతిలో పటిష్టంగా కృషిచేస్తున్నామని ఆశోక ఎపిఎంసిలో కూడా 18స్థానాలు గెలిచామని, విదర్భ ప్రాంతంలో ఎన్సిపి 11 స్థానాలు గెలిస్తే బిజెపి మద్దతున్న ప్యానెల్‌కు ఐదుసీట్లు లభించాయి. థాకరే వర్గానికి రెండుసీట్లు లభించాయి. వంచిత్ అఘాడి ప్యానెల్‌కు ఒక్కస్థానం కూడా రాలేదు.



గోండియా ఎపిఎంసిలో సిట్టింగ్ ఎమ్మెల్యే వినోద్ అగర్వాల్ ప్యానెల్ విజయఢంకా మోగించినా టిరోరాలో బిజెపి అభ్యర్థులు 18 స్థానాల్లో పదింట గెలిచారు. అర్జుని మొర్గాంవ్‌లో బిజెపి మద్దతున్న షెట్కారి వికాస్ ప్యానెల్, మహావికాస్ అఘాడి మద్దతున్న కృషి వికాస్ పరివర్తన్ ప్యానెల్ తొమ్మిదేసిట్ల చొప్పున గెలిచాయి. అమగావ్‌లో బిజెపి ఎన్సిపికూటమిలో ఎన్సిపి ప్యానెల్ 14స్థానాలు గెలిచింది. గోండియాస్థానంలో ఎమ్మెల్యే అగర్వాల్, కాంగ్రెస్‌నేత అశోక్‌గుప్తా ప్యానెల్ 18 స్థానాల్లో 14 సీట్లు దక్కించుకోగలిగాయి.

## పాకిస్థాన్‌లో గత నెలలో 48కి పెరిగిన టెర్రరిస్ట్ దాడులు

**ఇస్లామాబాద్, మే 3:** పాకిస్తాన్‌లో తీవ్రవాద దాడులు ఏప్రిల్ నెలలో పెరిగాయి. గత నెలలో మొత్తం 48 ఉగ్రదాడి ఘటనలు జరగగా 68 మంది మృతి చెందగా, 55 మంది గాయపడినట్లుగా తాజా నివేదిక ఒకటి వెల్లడించింది. పాకిస్తాన్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ విడుదల చేసిన తన నివేదికలో మార్చిలో 39 మిలిటెంట్ దాడులు నమోదు కాగా ఈ ఘటనల్లో 58 మంది మృతి చెందారని, 73 మంది గాయపడినట్లు తెలిపింది. గత నెలలో ఉగ్రవాద దాడుల్లో 23 శాతం పెరుగుదల, మరణాలు 17 శాతం పెరిగినట్లు వెల్లడించింది. గాయపడ్డ వారి సంఖ్య మాత్రమే 25 శాతం తగ్గిందని ఈ ఇస్లామాబాద్ థింక్ ట్యాంక్ వెల్లడించింది. భద్రతా బలగాల మరణాలు ఏప్రిల్ నెలలో 35 శాతం పెరిగాయి. పాక్ సెక్యూరిటీ సిబ్బంది దాదాపు 41 మంది ఉగ్రవాదులను హతమార్చినట్లు వెల్లడించింది. అలాగే 40 మందిని అరెస్ట్ చేశారని నివేదిక పేర్కొంది. ఉగ్రదాడుల్లో ఖైబర్ పఖ్తుంఖ్వా అత్యంత ప్రభావిత ప్రావిన్స్‌గా మిగిలిందని, ఏప్రిల్‌లో ఇక్కడే 49 శాతం నమోదయినట్లు వెల్లడించింది. కాగా ఈ ఏడాది జనవరి నుండి పాకిస్తాన్‌లో 439 ఉగ్రవాద దాడుల్లో మొత్తం 293 మంది మరణించగా 521 మంది గాయపడ్డారని మిలటరీ మీడియా వింగ్ ఇంటర్ సర్వీసెస్ పబ్లిక్ రిలేషన్ గతవారం తెలిపింది.

# అధ్వాన్న స్థితిలో భారత్ పత్రికాస్వేచ్ఛ




## 180 దేశాల్లో భారత్‌కు 161వ ర్యాంకు

### రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ నివేదిక

**న్యూఢిల్లీ, మే 3:** పత్రికా స్వేచ్ఛపరంగా ప్రపంచంలోని 180 దేశాల్లో భారత్ 161వ స్థానంలో ఉంది. ప్రపంచ పత్రికాస్వేచ్ఛ దినోత్సవం సందర్భంగా విడుదలయిన 2023 పత్రికాస్వేచ్ఛ సూచీని ప్రపంచ ఫోరమ్ విడుదలచేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా భాసిల్లుతున్న భారత్‌లో జర్నలిస్టులపై హింస పెరిగిందని, రాజకీయంగా మీడియాపట్ల వివక్ష కొనసాగుతోందని రాజకీయ నేతలచేతుల్లో మీడియా యాజమాన్యాలు చేరుకోవడం వల్లనే భారత్‌లో పత్రికాస్వేచ్ఛపై ఆంక్షలు ఉన్నట్లు తేలింది. 2014లో ప్రధాని నరేంద్రమోడీ పాలనప్పటినుంచి బిజెపి తన హిందూ జాతీయ వాదహక్కులపైనే పని చేస్తున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్(ఆర్‌ఎస్‌ఎఫ్) నివేదిక విడుదలచేసింది. గడచిన కొన్నేళ్లుగా పత్రికాస్వేచ్ఛలో భారత్ రాంకు పడిపోతోంది. 2019లో 140వ స్థానంలో ఉంటే 2020లో 142, 2021లో కూడా అదే ర్యాంకులో కొనసాగితే 2022లో మాత్రం 150వ ర్యాంకుకు దిగజారింది. భారత్‌కు పొరుగుననే ఉన్న పాకిస్థాన్‌లో మాత్రం పత్రికాస్వేచ్ఛపరంగా కొంత మెరుగైన స్థానంలో ఉంది. 2022లో 157వ ర్యాంకులో ఉంటే 2023లో 150వ ర్యాంకుకు చేరింది. ఆర్‌ఎస్‌ఎఫ్ విశ్లేషణ ప్రకారం సమా చార ప్రసారాన్ని భారత్‌లో ప్రమాద కరమైన ఆంక్షలతో తొక్కి పెడుతున్నట్లు వెల్లడించింది. రాజకీయ నాయకులతో సన్నిహిత సంబంధాలున్న వాణిజ్యవేత్తలచేతుల్లోకి మీడియా సంస్థలు వెళ్లడం వల్లనే ఈ విధానం కొనసాగుతోందని, ప్రధాన మీడియా స్రవంతి మొత్తం ఇపుడు సంపన్న వ్యాపార వేత్తలచేతుల్లోకి వెళ్లినట్లు అందులోనూ వారంతా ప్రధాని నరేంద్రమోడీకి సన్నిహితంగా ఉంటున్నవారి చేతుల్లోకి వెళ్లాయని ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. పెరుగుతున్న ఆంక్షల కారణంగా అనేక మంది జర్నలిస్టులు తమపై వస్తున్న ఒత్తిళ్లకు లొంగిపనిచేయాల్సి వస్తోందని వారంతటవారే సెన్సార్ చేసుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడినట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది. దీనికితోడు కేంద్ర ప్రభుత్వం ఏడాదికి 130 కోట్లరూపాయలు ప్రింట్, ఆన్‌లైన్ మీడియాకోసం వ్యాపాం ప్రకటనలు జారీచేస్తోందని, ఇటీవలి కాలంలో గోడీ మీడియా కూడా పెరిగిందని ఆర్‌ఎస్‌ఎఫ్ వెల్లడించింది.మీడియా ఔట్‌లెట్లు టైమ్స్‌నౌ, రిపబ్లిక్ టివి వంటివి ఇపుడు బిజెపి సానుకూల సంస్థలుగా మారినట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వివరించింది. ఇపుడు దేశంలోనే కాదు ప్రపంచ దేశాల్లో జర్నలిస్టులు భౌతిక దాడులకు ఎక్కువ గురవుతున్నారని పోలీస్ హింసకూడా వీరిపై పెరిగిందని అలాగే రాజకీయ కార్యకర్తలు కూడా విరుచుకుపడుతున్నట్లు రిపోర్టర్స్ వితౌట్ బోర్డర్స్ వెల్లడించింది. వీటికి తోడు క్రిమినల్ గ్యాంగులు, అవినీతి స్థానిక అధికారులు, హిందూత్వ మద్దతుదారులునుంచి కూడా భౌతిక హింస పెరుగుతోందని వీటన్నింటికంటే ఇపుడు వేతనాల కోత ఆంక్షలు కూడాపెరిగినట్లు వెల్లడించింది. సోషల్‌మీడియాలో బెదిరింపులు, హత్యలు చేస్తామన్న హెచ్చరికలు పెరుగుతున్నట్లు గుర్తించింది. మహిళా జర్నలిస్టులను టార్గెట్‌చేస్తూ వారి వ్యక్తిగత డేటా మొత్తం ఆన్‌లైన్‌లో ఉంచుతూ అదనపు ఒత్తిడి, హింసకు గురిచేస్తున్నారని వివరించారు. కాశ్మీర్‌లో ఇప్పటికీ విలేకరులపరిస్థితి అధ్వాన్నంగా ఉందని పోలీస్, పారామిలిటరీ అధికారులే వీరిని ఎక్కువ హింసిస్తున్నట్లు ఆర్‌ఎస్‌ఎఫ్ వివరించింది. ప్రత్యేకచట్టాలమాటున ఏళ్లతరబడి వీరిని డిటెన్షన్ సెంటర్లకు బదలీచేస్తున్నట్లు తెలిపారు.

ప్రపంచంలోని 31 దేశాల్లో తీవ్రస్థాయి ప్రమాదంలో పత్రికాస్వేచ్ఛ ఉన్నదని, 42 దేశాల్లో కష్టమైన పరిస్థితులు, 55 దేశాల్లో సమస్యాత్మక పరిస్థితుల్లో పని చేయాల్సి వస్తున్నట్లు వెల్లడించింది. మరో 52 దేశాల్లో పత్రికాస్వేచ్ఛ సంతృప్తికరమైన స్థాయిలో ఉందని వివరించింది. మొత్తంగా చూస్తే ప్రతి పదిదేశాల్లో ఏడింట పత్రికాస్వేచ్ఛ అధ్వాన్నంగా ఉందని, ప్రతి పదిదేశాల్లో మూడు చోట్ల మాత్రమే సంతృప్తికరంగా ఉందని వెల్లడించింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 3715, మృతులు 15

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,56,716

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మే3:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 3718 కేసులు నమోదయ్యాయి. మృతి 15 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,56,716కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,84,955మంది కోలుకోగా 40,177 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,584చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.72 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,66,207కి చేరగా,80,14,341 మంది వరకు కోలుకున్నారు.1,48,515మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,96,951కి చేరింది. అందులో 68,16,094మంది కోలుకున్నారు.


## బకింగ్‌హామ్ ప్యాలెస్ వద్ద తూటాల కలకలం

**లండన్, మే 3:** లండన్‌లోని బకింగ్‌హామ్ ప్యాలెస్‌లో ఓ దుండగుడు కలకలం సృష్టించాడు. ప్యాలెస్‌లోకి తూటాలను విసిరాడు. బ్రిటన్ రాజు చార్లెస్-3 పట్టాభిషేకానికి నాలుగు రోజుల ముందు ఈ ఘటన చోటు చేసుకోవడంతో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు. ప్యాలెస్ సమీపంలోని రహదారులను కొద్దిసేపు మూసివేశారు. ప్యాలెస్ చుట్టుపక్కల గస్తీ పెంచారు. ఈ ఘటనలో ఉగ్రకోణం లేదని పోలీసులు స్పష్టం చేశారు. ప్యాలెస్‌లో నిందితుడు కాల్పులు జరపలేదని, అధికారులు, ప్రజలు ఎవరికీ గాయాలు కాలేదన్నారు. అతడి వద్ద అనుమానాస్పదంగా ఒక బ్యాగ్, కత్తి ఉన్నట్లు వెల్లడించారు. అయితే ఘటనా సమయంలో రాజు ఛార్లెస్, ఆయన భార్య కెమిల్లా ప్యాలెస్‌లో లేరని చెప్పారు. ఘటన జరిగిన వెంటనే పోలీసులు అప్రమత్తమై నిందితుడిని త్వరగా పట్టుకున్నారని, అతడు ప్రస్తుతం పోలీసుల అదుపులో ఉన్నట్లు మెట్రో పోలీస్ చీఫ్ సూపరింటెండెంట్ జోసెఫ్ మెక్‌డొనాల్డ్ తెలిపారు. బ్రిటన్ రాజుగా ఛార్లెస్-3 పట్టాభిషేక్ లండన్‌లోని వెస్ట్‌మినిస్టర్‌లో మే 6వ తేదీన జరగనున్న విషయం విదితమే. ఈ వేడుకులకు పలు దేశాల అధినేతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు హాజరవనున్నారు. పట్టాభిషేక వేడుకల్లో భాగంగా మే 7న విండ్సర్ కళాశాలలో సంగీత కచేరీ జరగనుంది. ప్రపంచవ్యాప్తంగా ప్రముఖ సంగీత కళాకారులు ఈ కచేరీలో పాల్గొంటారు. రాజు ఊరేగింపు ప్యాలెస్ మైదానంలో ప్రారంభమై లండన్ వీధుల్లో అబే వైపు కొనసాగుతుందని మెట్ పోలీసులు తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ వేడుకలు మే 8న ముగుస్తాయి.



## వ్లాదిమిర్ పుతిన్ హత్యకు ఉక్రెయిన్ కుట్ర

### రెండుడ్రోన్లను కూల్చివేసామని రష్యా భద్రతా బలగాలు వెల్లడి



**మాస్కో, మే 3:** తమ దేశ అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌ను హత్యచేసేందుకు ఉక్రెయిన్‌కుట్రలుచేసిందని రష్యా ఆరోపించింది. ఉక్రెయిన్ ప్రయోగించిన రెండు డ్రోన్లను తమ సైనిక దళాలు మట్టుబెట్టాయని రష్యా సైనికాధికారులు తెలిపారు. అయితే ఇందుకు సంబంధించిన ప్రతీకార చర్యలు తీసుకునే హక్కు తమకు ఉందని క్రెమ్లిన్ ప్రకటించింది. ఇది ఒక వ్యూహాత్మకమైన ఉగ్రవాద చర్య అని రష్యాసమాఖ్య అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌కు ప్రాణహాని తలపెట్టేందుకే ఈ డ్రోన్లను విడుదచలేసినట్లు వెల్లడించారు. రెండు మానవరహిత వాహికలు క్రెమ్లిన్ లక్ష్యంగా దూసుకువచ్చాయని అయితే సైనికదళాలు అప్రమత్తం కావడంతో వాటిని కూల్చివేసినట్లు తెలిపారు. క్రెమ్లిన్ భవనానికిగాని అటు పుతిన్‌కు కానీ ఎలాంటి నష్టం జరగలేదని సైనిక అధికారులు చెప్పారు. రష్యా ఇందన, రవాణా మిలిటరీ స్థావరాలను డ్రోన్ల దాడులతో హడలెత్తిస్తున్నాయి. మాస్కో ఉక్రెయిన్‌పై దాడులుప్రారంభించినప్పటినుంచి ఉక్రెయిన్‌కూడా తగ్గకుండా ప్రతిదాడులకు దిగుతూనే ఉంది. అయితే ఈ దాడులకు తామే బాధ్యులమని క్యీవ్ ఇప్పటికీ ప్రకటించలేదు. రష్యా తమపై జరుపుతున్న యుద్ధాన్నిప్రతిఘటించడంలో భాగంగానేప్రతిదాడులు జరుగుతాయని ఆమె తెలిపారు.



## తండ్రి తుపాకీ దొంగిలించి తోటి విద్యార్థులను చంపిన బాలుడు!

**బెల్‌గ్రాడ్, మే 3:** ఏడో తరగతి చదువుతోన్న ఓ బాలుడు తుపాకీతో కలకలం సృష్టించాడు. ఇష్టారీతిగా కాల్పులు జరపడంతో తొమ్మిది మంది ప్రాణాలు కోల్పోయారు. సెర్బియా రాజధాని బెల్‌గ్రాడ్‌కు సమీపంలోని ఒక ప్రాథమిక పాఠశాలలో ఈ ఘటన చోటుచేసుకుంది. బుధవారం ఉదయం ఈ కాల్పులు జరిగినట్లు అక్కడి ప్రభుత్వం వెల్లడించింది. ప్రాథమికంగా అందిన సమాచారం మేరకు ఆ విద్యార్థి వయసు 12,13 ఏళ్లు ఉంటుందని అధికారులు తెలిపారు. ఆ బాలుడు ఏడో తరగతి చదువుతున్నాడు. హిస్టరీ క్లాస్ జరుగుతున్నప్పుడు ఆకస్మాత్తుగా విద్యార్థులపై కాల్పులు జరిపాడు. వాటిని ఆపేందుకు వచ్చిన సెక్యూరిటీ గార్డును షూట్ చేశాడు. దాంతో గార్డుతో సహా 9 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లోఎనిమిది మంది విద్యార్థులు ఉన్నారు. ఒక టీచర్, పలువురు విద్యార్థులు గాయలపాలయ్యారు. మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే పాఠశాలకు చేరుకున్నారు. వారు వచ్చేసరికి బాలుడు తుపాకీతోసహా మైదానంలో నిలుచుని ఉన్నాడు. వెంటనే అతడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనతో విద్యార్థులంతా వణికిపోయారు. నిందితుడి క్లాస్‌మేట్ ఒకరు మాట్లాడుతూ అతడు చాలా నెమ్మదస్తుడు. ఎవరితోనూ ఎక్కువగా కలవడు. కానీ మంచిమార్కులు తెచ్చుకుంటాడు అని చెప్పారు. ఈ ఘటన జరిగిన పాఠశాల వ్రాచర్ ప్రాంతంలో ఉంది. అదొక సంపన్న ప్రాంతం. అక్కడ దౌత్యకార్యాలయాలు, మ్యూజియాలు ఉన్నాయి.ఈ కాల్పులతో చుట్టుపక్కల పాఠశాలను కూడా మూసివేశారు.

# ప్రపంచదేశాల్లో 68.73 కోట్లకు పెరిగిన కేసులు

## 68.67 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మే 3:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతూ పోతున్నాయి. కరోనావేరియంట్లు, ఒమిక్రాన్ ఉపవేరియంట్లతో చిన్నదేశాల్లో వైరస్ ఉధృతిపట్ల మరింత కలవరం వ్యక్తం అవుతోంది. వీటికితోడు ఇన్‌ఫ్లుయేంజా కేసులు మరింతపెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి 68.73 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 68.67 లక్షలమందిచనిపోయారు. మరో 39,382 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 65.98 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.88 కోట్లమందికికరోనాసోకి 20.53 లక్షల మంది చనిపోయారు.

మరో 6403 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.47 కోట్లకుపైగా నమోదుకాగా మరో 21.01 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.62 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.29 లక్షల మంది చనిపోయారు. మరో 6534 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.20 కోట్లకుపైగా ఉంటే మరో 26.07 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.66 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.44 లక్షలమందిచనిపోయారు. మరో 15,667 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 20.05 కోట్లకుపైగా ఉంటే మరో 1.45 కోట్లమంది ఇప్పటికీ ఆసుప్రతుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.86 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.54 లక్షలమందిచనిపోయారు. మరో 10,141 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 7,95,710 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనాసోకినవారుంటే వారిలో ఇప్పటివరకూ 2,58,730 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,76,019 మంది పరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాలపరంగా చూస్తే 1.42 కోట్లమందికిపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 27,279 మంది చనిపోయారు.

రికవరీలు 1.40 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,35,186 మందిపరిస్థితి మరింత సీరియస్‌గా ఉన్నట్లు ఆదేశాలనుంచి వెలువడిన హెల్త్‌బులిటెన్లు స్పష్టంచేస్తున్నాయి.

## రాజోనా మరణశిక్షను తగ్గించలేం: సుప్రీం

**న్యూఢిల్లీ, మే 3:** పంజాబ్ మాజీ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్ హత్య కేసులో మరణ శిక్ష పడిన బల్వంత్ సింగ్ రాజోనాకు సుప్రీంకోర్టులో ఊరట లభించలేదు. అతడి మరణశిక్షను జీవిత ఖైదుగా మార్చేందుకు సర్వోన్నత న్యాయస్థానం నిరాకరించింది. రాజోనా క్షమాభిక్ష పిటిషన్‌పై సంబంధిత అధికారులు నిర్ణయం తీసుకుంటారని సుప్రీంకోర్టు త్రిసభ్య ధర్మాసనం స్పష్టం చేసింది. అతడి పిటిషన్‌పై తగిన సమయంలో నిర్ణయం తీసుకోవాలని కేంద్ర హోంశాఖను ఆదేశించింది. సిక్కులకు ప్రత్యేక రాష్ట్రాన్ని కోరుతూ జరుగుతున్న ఆందోళనల్లో భాగంగా 1995లో చండీగఢ్ సచివాలయం ముందు జరిగిన పేలుడులో అప్పటి పంజాబ్ ముఖ్యమంత్రి బియాంత్ సింగ్‌తో పాటు మరో 16 మంది మరణించారు. ఈ పేలుడులో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న బల్వంత్ సింగ్ రాజోనా ప్రమేయం ఉన్నట్లు రుజువు కావడంతో 2007లో అతడికి ప్రత్యేక న్యాయస్థానం మరణశిక్ష విధించింది. గత 26యేళ్లుగా రాజోనా జైలు శిక్షను అనుభవిస్తున్నాడు. తనకు క్షమాభిక్ష ప్రసాదించాలని కోరుతూ 2012లో రాజోనా కేంద్రాన్ని ఆశ్రయించాడు. అప్పటి నుంచి అతడి పిటిషన్ పెండింగ్‌లోనే ఉంది. ఈ క్రమంలోనే తన మరణ శిక్షను జీవితఖైదుకు తగ్గించాలని కోరుతూ 2020లో రాజోనా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై విచారణ జరుపుతున్న న్యాయస్థానం, పలు మార్లు కేంద్రానికి సూచనలు చేసింది. తాజాగా మరోసారి విచారణ జరిపిన త్రిసభ్య ధర్మాసనం, శిక్షను తగ్గించబోమని తేల్చిచెప్పింది.

## వాప్‌కాస్ మాజీ సిఎండి ఇంట్లో రూ.38 కోట్లు సీజ్ - తండ్రీ, కొడుకు అరెస్ట్


**న్యూఢిల్లీ, మే 3:** కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వశాఖ నియంత్రణలో పనిచేసే ప్రభుత్వరంగ సంస్థ వాటర్ అండ్ పవర్ కన్సల్టెన్సీ సర్వీసెస్ ఇండియా లిమిటెడ్ మాజీ సిఎండి రాజిందర్‌కుమార్ గుప్తా



ఇంట్లో భారీగా నోట్ల కట్టలు బయటపడటం కలకలం రేపుతోంది. ఆయనకు చెందిన నివాసాల్లో సిబిఐ ఏకకాలంలో జరిపిన తనిఖీల్లో ఇప్పటివరకు మొత్తంగా రూ.38 కోట్లకు పైగా నగదు పట్టుబడింది. ఆదాయ మార్గాల కన్నా ఎక్కువగా ఆస్తులు ఉన్నట్లు గుర్తించి గుప్తాపై ఇటీవల కేసులు నమోదు చేసినట్లు అధికారులు నిన్న ప్రకటించిన విషయం తెలిసిందే. ఆదాయానికి మించిన ఆస్తులను కూడబెట్టిన కేసులో గుప్తాతో పాటు ఆయన తనయుడు గౌరవ్ సింఘాల్‌ను సిబిఐ అధికారులు తమ కస్టడీలోకి తీసుకున్నారు. 2011 ఏప్రిల్ నుంచి 2019 మార్చి 31 వరకు వాప్‌కాస్ సంస్థలో గుప్తా పదవీకాలంలో ఉన్న సమయంలో భారీగా అక్రమార్జనకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో రాజిందర్ కుమార్ గుప్తాతో పాటు ఆయన భార్య రీమా సింఘాల్, తనయుడు గౌరవ్ సింఘాల్, కోడలు కోమల్ సింఘాల్‌లపై ఎఫ్ఐఆర్ నమోదు చేసిన సిబిఐ అధికారులు ఢిల్లీ, గురుగ్రామ్, చండీగఢ్, సోనీపట్, ఘజియాబాద్‌తో పాటు దేశవ్యాప్తంగా 19 చోట్ల సోదాలు జరిపారు. ఈ సోదాల్లో రూ.20 కోట్ల నగదు స్వాధీనంచేసుకోగా మరో రూ.18 కోట్లకు పైగా డబ్బును సీజ్ చేసినట్లు సిబిఐ అధికార ప్రతినిధి వెల్లడించారు. భారీగా నగదుతో పాటు నగలు, విలువైన ఆభరణాలు, ఆస్తులకు సంబంధించిన పలు దస్త్రాలను సైతం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. గుప్తా పదవీ విరమణ చేసిన తర్వాత ఢిల్లీలో ఓ ప్రైవేటు కన్సల్టెన్సీ వ్యాపారాన్ని ప్రారంభించినట్లు కూడా ఆరోపణలు ఉన్నాయి. స్థిరాస్తుల్లో పలు ఫ్లాట్లు, కమర్షియల్ ప్రాపర్టీస్‌తో పాటు ఢిల్లీ, గురుగ్రామ్, పంచకుల, సోనిపట్, చండీగఢ్‌లలో ఫామ్‌హౌస్‌లు కూడా ఉన్నట్లు ఆరోపణలు ఉన్నాయని అధికారి వెల్లడించారు.

## పాకిస్థాన్‌లో చుక్కల్ని అంటిన ద్రవ్యోల్బణం

**ఇస్లామాబాద్, మే 3:** ఆసియాలో అత్యంత వేగంగా ద్రవ్యోల్బణం పెరుగుతున్న దేశంగా ఏప్రిల్‌లో పాకిస్థాన్ నిలిచింది. గతంలో ఈ రికార్డు శ్రీలంక పేరిట ఉండేది. పాక్‌లో రిటైల్ ధరలు గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 36.4 శాతం పెరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. 1964 తర్వాత ద్రవ్యోల్బణం ఈ స్థాయిలోకి చేరడం ఇదే తొలిసారి. ఒక సర్వే ప్రకారం ఏప్రిల్‌లో శ్రీలంక ద్రవ్యోల్బణం 35.3 శాతానికి తగ్గడంతో అక్కడి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటోందనే సంకేతాలు వచ్చాయి. మరోసారి పాకిస్థాన్ కరెన్సీ పతనం కూడా ఆ దేశ కష్టాలను మరింత ఎగదోస్తోంది. 2023లో పాక్ రూపాయి డాలర్‌తో పోలిస్తే 20శాతం పతనమైంది. ప్రపంచంలోనే అత్యంత బలహీనమైన కరెన్సీల్లో ఒకటిగా నిలిచింది. గత నెలలో పాక్ రూపాయి జీవిత కాల కనిష్టానికి చేరింది. రవాణా ధరలు 56.8 శాతం పెరిగాయి. ఇక ఆహార ద్రవ్యోల్బణం కూడా గతేడాది ఏప్రిల్‌తో పోలిస్తే 48.1శాతం పెరిగింది. దుస్తులు, పాదరక్షల ధరలు 21.6 శాతం, హౌసింగ్, నీరు, విద్యుత్తుకు సంబంధించి ధరలు 16.9 పెరిగాయి. ఐఎంఎఫ్ నుంచి 6.5 బిలియన్ డాలర్ల రుణ కార్యక్రమాన్ని పునరుద్ధరించడానికి పాక్ ఆపసోపాలు పడుతోంది. తాజాగా ఆ సంస్థ మెప్పుకోసం దేశీయంగా పూర్తిస్థాయిలో పన్నులు పెంచాల్సి ఉంది. అప్పుడు ద్రవ్యోల్బణం మరింత పెరిగే అవకాశం ఉంది. ధరల ఒత్తిడిని తగ్గించుకోవడానికి పాకిస్థాన్ గతనెల వడ్డీరేట్లను 21శాతానికి చేరింది. 1956 తర్వాత ఆ స్థాయిలో వడ్డీరేట్లు ఉండడం ఇదే తొలిసారి. ద్రవ్యోల్బణం, ఆర్థిక సంక్షోభం కారణంగా దేశ ప్రజల జీవితాలు దుర్భరంగా మారాయని కార్మిక నేతలు ఇటీవల మేడు సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. నగరాల్లో ర్యాలీలను కూడా అధికారులు నిషేధించారు. మెరుగైన హక్కుల కోసం పెషావర్‌లో కార్మిక సంఘాలు గళమెత్తాయి. లాహోర్, కరాచీల్లో సెమినార్లు, ర్యాలీలు కొనసాగాయి.



## మా నిరసనను అణచివేయాలని చూశారు: వినేశ్ ఫొగాట్

**న్యూఢిల్లీ, మే 3:** లైంగిక వేధింపుల ఆరోపణలను ఎదుర్కొంటున్న బ్రిజ్‌భూషణ్ సింగ్‌పై చర్యలు తీసుకోవాలంటూ ఢిల్లీలో అగ్రశ్రేణి క్రీడాకారులు నిరసన కొనసాగిస్తూనే ఉన్నారు. ఈ నిరసన దీక్షను ముందుండి నడిపిస్తోన్న స్టార్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్‌పై ఆరోపణలు చేశారు. 'చాలా కాలం పాటు అధికార దుర్వినియోగానికి పాల్పడుతోన్న ఓ శక్తిమంతమైన వ్యక్తికి వ్యతిరేకంగా నిలబడడం అత్యంత కష్టం. నాలుగు నెలల క్రితం మొదటిసారి ఆందోళన చేపట్టడానికి ముందు మే ఓ అధికారిని కలిశాం. మహిళా అథ్లెట్లు శారీరకంగా, మానసికంగా ఎలా వేధింపులకు గురవుతున్నారో మొత్తం వివరించాం. కానీ చర్యలు తీసుకోలేదు. అందుకే మేం ధర్నాకు కూర్చున్నాం. అనంతరం కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్‌తో మాట్లాడిన తర్వాత నిరసనను నిలిపివేశాం. ఆ సమయంలో లైంగిక వేధింపుల గురించి ఆయనకు చెప్పాం. అయితే కమిటీని ఏర్పాటు చేసి, ఈ వ్యవహారాన్ని అణచివేయాలని మంత్రి ప్రయత్నించారు. బ్రిట్‌భూషణ్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదు" అని ఫొగాట్ ఆరోపించారు. మరో రెజ్లర్ బజరంగ్ పునియా మాట్లాడుతూ, ఒలింపిక్స్‌కు సంబంధించి తీసుకొచ్చిన నిబంధనలు నచ్చకే రెజ్లర్లు నిరసన చేస్తున్నారని బ్రిజ్ భూషణ్ అన్నారు. అసలు ఇక్కడ విషయం ఒలింపిక్స్ కాదు, లైంగిక వేధింపులు అని వెల్లడించారు. నిబంధనలు ఏవైనా, ట్రయల్స్ నిర్వహించే క్రీడాకారుల్ని ఎంపిక చేస్తారని పునియా గుర్తుచేశారు. ఈ ఆరోపణలపై ఇదివరకు బ్రిజ్ భూషణ్ స్పందిస్తూ తాను రాజీనామా చేస్తే, వాటిని తాను అంగీకరించినట్లు అవుతుందన్నారు. 90శాతం మంది హరియాణా రెజ్లర్లు తనకు అనుకూలంగా నిలబడ్డారని, జంతర్‌మంతర్ వద్ద ఒక్క కుటుంబమే నిరసన చేస్తోందని వ్యాఖ్యానించారు.

# ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

## - మహేశ్వరరెడ్డి, మధుసూధన్‌రెడ్డిలపై అక్రమ కేసులు తగదు

## - పట్టభద్రుల ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి

**పులివెందుల, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలని, మహేశ్వరరెడ్డి, మధుసూధన్ రెడ్డిలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఉపసంహరించు కోవాలని, నియోజకవర్గ పోలీసు అధికారులు వైకాపాకు తొత్తులుగా పనిచేస్తున్నారని, తెదేపా ప్రభుత్వం అధికారం లోకి వస్తే మళ్లీ న్యాయ విచారణ జరిపించి సంబంధిత అధి కారులపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఈ విషయాన్ని అధికారులు తెలుసుకోవాలని పశ్చిమ రాయలసీమ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి అన్నారు. చక్రయాపేట మండలంలో సంఘటన జరిగితే వేంపల్లె పోలీ సుస్టేషన్‌లో పులివెందుల నియోజకవర్గంలోని ముగ్గురు పోలీ సు సీఐలందరు కలిసి కేసు నమోదు చేయడం చూస్తేనే రాష్ట్రంలో ఏమి జరుగుతోందో అర్థమవుతోందన్నారు. 20గం టల తరువాత ఫిర్యాదుదారు సుబ్బయ్య కేసు పెట్టడంలో అధికార పార్టీ పాత్ర అర్థమవుతోందన్నారు. సంఘటన జరి గిన సమయంలో మహేశ్వరరెడ్డి కానీ, తూగుట్ల మధుసూ ధన్‌రెడ్డి కానీ లేరని, కానీ వారిపై అక్రమ కేసులు బనాయిం చి తెదేపా నాయకులను, కార్యకర్తలను భయపెట్టేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెదేపాలో క్రియాశీల కంగా వ్యవహరించే నాయకులు, కార్యకర్తలు సుమారు 15 వేల మంది ఉన్నారని, వారందరిపై కేసులు పెట్టినా భయ పడేది లేదన్నారు. ఇడుపులపాయ సీఐ, ఎస్సైలు సంఘ టనా స్థలంలోని లేని మహేశ్వరరెడ్డి, మధుసూధన్‌రెడ్డిలపై కేసులు నమోదు చేయడం దారుణం అన్నారు. సంఘటనలో 30మందికి పైగా కేసులు నమోదు చేశారని, వారిని కోర్టుకు హాజరు పరచకుండా 24 గంటలు దాటినా పోలీసు స్టేషన్‌లో నిర్బంధించార న్నారు. విషయం తెలుసు కున్న జిల్లా టీడీపీ ఇన్ ఛార్జి శ్రీనివాసరెడ్డి స్టేషన్ కు వెళ్లి అధికారులతో మా ట్లాడారని, ఆ సమయం లో ఆయన వ్యక్తిగత కార్యదర్శి ఫోన్ ద్వారా ఫోటో తీశాడని డెలిట్ చేసి సెల్‌ఫోన్ కూడా స్వాధీనం చేసుకోవడం దారుణ మైన విషయమన్నారు. ఎస్సై మల్లికార్జునరెడ్డి అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, ఇది తగదన్నారు. ఎక్కడో బెంగళూరులో ఉన్న మహేశ్వరరెడ్డి సంఘటనలో ఉన్నట్లు కేసు నమోదు చేయడం ఏమిటని ప్రశ్నించారు. పులివెందు లకు చెందిన సీనియర్ నాయకులు మధుసూధన్‌రెడ్డి మద్యం షాపు వలన ఇబ్బందులు ఉన్నాయని నిరసన వ్యక్తం చేసి నందునే సంఘటనలో లేని మధుసూధన్‌రెడ్డిపై కేసు నమో దు చేశారన్నారు.

ఈ విషయమై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని అప్పటికీ న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయిస్తా మన్నారు.

ఇప్పటికైనా అధికారులు అక్రమ కేసులు తొలగించి అధికార పార్టీకి తొత్తులుగా పనిచేయకుండా న్యాయంవైపు నిలవాలన్నారు. మహేశ్వర్‌రెడ్డి కానీ, మధుసూధన్‌రెడ్డి కానీ సంఘటనలో ఉన్నట్లు నిరూపిస్తే నా శాసనమండలి సభ్యత్వానికి రాజీనామా చేస్తానని ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి అన్నారు. గండి ఆంజనేయస్వామి వద్ద ఎస్సై మల్లికార్జునరెడ్డి వారిరువురు ఉన్నట్లు ప్రమాణం చేయాలని ఆయన తెలిపారు.

# శాస్త్ర సాంకేతిక రంగాల్లో చైనాతో దీటుగా భారత్

## - సమాజ విలువల్ని కాపాడే పౌరులుగా ఎదగాలి

## - ఎఎన్‌యు గ్రాడ్యుయేషన్ డేలో ఇస్రో అధికారి సుధీర్‌కుమార్



విద్యార్థికి పట్టాను అందిస్తున్న సుధీర్‌కుమార్, వీసి రాజశేఖర్

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,మే3, ప్రభాతవార్త:** ప్రపంచంలో అధిక జనాభా గల దేశంగా ఉన్న చైనాను వెనక్కునెట్టి భారత్ మొదటి స్థానంలో నిలిచిందని దానితో పాటు శాస్త్ర సాంకేతిక రంగాల్లో సైతం చైనాకు ధీటుగా ఉన్నామని బెంగుళూరులోని ఇస్రోకి చెందిన కెపాసిటీ బిల్డింగ్ అండ్ పబ్లిక్ ఔట్‌రీచ్ డైరెక్టర్ ఎన్.సుధీర్‌కుమార్ పేర్కొన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న సుధీర్‌కుమార్, ఏఎన్‌యు వీసి ప్రొఫెసర్ రాజశేఖర్‌తో కలిసి సంయుక్తంగా విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేశారు. తొలుత సుధీర్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఆచార్యులు చెప్పే బోధనలను ఏకాగ్రతతో స్వీకరించి ఉత్తమ ఫలితాలు సాధించడానికి కృషిచేయడం విద్యార్థులబాధ్యత అని గుర్తుచేశారు. వర్సిటీలో నేర్చుకున్న విలువలతో కూడిన విద్యను నిజజీవితంలో సమాజ శ్రేయస్సుకు ఉపయోగించాలని అందుకు నూతన ఆవిష్కరణవైపు దృష్టిసారించాలని పేర్కొన్నారు. దేశంలో 60వాతం యువశక్తి ఉందని యువతే దేశ భవిషత్తు అని పేర్కొన్నారు. సమాజానికి కరోనా విపత్తు ఒక గుణపాఠం నేర్పిందని మానవతా దృక్పదాన్ని అందరికీ అలవాటు చేసిందన్నారు. ప్రతీ విద్యార్థి ఏరంగంలో ఉన్నా మానవతా దృక్పదాన్ని కొనసాగించాలన్నారు. విద్యార్థులకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అందించుటకై కేంద్ర ప్రభుత్వం అత్యధిక నిధులను వెచ్చిస్తోందన్నారు. వాటిని సిఎస్ఐఆర్, డిఎస్‌టి, ఇస్రో, ఎస్ఇఆర్‌బి వంటి పరిశోధన సంస్థల ద్వారా పొందేవీలుంటుందన్నారు. ఇంజనీరింగ్‌లోని అన్ని విభాగాల విద్యార్థులు కలిసి నూతన ఆవిష్కరణపై దృష్టిసారించాలన్నారు. తద్వారా ప్రపంచం నలుమూలల ఉన్న ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. ముఖ్యఅతిధిగా పాల్గొన వీసి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు తమ విద్యాభ్యాస కాలంలో పొందిన జ్ఞానాన్ని ఆత్మ పరిశీలన చేసుకోవాలని సూచించారు. ప్రతీ విద్యార్థి సమాజంలో ఎలాంటి వ్యక్తిత్వాన్ని పెంపొందించుకున్నారో అవగతం చేసుకోవాలన్నారు. విద్య అనేది ప్రతీ మనిషి వ్యక్తిత్వాన్ని వికసింప చేసే ఒక బలమైన శక్తి అన్నారు. విలువలతో కూడిన విద్యాభ్యాసం మనిషిలోని అంతర్లీనమైన దుర్గుణాల నిశింపచేసి ఉత్తమ వ్యక్తులుగా తీర్చిదిద్దుతుందన్నారు. అనంతరం రెక్టార్ ఆచార్య వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సిద్దయ్య, డీన్ ఆచార్య శ్రీనివాసరెడ్డిలు విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# నేటి నుంచి బాలాజీ వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

**ఘట్‌కేసర్, మే 3, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లో గురువారం నుంచి ప్రారంభం కానున్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనాలని ఉత్సవ కమిటీ అధ్యక్షులు ఉదారి వేణుగోపాల్ కోరారు. సాయంత్రం 5 గంటలకు సాముహిక విష్ణుసహస్రనామ పారాయణం, విశ్వక్సేన ఆరాధన, పుణ్యావాచనం, దీక్షాధారణలతో బ్రహ్మోత్ సవాలు ప్రారంభమవుతాయని ఆయన తెలిపారు. ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈనెల 5న ఉదయం 10:30 గంటలకు జరిగే శ్రీఅలమేలుమంగ వెంకటేశ్వరస్వామి కళ్యాణోత్సవానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డితో పాటు పలువురు ప్రముఖులు విచ్చేస్తున్నారని చెప్పారు. ఈనెల 8వ తేదీ వరకు జరుగుతున్న స్వామి బ్రహ్మోత్సవాలలో భక్తులకు అవసరమైన చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం, పారిశుద్య చర్యలు పూర్తి చేసినట్లు తెలిపారు. ఆలయానికి దాతల సహకారంతో రంగులు వేసి, పూలు, విద్యుత్ దీపాలతో అలంకరించినట్లు తెలిపారు. ఆలయ అర్చకులు యడవల్లి వినయ్‌శర్మ ఆధ్వర్యంలో ఉత్సవాల పూజలు జరుగుతాయని, ఈనెల 6, 7 తేదీలలో దేవాలయ ఆవరణలో కబడ్డీ క్రీడాపోటీలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. 7వ తేదీ ఉదయం 7 గంటలకు స్వామి రథోత్సవం, 8న సాముహిక సత్యనారాయణస్వామి వ్రతం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు. స్వామి కళ్యాణోత్సవంలో పాల్గొనే దంపతులు రూ.1,116లు చెల్లించి రశీదు పొందాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో ఆలయ మాజీ చైర్మన్ నిరుడి అశోక్, వార్డుసభ్యులు నిరుడి హరీష్, నాయకులు నిరుడి శ్రీనివాస్, బుర్ర వెంకటేశ్‌గౌడ్, నిరుడి లింగం, మాజీ వార్డుసభ్యులు శివరాజ్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిణిగా ఎ.రమాదేవి నియమితులయ్యారు. ఈమేరకు దేవాదాయశాఖ అదనపు కమీషనర్ జ్యోతి ఆమెను ఈఓగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత పది సంవత్సరాలుగా ఈఓగా విధులు నిర్వహిస్తున్న ఎల్.భాగ్యలక్ష్మిని ఇక్కడి నుంచి బదిలీ చేశారు. ఎదులాబాద్ శ్రీసీతారామచంద్రస్వామి ఈఓగా ఉన్న రమాదేవికి వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం అదనపు బాధ్యతలు అప్పగించారు. కమీషనర్ సూచన మేరకు గ్రామ ప్రజాప్రతినిధులు, నాయకులు దాతల సహకారంతో బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# సిఎం కప్ క్రీడలలో ఆటగాళ్ల విజయం కోసం పోరాటం

**తిరుపతి (క్రీడా), మే 3, ప్రభాతవార్త:** ఏపీ సిఎం కప్ క్రీడలలో క్రీడాకారులు విజయం కోసం పోరాడుతున్నారు. హాకీ మహిళల విభాగంలో పది లీగ్ కం నాకౌట్ మ్యాచులు తలపడ్డాయి. బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో గెలిచిన టీములు నెల్లూరు 2-0, వెస్ట్ గోదావరి పై విజయం సాధించింది. విశాఖపట్నం 3-0 చిత్తూరు పై



విజయం సాధించింది. అనంతపురం 12-0, గుంటూరు పై విజయం సాధించింది. ఈస్ట్ గోదావరి 10-0, కృష్ణ పై విజయం సాధించింది. ఫుడ్ బాల్ పురుషుల విభాగంలో మూడు రోజు దాకా జరిగిన మ్యాచ్‌లు 12 మ్యాచులు జరిగాయి. బుధవారం జరిగిన లీగ్ మ్యాచ్‌లో గెలిచిన టీములు కడప, అనంతపురం 0-0 డ్రాగ ముగిసింది. కర్నూలు నెల్లూరు 1-1 డ్రాగ ముగిసింది. గుంటూరు పై 0-1 వెస్ట్ గోదావరి విజయం సాధించింది. బాక్సింగ్ పురుషుల విభాగం 127 మంది పురుషులు పాల్గొన్నారు. 70 మహిళలు పాల్గొన్నారు. మూడు రోజులు పాటు జరుగుతున్న బాక్సింగ్ పోటీల్లో 13 జిల్లాలు పాల్గొన్నారు. హోరాహోరీగా బాక్సింగ్ పోటీలు జరుగుతున్నాయి. శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ ఇండోర్ స్టేడియం నందు జరుగుతున్నాయి. మొదటిసారిగా తిరుపతిలో జరుగుతుంది. వాలీబాల్ బాలికల విభాగం చిత్తూరు పై విశాఖపట్నం విజయం సాధించింది. కర్నూలు పై వెస్ట్ గోదావరి విజయం సాధించింది. చిత్తూరు పై ప్రకాశం విజయం సాధించింది. నెల్లూరు పై విశాఖపట్నం విజయం సాధించింది. వాలీబాల్ పురుషుల విభాగం కర్నూలుపై ప్రకాశం విజయం సాధించింది. ఏలూరు పై వెస్ట్ గోదావరి విజయం సాధించింది. అనంతపురం పై కడప విజయం సాధించింది. తూర్పు గోదావరి పై శ్రీకాకుళం విజయం సాధించింది. నగరం పై గుంటూరు విజయం సాధించింది. చిత్తూరు పై ప్రకాశం విజయం సాధించింది. నెల్లూరు పై కృష్ణ విజయం సాధించింది. టేబుల్ టెన్నిస్ టీం ఈవెంట్ పురుషుల విభాగంలో విజేతలు మొదటి స్థానం విశాఖపట్నం రెండో స్థానం కృష్ణ, మూడో స్థానం ఈస్ట్ గోదావరి విజేతలుగా నిలిచారు. టేబుల్ టెన్నిస్ టీం ఈవెంట్ మహిళల విభాగంలో విజేతలు మొదటి స్థానం విశాఖపట్నం, రెండవ స్థానం కృష్ణ మూడవ స్థానం చిత్తూరు విజేతలుగా నిలిచారు. ఈ పోటీలు సెట్విన్ సిఈవో మురళీకృష్ణ రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించారు.

# కోడుమూరులో లోకేష్ పాదయాత్రకు బ్రహ్మారథం పట్టిన జనం

## - సైకో పాలనకు చరమ గీతం పాడుదాం

## - జాతీయ టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**కోడుమూరు, మే 3, ప్రభాతవార్త :** రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర కోడుమూరు నియోజకవరగంలో బుధవారం రెండవ రోజు లోకేష్ పాదయాత్ర సాగింది. ఉదయం కోడుమూరు పట్టణం నుంచి మండలంలోని వెంకటగిరి, చిల్లబండ, ఎర్రదొడ్డి, అనుగొండ గ్రామాల మీదుగా పాదయాత్రను సాగించారు. పట్టణ పురవీధుల గుండా సాగిన యువగళం పాదయాత్రకు జనం బ్రహ్మారథం పట్టారు. పట్టణంలోని బుడగజంగాల ప్రజలు, చేనేత కార్మిక సంఘాలు, ఆర్యవైశ్యుల మహిళలు అంతా రోడ్లపైకి వచ్చి యువనేత లోకేష్‌ను కలుసుకున్నారు. పట్టణంలో ఎంతో కాలం నుంచి బుడగజంగాల ప్రజలకు జీవనం సాగిస్తున్నా తమకు కుల దృవీకరణ లేదని వారంతా లోకేష్‌కు మొరపెట్టుకున్నారు. ఈ మేరకు స్పందించిన లోకేష్ వచ్చేది మన ప్రభుత్వమే టీడీపీ పాలనలో బుడగ జంగాల సమస్యను పరిష్కరిస్తామని హామీచ్చారు. అదే విధంగా కోడుమూరు పట్టణ ఎమ్మార్పీఎస్ నాయకులు లోకేష్‌కు ఎస్సీలకు చట్ట బద్దత కల్పించాలని వినతి పత్రం అందజేశారు. అంతే గాక పట్టణంలోని చేనత కార్మికులు కూడా వారి సమస్యలను విన్నవించేందుకు యువనేత దగ్గరకు వచ్చారు. కోడుమూరు మండలంలో దాదాపు 3వేల మంది చేనేత వృత్తిపై జీవనం సాగిస్తున్నా తమకు ఇక్కడ సొసైటీ లేదని గోడు వినిపించారు. ఈ విషయంపై లోకేష్ స్పందించారు. సైకో పాలనలో చేతి వృత్తులకు ఏలాంటి సంక్షేమం చూపడం లేదని విమర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాదయాత్రలో జనంతో మాట్లాడూతూ సైకో పాలనను సాగనంపేందుకు ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. పట్టణంలోని ఆర్యవైశ్యుల మహిళలు రోడ్లపైకి వచ్చి లోకేష్‌కు



హారతి పట్టి స్వాగతం పలికారు. అనంతరం ఆయనకు స్థానిక కోట్ల సర్కిల్ దగ్గర టీడీపీ శ్రేణులు గజమాలతో సత్కరించారు. ఈ సందర్భంగా యువగళం నేత లోకేష్ నాయకత్వం వర్ధిల్లాలని పెద్ద పెట్టున టీడీపీ కార్యకర్తలు నినాదాలు చేశారు. ఇదే సర్కిల్ దగ్గర పట్టణంలోని యువ ముస్లీంలు యువగళం నేతను కలుసుకున్నారు. వారి సమస్యలను యువనేతకు విన్నవించారు. ఆ తరువాత మండలంలోని వెంకటగిరి గ్రామానికి పాదయాత్రను సాగించారు. ఈ యాత్రలో భాగంగా వెంకటగిరిలో వెలసిన శ్రీగిద్దాంజినేయ స్వామి సన్నిధిలో యువగళం నేత భక్తి శ్రద్దలతో పూజలు గావించారు. ఆ తరువాత చిల్లబండ, ఎర్రదొడ్డి, అనుగొండ గ్రామాల వరకు పాదయాత్రను సాగించారు. మండలంలోని ఆయా గ్రామాలలో సాగిన యువగళం పాదయాత్రకు ప్రజలు నీరాజనం పలికారు. మొదటి సారిగా ఈ ప్రాంతానికి వచ్చిన యువగళం నేతను చూసేందుకు ఆయా గ్రామాల ప్రజలు భారీగా తరలి వచ్చారు. లోకేష్‌ని కలిసిన వారంతా తమ గ్రామాలను అభివృద్ధి చేయాలని కోరారు. యువగళం పాదయాత్రలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు కోట్ల సూర్యప్రకాష్‌రెడ్డి, యువనేత కోట్ల రాఘవేంద్రారెడ్డి, ఆలూరు టీడీపీ ఇన్‌చార్జ్ కోట్ల సూజాతమ్మ, టీడీపీ నేతలు బిసి జనార్ధన్‌రెడ్డి, ఆయా గ్రామాల టీడీపీ శ్రేణులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు : కోడుమూరు మండలంలో రెండవ రోజున సాగుతున్న పాదయాత్రలో యువగళం నేతను రాష్ట్ర ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.ఎస్ రాజు బృందం కలిసింది.

ఈ సందర్భంగా వారు రాష్ట్రంలో దళితులపై వైకాపా ప్రభుత్వం దమనకాండను తుదముటించాలని లోకేస్‌కు విన్నవించారు. దళితులను హత్యలు, దౌర్జాన్యాలు, రౌడీయిజం, బెదిరింపులు చేస్తున్నా వీటిపై రాష్ట్రంలో వైకాపా ప్రభుత్వంలో ఎమ్మెల్యేలుగా ఉన్న దళిత శాసన సభ్యులు వీటిపై నోరు మెదపడం లేదని వారు లోకేష్‌తో విన్నవించారు. ఈ మేరకు స్పందించిన యువనేత షాడో ముఖ్యమంత్రి పాలనను సాగనంపేందుకు దళిత ప్రజలంతా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

# న్యాయవాదిపై పోలీసుల దాడి విధులు బహిష్కరించిన న్యాయవాదులు

**కడప లీగల్, మే 3, ప్రభాతవార్త:** కడప పట్టణంలోని ఐటీఐ సర్కిల్ వద్ద మంగళవారం సాయంత్రం 4 గంటల సమయంలో కడప న్యాయవాదుల సంఘం ఎగ్జిక్యూటీవ్ మెంబర్, సీనియర్ న్యాయవాది సుబ్రమణ్యంపై తాలూకా ఎస్సై రామకృష్ణ మరో ఎస్సై తాహిర్ హుసేన్‌లు అమానుషంగా ఈడ్చుకెళ్లి అతన్ని కొట్టడం అమానుషమని కడప న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు జీవీ రాఘవరెడ్డి, ప్రధాన కార్యదర్శి జాన్ కెనెడీలు తీవ్రంగా ఖండిస్తూ తీర్మానం చేశారు. న్యాయవాది అని చెప్పినా కూడా పోలీసులు అమానుషంగా తోసుకుంటూ వెళ్లి లగేజీ ఆటోలో లాక్కెళ్లి వేయడం అమానుషం అని ఇందుకు నిరసనగా బుధవారం జిల్లా వ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయస్థానాల్లో విధులు నిర్వహిస్తున్న న్యాయవాదులు విధులకు బహిష్కరించాలని తీర్మానించడంతో బుధవారం న్యాయవాదులు విధులకు బహిష్కరించారు. న్యాయపరిరక్షణలో న్యాయవాదులు కీలక పాత్ర అని తెలిసినప్పటికీ న్యాయాన్ని రక్షించాల్సిన పోలీసులే న్యాయవాదిపై దాడి చేయడం దుర్మార్గమని పలువురు న్యాయవాదులు పేర్కొన్నారు. సామాన్య ప్రజలతో సమానంగా గౌరవ మర్యాదలు కోరే న్యాయవాదులపై ఈ విధంగా ప్రవర్తించడం పోలీసు అధికారులకు సమంజసమేనా అని వారు ప్రశ్నించారు. అలాగే పోలీసు స్టేషన్‌కు గతంలో వెళ్లిన న్యాయవాదులపై కొందరు పోలీసు అధికారుల ప్రవర్తన సరిగా లేదన్నారు. న్యాయవాది అని తెలిసినా కూడా కనీస గౌరవం పోలీసులు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీనియర్ న్యాయవాది సుబ్రమణ్యంపై అమానుషంగా ప్రవర్థించిన ఎస్సైలను తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఎలాంటి నిరసనలకైనా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. న్యాయవాదులపై అసభ్యకర పదజాలంతో దూషించి కూడా బైండోవర్ కేసులు పెట్టడం హిస్టరీ చార్ట్ తెరుస్తామని వేధించడం పోలీసు అధికారులకు పద్ధతి కాదని వారు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. న్యాయవాదిపై దాడి చేసిన పోలీసు అధికారులపై తక్షణం చర్యలు తీసుకోవాలని జిల్లా కోర్టులోని ప్రధాన న్యాయమూర్తికి, తదితర న్యాయమూర్తులకు వారు వినతిపత్రం సమర్పించారు.

సీనియర్ న్యాయవాది మృతి

కడప న్యాయవాదుల సంఘం సభ్యుడిగా ఉన్న ప్రభాకర్ మంగళవారం సాయంత్రం అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన సంతాప సూచికంగా బుధవారం న్యాయవాదులంతా విదులు బహిష్కరించి సంతాపం నిర్వహించారు. సీనియర్ న్యాయవాది మృతి న్యాయవాదుల్లో తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

# ఆయేషా మీరా కేసులో మరోసారి విచారణ చేసిన సిబిఐ

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఫార్మసీ విద్యార్దినిపై అత్యాచారణ, అనంతరం హత్యా ఘటనపై సీబీఐ సుదీర ఘ విరామం తరువాత విచారణ ప్రారంభించింది. అయేషా మీరా 2007 డిసెంబర్‌లో ఇప్పటి ఎన్టీఆర్ జిల్లా దుర్గా హాస్టల్‌లో ఆశ్రయం ఉంటూ పట్టణంలోని నిమ్రా ఫార మ్రసీ కళాశాలలో బిఫార్మసీ చదువుతుంది. డిసెంబరు ఆఖరి వారం చివరిలో క్రిస్మస్ అనంతరం ఆమె తన బాత్‌రూమ్‌లో కట్టేసి, అత్యాచారం చేసిన స్థితిలో విగతజీవిగా ఉండి మరణించింది. ఈకేసులో అప్పటి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొనేరు రంగారావు మనవడు కొనేరు సతీష్ ప్రమేయంపై అయేషా మీరా అనుమానం వ్యక్తం చేసింది. ఈ కేసులో అనేక మందిని పోలీసు విచారించింది. ఈ నేపథ్యంలో నందిగామ ప్రభుత్వ మహిళా కళాశాలల్లో ప్రవేశించి అక్కడ విద్యార్దులను భయభ్రాంతులకు గురిచేసిన నందిగామ శివారు వార్దులున్న అనాసాగరానికి చెందిన తాఫీ పని. చిల్లర దొంగతనాలు చేసే పిడతల సత్యంబాబును పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసు విచారణ సందర్భంగా పిడతల సత్యంబాబు స్వచ్చంధంగా అయేషా మీరా హత్య కేసుతో సహా నందిగామలో వరలక్ష్మి అనే హాస్టల్ వాచ్ ఉమెన్ హత్యకు. ఈ రెండు సంఘటనలకు ఇప్పుడు మహిళా కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న ఒక యువతి, మరో గృహిణిలపై తాను దాడికి పాల్పడినట్లు అంగీకరించాడని పోలీసుల కథనం. ఇదే అంశంపై సత్యంబాబుపై కేసులు నమోదు చేసి అరెస్ట్ చేసారు. విజయవాడ మహిళాలకు వ్యతిరేకంగా జరిగే నేరాల విచారణ కోర్టు అయేషామీరా కేసులో యావజ్జీవ కారాగార శిక్షణను విధించింది. నందిగామ కోర్టులో పాలిటెకి నకల్ కేసులోను, ఓ గృహిణి కేసులోను బాధితుల వాంగ్మూలం ఆధారం మూడేళ్ళ వరకు జైలుశిక్ష విధించింది. అంతకు ముందు సత్యంబాబుపై జైలు శిక్ష, నందిగామ కోర్టు విధించిన శిక్షను ఏకకాలంలో అనుభవించాలని



ఆదేశించారు. ఈ నేపథ్యంలో అయేషా మీరా కేసులో సత్యంబాబును అనాయ్యం ఇరికించారంటూ ప్రజాసంఘాల ఫిర్యాదు మేరకు హైకోర్టు విచారణ నిర్వహించింది. తగిన సాక్ష్యాధారాలు లేనందున సత్యంబాబు కేసును కొట్టివేసింది. దాంతో ఏడేళ్ళపై రాజమండ్రి జైలు శిక్షను అనుభవించిన సత్యంబాబును జైలు నుంచి విచారించారు. అనంతర పరిణామాలో అయేషామీరా హత్య కేసు సీబీఐకి అప్పగించారు. రెండేళ్ళకుపై సీబీఐ ఈ కేసును విచారిస్తుంది. తాజాగా సీబీఐ ఇబ్రహింపట్టణంలో అయేషా మీరా హత్యకు గురైన హాస్టల్ వార్డెన్ విచారించింది విచారణ అనంతరం కోఠి లోని సిబిఐ కార్యాలయం నుండి వార్డెన్ వెళ్ళిపోయింది.. పిడతల సత్యంబాబును కోర్టు నిర్ధోషిగా తేలచ్చడంతో అసలు నిందితులను తేల్చే పనిలో సిబిఐ దర్యాప్తును వేగం చేసింది. ఇందులో భాగంగా ఆయేషా మీరా హాస్టల్ వార్డెన్‌ను నాలుగు గంటల పాటు విచారణ జరపడం కీలక ప్రాధాన్యతను సంతరించుకుంది.

# జాతీయ ఆరోగ్యమిషన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల గౌరవవేతనం పెంపు


**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** జాతీయ ఆరోగ్య మిషన్ పరిధిలో పనిచేసేవేతనాన్ని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. దాదాపు అయిదేళ్ళ తరువాత వీరి వేతనాలను పెంచారు. ఏఎన్ఎం, ఫార్మసిస్ట్, ల్యాబ్ టెక్నీషియన్, స్టాఫ్ నర్సులకు 42శాతం నుంచి 43శాతం మధ్య వేతనం పెరుగుతుంది. వైద్యులు, కన్సల్టెంట్‌లు, ఎస్ఎన్‌సీయ యూ డేటా మేనేజర్, డిస్ట్రిక్ ప్రోగాం ఆఫీసర్లు, ఆయుష్ మెడికల్ ఆఫీసరులు, అకౌంట్ అసిస్టెంట్‌లు, రిఫ్రిజరేటరు మెకానిక్‌లు, అటెండెంట్ క్లీనర్, డేటా ప్రాసెసింగ్ అసిస్టెంట్, డేటా అసిస్టెంట్, ఇతర కేటగిరిల వారికి 22శాతం నుంచి 23శాతం మధ్య వేతనాలు పెరిగాయి. పెరిగిన వేతనాలు మే నుంచే అమలయ్యే అవకాశముంది. ఈ మేరకు వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి ఎం. తిరుమల కృష్ణబాబు ఉత్తర్వులు జారీ చేసారు. వీరిక వేతనాలు జాతీయ ఆరోగ్యమిషన్ కింద ఇచ్చే నిధుల నుంచే చెల్లిస్తున్నారు. 2018లో వీరికి చివరిసారిఆ వేతనాల పెంపు జరిగింది. ప్రభుత్వం గత ఏడాది వీరి వేతనాల పెంపుకు నిర్ణయం తీసుకుంది. అయితే ఆర్ధికశాఖలో ఇందుకు సంబంధించి కొర్రీలు పెట్టారు. వాటన్నింటిని క్లియర్ చేసి చివరికి ఉద్యోగులు డిమాండ్ మేరకు వారి వేతనాలను చెల్లిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# అవినాష్‌రెడ్డి అరెస్ట్ తథ్యం!

## - జగన్,భారతిలు సిబిఐ విచారణ ఎదుర్కోవాల్సిందే

## - మాజీ ఎమ్మెల్యే గోనె ప్రకాష్‌రావు జోస్యం

**తిరుపతి ప్రెస్‌క్లబ్,మే 3 ప్రభాతవార్త:** దేశంలో ఎంత మంది సిఎంలు మద్దతిచ్చినా, లాబీయిస్టులు ఎందరో లాబీయిస్టులు విజయ్‌కుమార్ స్వామి లాంటివారు లాబీలు చేసినా అవినాష్‌రెడ్డి అరెస్ట్ అనేది తథ్యమని మాజీ ఎమ్మెల్యే, మాజీ ఆర్టీసీ చైర్మన్ గోనె ప్రకాష్‌రావు జోస్యం చెప్పారు. బుధవారం సాయంత్రం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో తమిళనాడు ముఖ్యమంత్రి జయలలిత, బీహార్‌కు చెందిన మాజీ కేంద్ర మంత్రి లల్లూ ప్రసాద్ యాదవ్ లాంటి వారే అవినీతికి పాల్పడి జైలు పాలవడం జరిగింది. అలాంటిది ఒక




ఎంపి అయిన అవినాష్‌రెడ్డి అరెస్టయి జైలుకెళ్లడం పెద్ద విషయం కాదన్నారు. వివేకా హత్యలో పాత్రదారులైన చాలా మందిని సిబిఐ అరెస్ట్ చేసింది. అందులో ఏ-7 గా ఉన్న అవినాష్‌రెడ్డి ఇప్పటికీ అరెస్ట్ కాబడలేదు. ఆయన తండ్రి భాస్కర్‌రెడ్డి అరెస్ట్ చేసే విషయంలో దూకుడు ప్రదర్శించిన సిబిఐ, అవినాష్ విషయంలో ఎందుకు సంయమనం పాటిస్తుందో అర్థం కావడంలేదన్నారు. ఆధారాలన్నీ పక్కాగా ఉన్నా సిబిఐ అరెస్ట్ అతన్ని అరెస్ట్ చేయలేదంటే ఏవో కొన్ని పెద్ద శక్తులు అరెస్ట్ కాకుండా అడ్డుపడుతున్నాయి. కానీ కొన్ని రోజులు ఆలస్యం అయినా సరే అతని అరెస్టును ఏ శక్తీ అడ్డుకోలేదని, అరెస్ట్ అనివార్యమని ఆయన స్పష్టం చేశారు. 2019 మార్చి 15వ తేదీ ఉదయం 4-30 గంటలకే వివేకా మరణించిన విషయం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి, భారతిలకు తెలిసిందన్నారు. అయితే ఏమీ తెలియనట్లు ఆరోజు సాయంత్రం 3 గంలకు పైన పులివెందుల వచ్చాడు. వివేకా ఎలా చంపబడ్డాడో తాను దగ్గరుండి మరీ చూసినట్లు గొడ్డలితో నరికి చంపారని చెప్పారు. ప్రపంచానికి తెలిసింది ఉదయం 7 గంటలకు పైన. కానీ ఈ విషయం 4-30 కే వీరిద్దకీ తెలిసింది. కావున సిబిఐ వీరిద్దరినీ విచారించక మానదన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ముఖ్యమంత్రిపై లేనన్ని కేసులు జగన్‌పై ఉన్నాయని, బెయిల్ రద్దయితే జగన్ జైలుకు వెళ్లడం ఖాయమన్నారు. తమ పాలనలో అవినీతికి చోటుండదని, ఎవరైనా అవినీతికి పాల్పడితే జైలుకు పంపుతామని జగన్, కేసిఆర్‌లు డాంభికాలు పలుకుతున్నా.. ఇక్కడా, అక్కడా జరుగుతున్నదంతా అవినీతి పాలనేనని మండిపడ్డారు. దేశంలోనే సంపన్న ముఖ్యమంత్రులు జగన్, కేసిఆర్‌లని, ఒకరికేమో ఎన్నికల అఫిడవిట్ ప్రకారం 510 కోట్ల ఆస్తులు ఉంటే.. ఇంకో ఆయనేమో బిఆర్ఎస్ తరపున పోటీ చేసే వారందరికీ ఎన్నికల ఖర్చు పెట్టే స్థోమత ఉంది.

# టిడిపి అవినీతిని బయటకు తీస్తాం - ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మే3,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం ప్రభుత్వ హయంలో దారుణాతిదారుణంగా ఆర్థిక అరాచకత్వం చోటు చేసుకుందని ఏపీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో భారీ అవినీతి జరగిందన్నారు. సిట్ దర్యాప్తుతో మరిన్న వాస్తవాలు బయటకు వస్తాయని చెప్పారు. కచ్చితంగా ఆధారాలతో సహా ఈ నేరాలు నిరూపితమవుతాయన్నారు. నేరస్తుల అరెస్ట్‌లు జరుగుతాయన్నారు. సుప్రీం కోర్టులో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి భారీ విజయం దక్కిందనాన్రరు. ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ విధాన పరమైన నిర్ణయాలతో రాష్ట్రానికి నష్టం కలిగిస్తే తప్పేనన్నారు. గతంలో జరిగిన తప్పులను తప్పకుండా సమీక్ష చేయాల్సిందేనన్నారు. రాష్ట్ర సంపదకు నష్టం కలిగించే కుట్రలను బయటకు తీస్తామన్నారు. టీడీపీ హయంలో తప్పుచేయక పోతే వారికి భయం ఎందుకన్నారు. చంద్రబాబు ఈ మధ్య నీతి కబుర్లు మాట్లాడుతున్నారన్నారు. ఆయనంత అవినీతిపరుడు లేడన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలోను చంద్రబాబు హస్తం ఉందని సజ్జల అభియోగించారు. అమరావతి పేరు చెప్పి దోచుకోవాలనుకున్నారన్నారు. అరచేతిలో స్వర్గం చూపించి రైతులను మోసం చేసారన్నారు. తాత్కాలిక నిర్మాణాల్లోను అవినీతికి పాల్పడ్డారన్నారు. టీడీపీ హయంలో దేశంలోనే అతి పెద్ద భూ కుంభకోణం జరిగిందన్నారు. తప్పు చేయకపోతే స్టేకోసం కోర్టులకు ఎందుకు వెళ్తున్నారని ప్రశ్నించారు. టీడీపీ సహా చంద్రబాబు ముఠాకు ఎందుకంత బయమన్నారు. టీడీసీ హయంలో అక్రమాలపై సిట్ ఏర్పాటు జరిగిందన్నారు.

సిట్ దర్యాప్తుపై స్టే తెచు ్చకుంటే అందులో ఏదో మతలబు ఉన్నట్లేనన్నారు. టీడీపీ నేతల్లో ఒక వైపు బయం, మరో వైపు అహంకారం కనిపిసోమ్తుందన్నారు. సిట్ ఏర్పాటు కక్ష సాధింపు కానే కాదన్నారు,. చంద్రబాబు క్షుద్ర రాజకీయాలను జనం గమనిస్తున్నారన్నారు. సీఎం జగన్‌పై ఎన్ని విష ప్రచారాలు సాగించిన జనం నమ్మరన్నారు. ప్రభుత్వానికి లభిస్తున్న ఆదరణ గమనించి చంద్రబాబు అక్కసుతో వ్యవహరిస్తున్నారన్నారు.



# రైతు కుదేలు

## అకాల వర్షంతో కుదేలైన రైతాంగం

పశ్చిమగోదావరి,ఏలూరు వార్త



ముసునూరు మే3 ప్రభాతవార్త: అకాల వర్షం కారణంగా యావత్ రైతాంగం కుదేలైంది. ఎన్నడూ లేని విధంగా వేసవిలో అకాల వర్షం రావటంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు. పంటలు పండించి విక్రయించుకునే సమయానికి అకాల వర్షం రావటంతో అదే రైతుల పాలిట శాపంగా మారింది. కలెక్టర్ ప్రసన్న వెంకట్ ఆదేశాల మేరకు పంట నష్టం జరిగిన గ్రామాలలో అధికారులు నష్టం పై అంచనాలు వేస్తున్నారు. అయితే ఈ నష్టపరిహారం సక్రమంగా అందుతుందా అనే అనుమానాలు కొంతమంది రైతులు వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న, పొగాకు పలు రకాల పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షానికి తడిసిపోకుండా పంటను కాపాడుకునేందుకు రైతులు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి అంది వచ్చే సమయంలో అకాల వర్షం రావటంతో అన్ని రకాల పంటలు తడిసిపోయాయి. పంట నాణ్యత దెబ్బతిని కనీసం పెట్టుబడి ఖర్చులు కూడా రాని దుస్థితి నెలకొందని రైతులు వాపోతున్నారు. మండలంలో 16 గ్రామ పంచాయతీల పరిధిలో మొక్కజొన్న అధిక విస్తీర్ణంలో సాగు చేశారు. సీడ్ మొక్కజొన్న చాలా వరకు పంట పూర్తయినప్పటికీ, కమర్షియల్ మొక్కజొన్న, వరి, అరటి, పొగాకు పంట కూడా తడిసిపోయి పాడైపోతుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. వలసపల్లి గ్రామంలో 200 ఎకరాల్లో సాగు చేసిన మిర్చి పంట తడిసిపోయిందని మిర్చి రైతులు కంట కన్నీరు పెడుతున్నారు. కొర్లగుంట ,బలివే, ఎల్లాపురం, చెక్కపల్లి, అక్కిరెడ్డిగూడెం గ్రామాలలో అరటి పంటను 6వేల ఎకరాల్లో సాగు చేయగా అందులో 1200 ఎకరాలకు పైగా అరటి పంట దెబ్బ తిందని, మరో 800 ఎకరాలు పైగా పాక్షికంగా దెబ్బతుందని రైతులు చెబుతున్నారు. ప్రైవేట్ వ్యాపారస్తులు దగ్గర అదిగో వడ్డీ అప్పులు చేసి పంటలు పండిస్తే మరి కొద్ది రోజుల్లో అరటి గెలలు కోసేవారుమని, ఇంతలోనే అకాల వర్షం రావటంతో తమ పరిస్థితి మూలిగే నక్కపై తాటి పండు పడిన సందంగా తయారైందని రైతులు ఆవేదన చెందుతున్నారు.



# వరి రైతుకు తీరని కష్టం

### - ప్రభుత్వం ఆదుకోవాలి - నాయకులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేయాలి



నరసాపురం ప్రభాతవార్త : నరసాపురం నియోజకవర్గంలో పలు గ్రామాల్లో వరి క్షేత్రాల్లో జనసేన నాయకులు బొమ్మిడి నాయకర్ పర్యటించారు . రైతులతో మాట్లాడారు .పలుచోట్ల తడిచిన ధాన్యాన్ని కుళ్ళిన వరి కొంకులను పనల మీద ఉన్న ధాన్యాన్ని ఆయన చూశారు. రైతులు పలువురు ఆయనకు వరి వర్షం వల్ల నష్టపోయిన విధానం తెలిపారు ప్రభుత్వం ధాన్యం కొనడం పెట్టిన అనేకాక్షలు తట్టుకొని సాగు చేయడం చాలా కష్టమన్నారు. వరి మిల్లుకు చేరేవరకు నమ్మకమే ఉండడం లేదన్నారు ధాన్యం అమ్ముకోవడానికి ఎన్ని కష్టాలు పడితే ఇక ఎవరు మాత్రం సాగు చేస్తారని ప్రశ్నించారు నాయకర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రతినిధులు నేతలు క్షేత్రస్థాయిలో చూడాలన్నారు ధాన్యం కొనడం తప్పదని అందులో అనవసర జాప్యం జరుగుతుందన్నారు ఈ పర్యటనలో జనసేన నాయకులు ఆ కన్నా చంద్రశేఖర్ రావూరి సురేష్ పోలిశెట్టి గణేశ్వరరావు ఎడ్లపల్లి మహేష్ పోలిశెట్టి వెంకట్ తదితరులు పాల్గొన్నారు



# మిల్లర్ల వద్దకు రైతులు వెళ్లాల్సిన పనిలేదు

# ప్రతీ వడ్ల గింజను ప్రభుత్వం కొంటుంది

### - మినీ మిల్లింగ్ ద్వారా నూక శాతం పడతాం
### ప్రభుత్వం తీసుకున్న విధానం వల్ల రైతుకు 9000 లాభం





ప్రభాత వార్త తణుకు : రైతుల నుండి ధాన్యాన్ని నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది, ప్రభుత్వం మిల్లుల వద్ద ధాన్యం ఆడిస్తుందని ,రైతులు మిల్లర్ల వద్దకు ఎట్టి పరిస్థితుల్లో వెళ్లా ల్సిన అవసరం లేదని రాష్ట్ర పౌరసర ఫరాలు, వినియోగ దారుల వ్యవహారాల శాఖ మంత్రి డా.కారుమూరి వెంకట నాగేశ్వరరావు అన్నారు... బుధవారం తణుకు మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఉమ్మడి తూర్పుగోదావరి , పశ్చిమ గోదావరి జిల్లా అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, రైతులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి డా. కారుమూరి వెంకట నాగేశ్వరరావు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు విషయంలో రైతులకు రైస్ మిల్లర్లకు సంబంధం లేదనే విషం తెలియక, ఇంకా రైతులు అపోహ పడుతు న్నారని అన్నారు. రైతు ఆర్ బి కే లో ధాన్యం అప్పగించి రసీదు పొందే వరకే రైతు బాధ్యత అని, తర్వాత మిల్లర్లు పిలిచిన వెళ్లవలసిన అవసరం లేదన్నారు. కొంతమంది మిల్లర్లు రైతులకు ఫోన్ చేసి నూక అవుతుంది మిల్లుకు రావాలని పిలుస్తున్నారనే మిల్లర్లు ఎవరైనా రైతులకు ఫోన్ చేసి రమ్మని కోరినట్లు ఫిర్యాదు రాకూడదని జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు మంత్రి సూచించారు. అకాల వర్షంతో రైతులకు ఇబ్బంది కలుగుతుందని రైతులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా జిల్లా యంత్రాంగం, రైస్ మిల్లుల యాజమాన్యం సమిష్టిగా పనిచేసే రైతులకు మేలు జరిగే విధంగా ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన సూచించారు. కాకినాడ జిల్లా, తూర్పుగోదావరి జిల్లా, కోనసీమ జిల్లాలో మొబైల్ మెనీ మిల్లులు ఏర్పాటు చేసి తాసిల్దార్ , మిల్లర్ రైతు ఎదురుగానే ధాన్యాన్ని ఆడించి ఎంత శాతం నూక వస్తుందో రైతు వద్దె నిర్ణయించడం జరుగు తుందని ఆయన అన్నారు. మన పశ్చిమగోదావరి జిల్లాలో కూడా ఇప్పటికే 10 మినీ మిల్లులు ద్వారా ఈ విధానం అమల్లో ఉందని , రేపటి నుండి మరో 30 మినీ మిల్లు మొబైల్ మినీ మిల్లులు ద్వారా రైతులు వద్దకే వెళ్లి ధాన్యం ఆడి ఎంత నూక వస్తుందో నిర్ధారణ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. రైతులకు ఇబ్బంది లేకుండా చేసేందుకే ఈ మినీ మిల్లింగ్ వ్యవస్థను తీసుకురావడం జరిగిందని మంత్రి అన్నారు. రైతుల వద్ద ఒక్క గింజ కూడా మిగలకుండా కొనుగోలు చేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. రైతులు , మిల్లర్ల మధ్య దళారీలు లేకుండా ప్రతి రైతును ఆదుకునే విధంగా సమిష్టిగా కృషి చేయడం జరుగు తుందని ఆయన అన్నారు. రైతు పండించిన ధాన్యానికి కనీస మద్దతు ధర రూ 1530 రూపాయలు రైతుకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన అన్నారు . ఒకే మిల్లుకు ఎక్కువ లారీలు వెళ్లడం వల్ల ఆ మిల్లు యాజమాన్యం ధాన్యం దించుకోవడానికి ఇబ్బంది పడుతు న్నాదని ఈ సమావేశంలో మిల్లర్లు తమ దృష్టికి తీసుకురావడం జరి గిందని అటువంటి సమస్య లేకుండా అన్ని మిల్లులకు సమానంగా లారీలను పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. గన్ని బ్యాగులు ఇబ్బందు లేకుండా కృష్ణాజిల్లా నుండి లక్ష గన్ని బ్యాగులు పశ్చిమ గోదావరి జిల్లాకు ఇవ్వడం జరుగుతుంది అని తెలిపారని ,అదే విధంగా పశ్చిమగోదావరి జిల్లా మిల్లర్ అసోసియేషన్ వారు కూడా 20 లక్షల గన్ని బ్యాగులు ఇస్తామని హామీ ఇచ్చారని రేపటి నుండి వాటిని పంపిణీ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. రైతులు బాగుండాలని అదేవిధంగా రైస్ మిల్ ఇండస్ట్రీ కూడా బాగుండా లని ఎవరికీ ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటున్నామని మంత్రి తెలిపారు. మిల్లర్లకు ఇవ్వవలసిన డబ్బులు కూడా త్వరలోనే ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు . . రైతులు ఎవరు ఆందోళన చెంద వద్దని, ధాన్యం మొత్తం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. రైతులకు, మిల్లర్లకు దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా మన ముఖ్యమంత్రి గొప్ప ఆలోచన చేసి నూతన ధాన్యం కొనుగోలు విధానానికి నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. ఈ విధానం వలన ప్రతి ఎకరానికి రూ.9 వేల రూపాయలు రైతుకు కలిసి వస్తుందన్నారు. రైతులు ధైర్యంగా ఉండాలని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. గత సీజన్లో 34 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ధాన్యం కొనుగోలులో ఇంకా చెల్లించాల్సిన 33 కోట్ల రూపాయలు రైతులు చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నా యన్నారు. అవి కూడా రైతు అకౌంట్లు మిస్ మ్యాచ్ వలన అకౌంట్ లో జమ కావడం లేదని వాటిని సరి చేయడానికి చర్యలు తీసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి తూర్పు గోదావరి, పశ్చిమగోదావరి జిల్లాలో ధాన్యం రవాణా ,గోనెసంచులకు ఎక్కడ ఇబ్బందులేదని మిల్లర్లు కూడా అన్ని విధాల సహకరి స్తున్నారని మంత్రి కారుమూరి. వెంకట నాగేశ్వరావు తెలిపారు . ఈ సమీక్ష సమావేశంలో పౌర సరఫరాల శాఖ ఎం.డి వీర పాండ్యన్ , పశ్చిమగోదావరి జిల్లా జాయింట్ కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, తూర్పుగోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్, ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ లావణ్య వేణి , ఉమ్మడి పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి జిల్లాల పౌరసరఫరాల శాఖ జిల్లా మేనే జర్లు, జిల్లా పౌరసరఫరాల అధికారులు, జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు , రైతులు ,తదితరులు పాల్గొన్నారు.



# నిడదవోలు మండలంలో భారీ వర్షాలు

## 1100 ఎకరాలలో వరి పంట మునక



నిడదవోలు మే 3 ప్రభాతవార్త : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా వరి పంట వాణిజ్య పంటలు మునిగి రైతాంగం తీవ్ర ఆవేదన చెందుతున్నారు గత మూడు రోజులుగా ఎడతెరిపిలేని వర్షాలు కురుస్తున్నాయి నిడదవోలు మండలంలో 16500 ఎకరాలలో సాగు చేయగా ఇప్పటికీ కేవలం 45 శాతం మాత్రమే కోతలు పూర్తి అయ్యాయని మండల వ్యవసాయ అధికారి పి సత్యనారాయణ తెలిపారు ఇంకా 55% వరి పంట పొలాల్లోనే ఉన్నదని 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రంగు మారి మొలకలు వస్తున్నాయని ఆయన తెలిపారు మండలంలో వివిధ గ్రామాలలో 11 ఎకరాల వరి పంట నేత మునిగినట్లు ఆయన తెలిపారు 80 ఎకరాలలో అరటి పంట పూర్తిస్థాయిలో నష్టం జరిగినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్బికేలకు దగ్గరలో ఉన్న మిల్లులకు పంటను రైతుల ద్వారా పంపిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి కేంద్రంలోనూ రైతులకు సూచనలు ఇచ్చేందుకు స్థానిక అధికారులు అందుబాటులో ఉన్నారని ఆయన తెలిపారు.

# తడిసిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### ఆర్డీవో ఝాన్సీ రాణి

జంగారెడ్డిగూడెం,మే 3,: గత మూడు రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కల్లాలలో తడిసిన ధాన్యాన్ని రైతులు ఎటువంటి ఇబ్బందులూ పడకుండా ప్రభుత్వమే నిబంధనల ప్రకారం కొనుగోలు చేస్తుందని జంగారెడ్డిగూడెం రెవెన్యూ డివిజనల్ అధికారి ఝాన్సీ రాణి తెలిపారు. ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని గురవాయిగూడెం గ్రామంలో కల్లాలలో ఉన్న ధాన్యాన్ని తహశీల్దార్ కే. స్లీవ జోజి,మండల వ్యవసాయాధికారి పోశారావు తో కలిసి ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో ఝాన్సీ రాణి రైతులతో మాట్లాడుతూ ఈ అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని రైతులు ఆందోళన చెందవద్దని రైతులకు అవగాహన కల్పించారు. అవకాశం ఉన్నంత మేరకు ఆర్బికే ల ద్వారా ధాన్యాన్ని పూర్తి స్థాయిలో సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అధికారులను ఆదేశించారు.



## ఆప్త మిత్రుడు ని కోల్పోయాను - ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్..



భీమవరం మే 3 ప్రభాతవార్త : జలాలుద్దీన్ బాబా మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, ఆప్తమిత్రుడుని కోల్పోయానని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకులు, ముస్లిం మైనార్టీ సంఘ పెద్ద జలాలుద్దీన్ బాబా అనారోగ్యంతో మరణించారు. బుధవారం ఆయన భౌతిక కాయాన్ని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ సందర్శించి కన్నీరు, మున్నీరు అయ్యారు. తమ కుటుంబంతో జలాలుద్దీన్ బాబా చిన్ననాటి నుండి కూడా కలిసిమెలిసి ఉండేవారని, కష్టసుఖాల్లో తన వెంటే అండగా ఉన్నారని, ఏనాడు కూడా పదవులను ఆశించలేదని, నిస్వార్థంగా నాకోసం, పార్టీ కోసం బాబా పని చేశారని ఆయన అన్నారు. బాబా లేని లోటు తనకే కాదు పార్టీకి కూడా తీరని లోటని, బాబా భౌతికంగా మన ముందు లేనప్పటికీ, మన హృదయాల్లో మాత్రం ఆయన స్థానం పదిలంగా ఉంటుందని వెల్లడించారు. ముందుగా బాబా భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాబా కుటుంబానికి తాను అండగా ఉంటానని అన్నారు. వైసిపి పట్టణ కన్వీనర్ తోట భోగయ్య మాట్లాడుతూ తనకు చిన్ననాటి నుండి బాబాతో పరిచయం ఉందని, నిబద్ధత నిజాయితీకి బాబా నిదర్శనమని, ఆయన లేని లోటు ను ఎవరూ కూడా భర్తీ చేయలేరని పేర్కొన్నారు.

## ఆదిరెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన జిల్లా టిడిపి నాయకులు



భీమవరం మే 3 ప్రభాతవార్త:తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి శాసన సభ్యురాలు ఆదిరెడ్డి భవాని కుటుంబాన్ని పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశంపార్టీ నేతలు పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. ఇటీవల ఆదిరెడ్డి అప్పారావు వారి కుమారుడు వాసులను ఏపీ సిఐడి పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ సెంట్రల్ జైల్లో వారి ఇద్దరినీ కలిసి ధైర్యం చెప్పారు. ఈసందర్భంగా జిల్లా పార్టీ అధ్యక్షులు భీమవరం నియోజకవర్గ ఇన్చార్జ్ తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ జగన్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రశ్నిస్తున్నందుకే ఆదిరెడ్డి కుటుంబాన్ని పై జగన్ ప్రభుత్వం కక్ష సాధింపులో భాగంగా అక్రమ కేసులతో అరెస్టు చేయడం దారుణమని ఖండించారు. పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ టిడిపి బీసీ నాయకులను అనగదొక్కాలని జగన్ ప్రభుత్వం అచ్చంనాయుడు కొల్లు రవీంద్రలతో పాటు అనేకమంది బీసీ నాయకులను అక్రమంగా జైలుకు పంపించారని రాజమండ్రిలో నిర్వహించే మహానాడును భగ్నం చేసేందుకే అదిరెడ్డి కుటుంబాన్ని జైలుకు పంపారని విమర్శించారు. ఉండి ఎమ్మెల్యే మంతెన రామరాజు మాట్లాడుతూ ఆదిరెడ్డి కుటుంబం గత 30 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న చిట్ఫండ్ కంపెనీలోఎటువంటి అవకతవకలు జరగకపోయినా మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి వాసులపై ఎటువంటి ఫిర్యాదులు లేకపోయిన అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమన్నారు. ఈకార్యక్రమములో ఏలూరు పార్లమెంట్ అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు రాజమండ్రి పార్లమెంటు అధ్యక్షులు కే.జోహార్ తణుకు మాజీ ఎమ్మెల్యే అరుమిల్లి రాధాకృష్ణ ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యమే రైతులకు ఈ దుస్థితి



గోపాలపురం మే 03, (ప్రభాతవార్త) : ప్రభుత్వ నిర్లక్ష్యం వలనే రైతులు తీవ్రంగా నష్టపోయారని వర్షాల వలన కాదని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు సంఘ అధ్యక్షులు ఎం.శ్రీనివాసరెడ్డి ఆరోపించారు. గోపాలపురం టీడీపీ ఇన్చార్జ్ మద్దిపాటి వెంకటరాజు రైతు గళం పేరుతో మండలంలో రైతులతో భారీ పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటాయపాలెంలో అకాలవర్షానికి మొలకెత్తిన మొక్కజొన్న కండెలను పరిశీలించారు. వరి ధాన్యాన్ని పరిశీలించి తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. ఈ సందర్భంగా శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ.. వర్షాలు వచ్చి రైతుల పంటలు పాడైపోయి తీవ్రంగా నష్టపోతుంటే వారిని పట్టించుకోకుండా తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో తన పినతండ్రిని హత్య చేసిన వారిని రక్షించడం కోసం జగన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని ఎద్దేవ చేశారు. రైతులు పండించిన ధాన్యానికి సకాలంలో గొనె సంచులు ఇచ్చి మిల్లులకు చేరవేసి కొనుగోలు చేస్తే ఇంత నష్టం జరిగి ఉండేదే కాదని శ్రీనివాసరెడ్డి అన్నారు. పాదయాత్ర అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. మద్దిపాటి వెంకటరాజు మాట్లాడుతూ.. దేశ ప్రజలకు అన్నం పెట్టె రైతన్నకు నేడు కష్టొచ్చిందని, ఇప్పటివరకు రైతులు కష్టాల్లో ఉంటే ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని విమర్శించారు. రైతులను ఆదుకోవాల్సిన ప్రభుత్వం మద్దతు ధరలు ప్రకటించకుండా రైతులను ఇబ్బందులకు గురి చేస్తుందని, తడిసిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని అన్నారు. రైతులకు తక్షణమే నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఈ ప్రభుత్వం రైతులకు జరిగిన నష్టాన్ని గుర్తించి వెంటనే రైతులకు కోలుకునే విధంగా సహాయం అందించాలని, ఆమదాల దీక్ష చేపడతామని వెంకటరాజు హెచ్చరించారు. తెదేపా రైతుల పక్షాన ఉంటుందని, తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేయాలని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని వెంకటాపురం, మైలవరం, గోపాలపురం, చిట్యాల, పెద్దాపురం, వెళ్ళచింతలగూడెం మీదుగా గోపాలపురం చేరుకుంది. ఈ పాదయాత్రలో మాజీ మంత్రి కేఎస్ జవహర్, అనపర్తి మాజీ ఎమ్మెల్యే నల్లిమిల్లి రామకృష్ణ రెడ్డి, పాకలపాటి గాంధీ, జ్యేష్ఠ శ్రీధర్, చదలవాడ ప్రసాద్, వడ్లమూడి రమష్, గద్దె హరిబాబు, ఏస్కె మీరాసాహెబ్, రొంగల సత్యనారాయణ, కొర్లపాటి రాము తదితర నాయకులు, కార్యకర్తలు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగావీర బ్రహ్మేంద్ర స్వామివిగ్రహ ప్రతిష్ట



టి.నర్సాపురం, మే-03, ప్రభాతవార్త: టి.నర్సాపురం లో నూతనంగా ఏర్పాటుచేసిన శ్రీ గోవిందమాంబ సమేత శ్రీ మద్విరాట్ వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం మరియు అన్నదాన కార్యక్రమాలు బుధవారం కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారి స్వామి వారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో తో పాటు వేలాదిమందికి అన్న ప్రసాదాన్ని అందించారు. గ్రామస్తులే కాకుండా చుట్టుపక్కల గ్రామాల వాళ్ళు కూడా ఈ కార్యక్రమానికి రావటం విశేషం. సుమారు పదివేల మందికి భోజనాలు ఏర్పాటు చేసినట్టు కమిటీ సభ్యులు లక్ష్మో నాగేశ్వరరావు కొక్కొండ శ్రీనివాసచారి డాక్టర్ చారి తదితరులు తెలిపారు.

## సర్పంచ్ గారు డ్రైనేజీ వ్యవస్థను పట్టించుకోండి



కొయ్యలగూడెం, మే-03, ప్రభాతవార్త: పరిపూడి గ్రామపంచాయతీలో డ్రైనేజీ వ్యవస్థ పూర్తిగా అధ్వాన స్థితిలో ఉంది పంచాయతీలో ఏ మూల చూసినా దోమలు బెడద ఎక్కువగా ఉంది ఎక్కడ చూసినా చెత్తాచెదారం రోడ్లమీద ఉ ంటుంది ఈ పంచాయతీకి ఇలాంటి పరిస్థితి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదని కొయ్యలగూడెం పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిని జేష్ఠ రామకృష్ణారావు తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి పూలపల్లి వెంకట్రావు తెలిపారు. బుధవారం ఉదయం తాము తారకరామ నగర్ లో బాలిని సత్యనారాయణ రోడ్ లో డ్రైన్లు చూడటం జరిగిందని తెలిపారు. నిన్న చిన్నపాటి వర్షానికి మొత్తం ఆ రోడ్డు అంత మునిగిపోయిందని అన్నారు. మీరు చెప్పిన వాగ్దానాలకు మీరు చేసే పనులకు చాలా తేడా ఉంది ఈ రాష్ట్రప్రభుత్వం ఎలాగూ చేయదు కాబట్టి మీ పంచాయతీ వారు మీరు కలిపి జనరల్ ఫండ్స్ లో డ్రైనేజీ పనులు చేయవలసిందిగా కోరుతున్నట్లు తెలిపారు.

## విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేస్తే సహించేది లేదు



ఉండి, మే 3 ప్రభాతవార్త : విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అంటూ రాష్ట్ర ప్రజల మహోజ్వల పోరాటం,32 మంది ఆత్మబలిదానాలు,22వేల ఎకరాల భూములనిచ్చిన రైతుల త్యాగాలు,65 మంది సీపీఐ, సీపీఎం ఎమ్మెల్యేలు, ఎంపీల పదవీ త్యాగాల ఫలితంగా ఆవిర్భవించిన విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ మోడీ ప్రభుత్వం ప్రైవేటీకరణకు పూనుకోవడం అత్యంత దురదృష్టకరమని సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. విశాఖ ఉక్కు ప్రభుత్వ రంగంలో కొనసాగించాలని కోరుతూ మంగళవారం సీపీఐ, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఉండి మెయిన్ రోడ్ పై రాస్తారోకో నిర్వహించారు. రాస్తారోకో నుద్దేశించి భీమారావు మాట్లాడుతూ దేశానికి కాపలాదారుగా వుంటానని వాగ్దానం చేసి అధికారంలోకి వచ్చిన నరేంద్రమోడీ దేశసంపదగా వున్న ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ వర్గాలకు ధారాధత్తం చేస్తున్నారన్నారు. లక్ష మందికి ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కల్పిస్తూ 4 లక్షల కోట్ల రూపాయలు విలువైన విశాఖ ఉక్కు కేవలం 30 వేలకోట్లకు ప్రైవేట్ వ్యక్తులకు ధారాధత్తం చేయడం దారుణమన్నారు. సీపీఐ మండల కార్యదర్శి కలిశెట్టి వెంకట్రావు మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల తలమానికం విశాఖ ఉక్కు పరిరక్షణకు జరుగుతున్న పోరాటంలో రాష్ట్రంలో అన్ని పార్టీలు, కార్మిక సంఘాలు, ప్రజలు భాగస్వామ్యం కావాలని కోరారు. సీపీఐ నాయకులు పూనపాటి వెంకట్రామరాజు,సనపల శ్రీనివాస్, కోన గొల్లయ్య, తమరాని శ్రీనివాస్,ఏఐటీయూసీ నాయకులు పున్నాని అప్పారావు, మంతెన కృష్ణ, ఒంటెద్దు వెంకన్న, గొర్ల వెంకన్న, కోటిపల్లి అచ్చిరాజు, యడ్ల నాగేశ్వరరావు, కలిశెట్టి శ్రీను తదితరులు నాయకత్వం వహించారు.

## ఫోక్సో కేసు లో ముద్దాయిలు అరెస్ట్



టి.నర్సాపురం, మే-03, ప్రభాతవార్త: మండలంలోని బొర్రంపాలెం గ్రామానికీ చెందిన మైనర్ బాలికను అదే గ్రామానికి చెందిన కర్రిపోతు సాయి దుర్గా బాబు అను అతను ఆమెను ప్రేమిస్తున్నాను అని వెంటపడి ఆమెను గత నెల 29వ తేదిన కిడ్నాప్ చేసి అత్యాచారం చేసినట్లు బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు టి నరసాపురం ఎస్ ఐ సతీష్ కుమార్ ఐదుగురు వ్యక్తుల పై గత నెల ఏప్రిల్ 30వ తేదీన ఫోక్సో కేసు నమోదు చేశారు. ఈ కేసులో 5 గురు ముద్దాయిలైన కేసులో అరెస్ట్ కాబడిన 5గురు ముద్దాయిల వివరాలు బొర్రంపాలెం గ్రామానికి చెందిన కర్రిపోతు సాయి దుర్గాబాబు, కర్రిపోతు సునీత, గూట్ల దుర్గ ప్రసాద్, గూట్ల రాహుల్, గూట్ల ఇస్సాక్ లను దర్యాప్తు అధికారి అయిన నూజివీడు డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ అరెస్టు చేయడము జరిగింది. ఈ కేసులో ముద్దాయి అయిన కర్రిపోతు సాయి దుర్గా బాబు వద్ద నుండి బాలికను తీసుకువెళ్ళడానికి ఉపయోగించిన మోటారు సైకిల్ ను కేసు దర్యాప్తు లో భాగముగా వశ పరుచుకున్నామని ఎస్సై తెలిపారు.

## విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు




కుక్కునూరు, మే-03, ప్రభాతవార్త: విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అని పోరాటాల ఫలితంగా సాధించిన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని నష్టాల సాకు చూపి కేంద్ర ప్రభుత్వం ప్రవేట్ పరం చేసే కుటిల ప్రయత్నాలను సహించేది లేదని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మైసాక్షి వెంకటాచారి అన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రభుత్వ రంగ పరిశ్రమగా కొనసాగాలంటూ రెండు ఏళ్లకు పైగా విశాఖ ఉక్కు కార్మికులు చేస్తున్న పోరాటానికి మద్దతుగా అఖిలపక్షరైతు సంఘాల సమన్వయ సమితి పిలుపుమేరకు బుధవారం పెదరావి గూడెం గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. కుక్కునూరు పోలీస్ స్టేషన్ సర్కిల్ పరిధిలో మంగళవారం నుండి వామపక్ష నాయకులకు నోటీసులు ఇచ్చి నిరసన కార్యక్రమాలకు వెళ్ళవద్దని హెచ్చరించి వెళ్లారు. మరి కొంత మందిని గృహ నిర్బంధంలో ఉంచారు. అయినప్పటికీ సిపిఐ కుక్కునూరు మండల కమిటీ ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించి నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటాచారి మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పక్షాలు ప్రజాసంఘాలు కలిసి కేంద్ర ప్రభుత్వంపై మోడీ విధానాలపై ఉమ్మడి పోరు సాగించాలని పిలుపునిచ్చాయని తెలిపారు. బిజెపి ప్రభుత్వం మెడలు వంచి విశాఖ ఉక్కును రక్షించుకోవాల్సిన బాధ్యత అందరి పైన ఉందన్నారు. రాష్ట్ర ప్రజల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటు పరం కాకుండా పరిరక్షించుకునేందుకు భవిష్యత్తులో చేసే ఉద్యమాలలో ప్రజలు కార్మికులు కర్షకులు అందరూ కలిసి రావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పల్లెల బిక్షం, సోడె నాగేష్, తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ ఉక్కుప్రైవేటీకరణకు నిరసనగా సిపిఐ రాస్తారోకో



నిడదవోలు మే 3 ప్రభాతవార్త : వామపక్ష పార్టీలు పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్త ఆందోళనలలో భాగంగా నిడదవోలులో సి.పి.ఐ. ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంటు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా రాస్తా రోఖో . ఓవర్ బ్రిడ్జి వద్ద నిర్వహించారు.రాస్తారోకో కారణంగా పెద్ద ఎత్తున ట్రాఫిక్ నిలిచిపోయింది . రాస్తారోకో ను ఉద్దేశించి ప్రసంగించిన సి.పి.ఐ. రాష్ట్ర సమితి సభ్యులు రేఖా భాస్కరరావు . కేంద్రంలో నరేంద్ర మోదీ సర్కారు కార్మిక వ్యతిరేక , ప్రజావ్యతిరేక పాలన సాగిస్తుందని , ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ కు పూనుకొంటున్నదని, 32 మంది బలిదానంతో సాధించుకున్న విశాఖ స్టీల్ ప్లాంటును నష్టాల పేరుతో అదానీ కి అమ్మడానికి పూనుకుంటుందని ఆయన అన్నారు. 22 వేల ఎకరాల విస్తీర్ణంలో 3 లక్షల కోట్ల రూపాయలు విలువ చేసే ఉక్క పాక్టరీ లో 40 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని, లక్షలాది కుటుంబాలు పరోక్షంగాను ఉపాధి పొందు చున్నారని, విశాఖ అభివృద్ధి కే కాక , రాష్టానికే తలమానికమైన విశాఖస్టీల్ ప్లాంటును పరిరక్షించకోవలసిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉన్నదని, రాష్ట్రంలో అన్ని పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తెచ్చి , స్టీల్ ప్లాంటును కాపాడుకోవాలన్నారు. కార్యక్రమంలో మాముదూరి నాగేంద్రవరప్రసాద్ , క్రొవ్విడి నాగరాజు, పోలమూరి రామాంజనేయులు, కోసూరి శ్రీను , రొంగలశ్రీసు , మామిడి సన్యసిరావు, పెంటపాటి వెంకట్రావు, బద్ది సూరిబాబు, జల్లా వెంకటేశులు, కాకి అప్పల రాజు బంగారు శ్రీహరి , క్రొవ్విడి హనుమంత రావు తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన మొక్కజొన్న పంటలు పరిశీలన



కొయ్యలగూడెం, మే-03, ప్రభాతవార్త: మండలంలోని గౌరవరం, చొప్ప రామన్నగూడెం గ్రామాలలో తాసిల్దార్ పి నాగమణి మరియు మండల వ్యవసాయ అధికారి ఎస్ చెన్నకేశవులు అకాల వర్షాలకు తడిసిన మొక్కజొన్న పొలాలను బుధవారం పరిశీలించారు. రైతులకు మొక్కజొన్న కండెలను కళ్ళల్లో ఆరబెట్టి ఐదు శాతం ఉప్పు ద్రావణం స్ప్రే చేయాలని సూచించడం అయినది. మండలంలో 4500 మొక్కజొన్న సాగు చేయగా ఇప్పటివరకు 2300 ఎకరాల్లో కోతలు అయినట్టు తెలియ జేసారు. రానున్న మూడు నాలుగు రోజులు వర్షసూచన ఉందని తెలిపారు. కావున కోతలు నిలుపుదల చేయాలని సూచించడం అయినది. ఇప్పుడు వరకు 60 ఎకరాలలో 180 మొక్కజొన్న తడిసినట్లు ప్రభుత్వానికి నివేదిక పంపించినట్లు తెలియజేశారు.

### అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు.. ఎస్సై చెన్నారావు



లింగపాలెం ప్రభాతవార్త మే 3.... గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మాజీగూడెం ఎస్సై చెన్నారావు అన్నారు లింగపాలెం మండలం కొత్తపల్లి గ్రామ సచివాలయంలో ప్రజలకు అవగాహన కల్పించారుగ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి సమాచారాన్ని పోలీసులకు అందించాల్సిన బాధ్యత గ్రామస్థులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీఆర్వోలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సొత్తు స్వాధీనం.... ముగ్గురు అరెస్ట్

నరసాపురం ప్రభాతవార్త : తణుకు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోరీలకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను మంగళవారం రూరల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రవి ప్రకాష్ వివరాలను వెల్లడించారు. నిందితుల వద్ద 155 గ్రాముల బంగారం, 1770 గ్రాముల వెండి ఆభరణాలు, బుల్లెట్ మోటార్ సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న సొత్తు విలువ సుమారు రూ. 10 లక్షలు ఉంటుందని వివరించారు. ఈ సమావేశంలో తణుకు సీఐ ఆంజనేయులు, రూరల్ ఎస్సై గురయ్య పాల్గొన్నారు.

### రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి..



పెనుగొండ మే 3 ప్రభాతవార్త: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతులను ఆచంట నియోజకవర్గ ఇన్చార్జ్ చేగొండి సూర్య ప్రకాష్ పరామర్శించారు. కొఠాలపర్రులో తడిసిన ధాన్యం నష్టపోయిన రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా సూర్య ప్రకాష్ మాట్లాడుతూ వెంటనే ఈ రాష్ట్ర ప్రభుత్వం తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని మరియు కౌలు రైతులు ఆదుకోవాలని చిన్న సన్న కారు రైతులకు అండగా నిలబడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పెనుగొండ మండల నాయకులు కొండవీటి శ్రీనివాసరావు, ఆచంట మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, ఆచంట మండల ప్రధాన కార్యదర్శి సలాది పెద్దిరాజు, ప్రధాన కార్యదర్శి నిమ్మన శేఖర్, కార్యదర్శి కాపవరపు రామకృష్ణ, వల్లూరు జనసేన పార్టీ నాయకులు, ఏడిద తేజ,కడలి శ్రీను, పితాని లక్ష్మణ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిడదవోలులో ఏసీబీ సోదాలు

నిడదవోలు మే 3 ప్రభాతవార్త : నిడదవోలులో అవినీతి నిరోధక శాఖ అధికారులు ఒక ఇంటిపై సోదాలు నిర్వహించారు. డిజిపి రాజేంద్రనాథ్ రెడ్డి ఆదేశాల మేరకు విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవాలయం సూపర్డెంట్ వాస నగేష్ పై వచ్చిన అవినీతి ఆరోపణలలో భాగంగా ఆదాయానికి మించి ఆస్తులు కలిగి ఉన్నారన్న సమాచారంతో ఆయనకు సంబంధించిన బంధువుల ఇళ్లపై ఏకకాలంలో నిర్వహిస్తున్న సోదరులు భాగంగా నిడదవోలులో ఆయన సోదరుడు ఇంటిపై ఏసీబీ అధికారులు దాడులు నిర్వహించారు. వివరాలు తెలియాల్సి ఉన్నది.

## వాసా నగేష్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలు



ద్వారకా తిరుమల ప్రభాతవార్త: ద్వారకాతిరుమల లోని వాసా నగేష్ ఇంట్లో ఏసీబీ డీఎస్పీ ప్రసాద్ ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ఉదయం సోదాలు నిర్వహించారు. విజయవాడ కనకదుర్గ ఆలయంలో సూపర్డెంట్ గా పనిచేస్తున్న నగేష్ పై ఆదాయానికి మించి ఆస్తులు కూడా పెట్టాడని ఆరోపణలపై అధికారులు సోదాలను నిర్వహించారు. ఏకకాలంలో ద్వారకాతిరుమల, భీమవరం, విజయవాడ, నిడదవోలులో సోదాలు చేపట్టారు. ద్వారకాతిరుమలలో నగేష్ అపార్ట్మెంలో ముఖ్యమైన రికార్డులను స్వాధీనం చేసుకున్నారు. అయితే నగేష్ గతంలో ద్వారకాతిరుమల ఆలయంలో చాలాకాలం పలు హోదాల్లో ఉద్యోగిగా పని చేశారు. ఆయనపై పలు ఆరోపణలు కూడా ఉన్నాయి.

## ఎంప్లాయిబిలిటీ స్కిల్స్ పై వర్క్ షాప్



నరసాపురం ప్రభాతవార్త : స్థానిక శ్రీ వై ఎన్ కళాశాల హెచ్. ఆర్. డి. సెంటర్ ఆధ్వర్యంలో 'ఉపాధి సామర్థ్యాలు' అనే అంశముపై ఈ రోజు డిగ్రీ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా న్యూ డిల్లీ కి చెందిన డా. షేక్ సులేమాన్ విచ్చేసి, మాట్లాడుతూ, " నేటి పోటీ ప్రపంచంలో డిగ్రీ పట్టాతో పాటుగా లైఫ్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్ లో అవగాహనతో పాటూ, సోషల్ స్కిల్స్, ప్రాబ్లం సాల్వింగ్ స్కిల్స్, సిస్టెమ్ బేస్డ్ స్కిల్స్ లో నైపుణ్యత సంపాదించాలని, అప్పుడే ఈ పోటీ ప్రపంచంలో రాణించగలుగుతామని, ఇటువంటి ఉపాధి సామర్థ్యాలు మనకు ఉన్న రోజున ఉపాధిని సంపాదించడం కష్టమైన పని కాదని, అనేక సలహాలు, సూచనలు చేసి" విద్యార్థులను చైతన్య పరచారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎ పి వి అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ బెజవాడ వెంకట రత్నం, హెచ్ ఆర్ డి సెంటర్ డైరెక్టర్ డా. చినమిల్లి శ్రీనివాస రావు, కంప్యూటర్ శాఖాధ్యక్షులు బి.చినవీరాస్వామి, మారుతీరావు , విధ్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## విఐపి లకు అధికారుల కే అంతరాలయ దర్శనమా

ద్వారక తిరుమల ప్రభాతవార్త: చిన్న వెంకన్న ఆలయ టెస్ట్ బోర్డ్ సభ్యురాలు బోడుపాటి మౌనిక కుటుంబ సభ్యులకు మంగళవారం సాయంత్రం జరిగిన అవమానంపై ఆలయ ఈవో వేంద్ర త్రినాధరావు బుధవారం విచారణ జరిపి దీనిపై బాధ్యులైన ఆలయ ఏఈవో మెట్టపల్లి దుర్గారావును,సూపర్డెంట్ ను విధులు నుంచి తొలగించి గోశాలకు బదిలీ చేశారు.సుదీర్ఘ ప్రాంతాల నుండి భక్తిశ్రద్ధలతో ఆలయానికి వచ్చే భక్తులకు అంతరాలయ దర్శనం లేదా! రాష్ట్ర ప్రధాన దేవాలయాల అన్ని అంత్రాలయ దర్శనం ఉ ండగా ద్వారకాతిరుమలలోనే విఐపి కి మాత్రమే అంత్రాలయ దర్శనం ఇస్తున్నారని దీనిపై అధికారులు చర్యలు తీసుకుని సామాన్యులకు కూడా స్వామివారి అంతరాలయ దర్శనం కలిగే భాగ్యాన్ని కల్పించాలని భక్తులు, స్థానికులు కోరుతున్నారు.

### కండిగలమ్మ అమ్మవారి ఆలయ శంకుస్థాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి

ద్వారక తిరుమల ప్రభాతవార్త: మండలంలోని గుండుగొలనుకుంట గ్రామ శివారులో రైతు చిలుకూరి ధర్మారావు తోటలో కండిగలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు బుధవారం ఉదయం శాస్త్రోక్తం గా శంకుస్థాపన చేశారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ద్వారకాతిరుమ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్న బాబు, జడ్పిటిసి చిగురుపల్లి సామ్యూల్, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకటకృష్ణారెడ్డి, ఎంపీటీసీ పెద్దిరెడ్డి రమ్య కుసుమక నాగేశ్వరావు, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర సురేష్, షేక్ అన్సారీ భాష, వైయస్ ఎంపీపీ ఎలమర్తి దుర్గాదేవి, బొండాడ సాత్విక్ రావు, చిలుకూరి నాగసుబ్రమణ్యం, చిలుకూరి చంద్రశేఖర్,చిలుకూరి ధర్మలు, అచ్యుత ఏసుబాబు, తేలు పెదబాబు, స్థానిక గ్రామ సర్పంచ్ బందారు ధనలక్ష్మి కాశీ, గోప నాగేశ్వరావు, బాలం వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## తలైవార్ తోనే తకరారా ? డా. రాజ్యలక్ష్మి శిరిగినీడి



నరసాపురం ప్రభాతవార్త : టిడిపి అధినేత చంద్రబాబు విజనరీ ... అంటూ తమిళ సూపర్ స్టార్, తలైవర్ రజనీకాంత్ చేసిన ప్రశంసల పట్ల వైసిపి నేతలు స్పందించినతీరు గర్హనీయం అని పశ్చిమ గోదావరి జిల్లా తెలుగు మహిళా అధ్యక్షురాలు మరియు రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు డా. శిరిగినీడి రాజ్యలక్ష్మి అన్నారు. ఏ మాత్రం లోకజ్ఞానం లేని వైసిపి నేతలు తెలిసీ తెలియక తలైవర్ గురించి మాట్లాడారంటే అది వారి రాజకీయ అజ్ఞానానికి చిహ్నం . కానీ తమిళ సినిమాలో నటించి, రజనీ వ్యక్తిత్వం గురించి తెలిసిన రోజు కూడా ఆయన పట్ల అనుచితం గా మాట్లాడారంటే అది వారి రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం .రోజా నియోజక వర్గం నగరిలో తమిళు ల ఓట్లే అధికమన్న విషయం ఆమె మరిచి పోయినట్లుందని తప్పకుండా అక్కడి ప్రజలు రానున్న ఎన్నికల్లో రోజాకి చుక్కలు చూపిస్తారని డా. రాజ్యలక్ష్మి మండిపడ్డారు. తన వ్యక్తిత్వంతో ఎంతో మంది అభిమానులను సంపాదించు కున్న రజనీ కాంత్ జగన్ అవినీతి గురించి ... ఆయన జైలుకు వెళ్ళి రావడం గురించి .... బాబాయి హత్యగురించి ..... రాష్ట్రం దిగజారి పోవడం గురించి... ఏమైనా మాట్లాడారా ? అలాంటప్పుడు తమ పార్టీ నేతలు కొడాలి నాని, రోజాలకు చెప్పి రజనీకాంత్ ను అంత తీవ్రంగా తిట్టించాల్సిన అవసరం జగన్ కి ఏమొచ్చిందని రాజ్యలక్ష్మి ప్రశ్నించారు. వైసిపి నాయకులు రజనీ కాంత్ ని తిట్టే పని ఆపి ముందు ధాన్యం రైతుల కష్టాలు చూడాలని రాజ్యలక్ష్మి సూచించారు. ఆకాల వర్షాలతో రాష్ట్రంలోని రైతాంగం తీవ్రంగా నష్టపోతున్నా ప్రభుత్వానికి ఏ మాత్రం పట్టడం లేదని మంత్రులు కనీసం ఒక చోట కూడా రైతుల వద్దకు, పొలాల్లో కి వెళ్ళడం లేదని అన్నదాతకు వచ్చిన కష్టం పై ముఖ్యమంత్రి కూడా ఆరా తీయడం లేదని రాజ్యలక్ష్మి తీవ్రంగా దుయ్యబట్టారు. వర్షాల్లో మునిగి పోయిన మిర్చి రైతులబాధలు, వినాలని, ప్రతి పక్ష నేతల ఇళ్ల పై దాడులు అరెస్టులు కాదు, పొలాల్లో అన్నదాతల దుస్థితి పై దృష్టి పెట్టాలని, రైతులకు భరోసా కల్పించి తగిన సాయం చేయాలని డా. రాజ్యలక్ష్మి ఘాటుగా సూచించారు.

# త్రిబుల్ ఐటీ విద్యార్థి భవనం పై నుంచి దూకి ఆత్మహత్యాయత్నం

## ఉద్యోగానికి ఎంపిక కాలేదని ఈ ఘాతుకం

## మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించిన అధికారులు

నూజివీడు,మే3 ప్రభాతవార్త: నూజివీడు ట్రిపుల్ఐటీ విద్యార్థి భవనం పైనుంచి దూకి బుధవారం సాయంత్రం బలవన్మరణం పొందేందుకు ఒక విద్యార్థి పాల్పడిన విషాద సంఘటన జరిగింది. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నూజివీడు ట్రిపుల్ ఐటీలో శ్రీకాకుళం ఇంజనీరింగ్ క్యాంపస్ కూడా కొనసాగుతుంది. ఇంజనీరింగ్ నాలుగో సంవత్సరం చదువుతున్న రాకేష్ అనే విద్యార్థి భవనం రెండవ అంతస్తు నుండి దూకి ఆత్మహత్య యత్నానికి పాల్పడ్డాడు . రాకేష్ ఈ మధ్య జరిగిన ఉద్యోగాల కు ప్రాంగణ ఎంపిక అవక పోవటంపై గత నాలుగు రోజులుగా చాలా బాధ గా ఉంటున్నాడని, తీవ్రంగా మనస్థాపానికి గురయ్యాడని స్నేహితులు చెబుతున్నారు .ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ రాకేష్ ను తొలుత నూజివీడు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు. ట్రిపుల్ ఐటి డైరెక్టర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ రాకేష్ స్వస్థలం విజయనగరం జిల్లా శృంగవరపుకోట



మండలం గొల్జాం గ్రామం అని వివరించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు విద్యార్థి రాకేష్ ఆత్మహత్యాయత్నం ఎందుకు చేసుకున్నాడు అన్నదానిపై విద్యార్థులను ట్రిపుల్ ఐటీ అధికారులను విచారిస్తున్నారు. సంబంధిత విద్యార్థి ప్రాంగణ ఎంపిక లో ఉద్యోగం రాలేదని ఈ ఘాతకానికి పాల్పడ్డాడా? ప్రేమ వ్యవహారాలు ఉన్నాయా? ఇంటిదగ్గర ఏమైనా సమస్యలు ఉన్నాయా పలు కోణాల్లో పోలీసులు ధర్యాప్తు చేస్తున్నారు.

# రైతుల శ్రేయస్సే లక్ష్యం...

## ధాన్యాన్ని అందుబాటులో ఉన్న మిల్లులకు విక్రయించుకోవచ్చు...

## ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్..

భీమవరం టౌన్ మే 3 ప్రభాతవార్త :రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని, ప్రస్తుత వాతావరణ పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తాజాగా రైతులకు మరింత మేలు జరిగే విధంగా నిర్ణయం చేశారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడంతో ధాన్యాన్ని విక్రయించుకోవడానికి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా దగ్గర్లో ఉన్న మిల్లులకు ధాన్యాన్ని విక్రయించుకునే అవకాశాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కల్పించారని ఆయన అన్నారు. అయితే తాము ఏ మిల్లులకు ధాన్యాన్ని విక్రయిస్తున్నామనేది రైతు భరోసా కేంద్రాల వద్ద నమోదు చేయించుకుంటే చాలు అని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ యాంత్రికరణ ఫేస్ టు లో భాగంగా వీరవాసరం మండల పరిధిలోని రాయకుదురు గ్రామానికి చెందిన ఆదర్శ గ్రామ సంఘానికి రెండు లక్షల విలువైన పవర్ టిల్లర్ ను , అదే మాదిరిగా వీరవాసరం గ్రామానికి చెందిన చైతన్య గ్రామ సంఘానికి మూడు లక్షల 40 వేలు విలువైన గడ్డి చుట్టే యంత్రం స్ట్రా బ్యాలర్ ను బుధవారం సాయంత్రం స్థానిక ఏ ఎం సి కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదుకుంటున్నారని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి గిట్టుబాటు ధర కల్పిస్తుందని అన్నారు. ప్రస్తుతం వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవడం జరిగిందని అన్నారు. అయితే రైతులు తమకు అనుకూలంగా ఉన్న మిల్లులకు నేరుగా ధాన్యాన్ని విక్రయించే అవకాశం కూడా ప్రభుత్వం కల్పించిందని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా వరి రైతులకు సబ్సిడీపై వ్యవసాయ యాంత్రికరణ పనిముట్లను అందించడం జరుగుతుందని అన్నారు. రెండు లక్షల విలువైన పవర్ టిల్లర్ కు 70 వేలు సబ్సిడీ వచ్చిందన్నారు. 3 లక్షల 40 వేలు విలువైన గడ్డి చుట్టే యంత్రానికి 1 లక్ష 20 వేలు సబ్సిడీగా ఇవ్వడం జరిగిందని అన్నారు. రైతు బాగుంటేనే రాష్ట్రం



అన్ని విధాల అభివృద్ధి చెందుతుందని, అందుకే రైతుల అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, వీరవాసరం మండలం వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ గొల గాని సత్యనారాయణ, మండల పార్టీ కన్వీనర్ గూడూరి ఓంకార్, కొట్టి కుటుంబరావు, పట్టణ కన్వీనర్ తోట భోగయ్య , వీరవాసం సర్పంచ్ చికిలే మంగతాయారు, వ్యవసాయ శాఖ ఏడి నారాయణరావు, ఏవో గీతా దేవి, ఏపీఎం అమీరున్నీషా,కాశీ తదితర అధికారులు ,రైతులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ. 224 కోట్ల విలువైన

## 1,10,700 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు



ప్రభాతవార్త–ఏలూరు : ఏలూరు జిల్లాలో ప్రస్తుత రబీ పంటకు సంబంధించి ఇంతవరకు రూ.224 కోట్ల విలువైన 1,10,700 మెట్రిక్ టన్నుల ధాన్యమును 9503 మంది రైతుల నుంచి ధాన్యమును కనీస మద్దతు ధరకు సేకరించడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి తెలిపారు. ఇప్పటివరకు 40 లక్షలు గోనె సంచులను వివిధ కొనుగోలు సహాయక కేంద్రాల ద్వారా రైతులకు అందించడం జరిగిందని, గడిచిన రెండు రోజుల నుండి కురిసిన అకాల వర్షాల కారణంగా తడిచిన ధాన్యానికి సంబంధించి ఇప్పటికి రవాణ ప్రక్రియలో ఉన్న ధాన్యం తగు జాగ్రత్తలో ఉంటే అట్టి ధాన్యం మిల్లు వారిచే దిగుమతి చేసుకోబడుతుందన్నారు. కోత కాబడి ఆరబెట్టే దశలో ఉన్న ధాన్యాన్ని కొద్దిగా ఆరబెట్టుకొని తేమ శాతం మరియు ఇతర నాణ్యత ప్రమాణములకు లోబడి ఉన్న ధాన్యాన్ని తగిన గోనే సంచులు మరియు రవాణ వాహనాలు సమకూర్చి అనుసంధానం చేయబడిన మిల్లులకు తరలిస్తామన్నారు. తడిసిన ధాన్యాన్ని రైతుల నుండి కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని, కావున రైతులు ఎవరూ కూడా ఎటువంటి ఆందోళన చెందవద్దని జేసీ లావణ్య వేణి చెప్పారు.

## తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం : ఆర్డీఓ పెంచెల్ కిశోర్

ప్రభాతవార్త–ఏలూరు : అకాలవర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని, ఈ విషయంలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని ఏలూరు రెవిన్యూ డివిజినల్ అధికారి కె. పెంచెల్ కిశోర్ అన్నారు. ఉంగుటూరు మండలం ఉంగుటూరులో వర్షాల కారణంగా తడిసిన వరి పొలాలను బుధవారం సాయంత్రం అధికారులతో కలిసి ఆర్డీఓ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ పెంచెల్ కిశోర్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాల కారణంగా దెబ్బతిన్న ధాన్యం పంట వివరాలను సేకరిస్తున్నామన్నారు. వర్షాల కారణంగా తడిసిన ధాన్యాన్ని కూడా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తామని ఈ మేరకు ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందికి ఆదేశాలు జారీ చేశామన్నారు. ధాన్యం కొనుగోలు సమయంలో ఏ రైతుకైనా సమస్య ఎదురైతే సంబంధిత రైతు భరోసా కేంద్రం సిబ్బంది లేదా, మండల వ్యవసాయాధికారి, తహసీల్దార్ దృష్టికి తీసుకురావాలన్నారు. గోనెసంచుల కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని, రవాణా



సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని ఆర్డీఓ అధికారులను ఆదేశించారు. ఆర్డీఓ వెంట తహసీల్దార్ ఎస్.పోతురాజు, వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు, రైతు భరోసా కేంద్రం సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# సత్యమైన దేవత పోలేరమ్మ తల్లి ...

## నూతన ఆలయంలో విగ్రహ ప్రతిష్ట .... హాజరైన ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు ...



ఉండి . మే3. ప్రభాతవార్త : భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లి పోలేరమ్మ తల్లి అని ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు అన్నారు .మండల పరిధిలోని పాందువ గ్రామంలో ఏం చేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ పోలేరమ్మ తల్లి నూతన ఆలయం నిర్మాణం పూర్తయిన సందర్భంగా పోలేరమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా కన్నులు పండుగగా వేద పండితుల మంత్రోచ్ఛ వము నడుమ గ్రామస్తుల ఆధ్వర్యంలో నూతన విగ్రహ ప్రతిష్ట అంగరంగ వైభవంగా బుధవారం జరిగింది .స్థానిక ఎమ్మెల్యే మంతెన రామరాజు ,మాజీ ఎమ్మెల్యే వేటుకూరు వెంకట శివరామరాజు ,ఆచంట ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాథరాజు ,ఉండి నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ నరసింహరాజు ,మాజీ ఎంపీ కనుమూరి బాపిరాజు ,ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు ,జనసేన ఉండి ,ఉంగుటూరు, భీమవరం ,నియోజకవర్గాల ఇన్చార్జిలు జుత్తిగ నాగరాజు ,పచ్చమట్ల ధర్మరాజు ,కోటి కల వపూడి గోవిందరావు ,ముత్యాల రత్నం పోలేరమ్మను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు ..ఆలయ అర్చకులు వీరికి సాదర స్వాగతం పలికారు . ఈ సందర్భంగా ఎమ్మెల్సీ సత్యనారాయణ రాజు మాట్లాడుతూ పోలేరమ్మ తల్లి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే చల్లని తల్లిని కొనియాడారు. పోలేరమ్మ నూతన ఆలయ నిర్మాణానికిఆర్థిక సహాయ సహకారాలు అందించిన ఇందుకూరి వెంకట కృష్ణంరాజు పద్మావతి ,పుణ్య దంపతులు ,వేగేశన బంగారమ్మ ,కనకరాజు సూరి ,గ్రామస్తులకు సత్యనారాయణ రాజు కృతజ్ఞతలు తెలిపారు . అమ్మ ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు .ప్రజలంతా ఆయురారోగ్యాలతో పాడి పంటలతో సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ,వివిధ రాజకీయ పక్షాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు .

# నేడు చంద్రబాబు రాక

తాడేపల్లిగూడెం,మే03,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం నందమూరు గ్రామంలో ఈ నెల 4వ తేదీ గురువారం పర్యటించనున్నారు. వర్షాలు కారణంగా తడిసిన ధాన్యం పరిశీలించి రైతులను పరామర్శించనున్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు పర్యటనపై తాడేపల్లిగూడెం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్ఛార్జి వలవల మల్లిఖార్జునరావు (బాబ్జి) నియోజకవర్గ ముఖ్య నాయకులతో బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. అకాల వర్షాలకు తడిసిన ధాన్యం రాసులను పరిశీలించి రైతులతో చంద్రబాబు మాట్లాడతారన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేయాలని బాబ్జి డిమాండ్ చేసారు. అధికారంలో ఉన్నా లేకపోయినా తెలుగుదేశం పార్టీ రైతులు పక్షాన ఉంటుందన్నారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో తెలుగుదేశం



పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్, తెలుగు రైతు జిల్లా అధ్యక్షుడు పాతూరి రామ్ప్రసాద్ చౌదరి, పెదతాడేపల్లి సర్పంచ్ పోతుల అన్నవరం, డిసిసిబి మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న, మాజీ జడ్పీటీసీ కిలపర్తి వెంకట్రావు, గంధం సతీష్, పట్టణ టిడిపి అధ్యక్షుడు పట్నాల రాంపండు, సబ్బిపీను కృష్ణమోహన్ తదితరులు పాల్గన్నారు.

# విశాఖ ఉక్కు పరిరక్షణకు జోరు వానలో ఏఐటియుసి ధర్నా

తాడేపల్లిగూడెం,మే03,ప్రభాతవార్త : విశాఖ ఉక్కును ప్రైవేటుపరం చేసి తెలుగు ప్రజల మనోభావాలతో ఆడుకోవద్దని ఏ.ఐ.టి.యు.సి. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.సోమసుందర్ కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. విశాఖ ఉక్కు పరిరక్షణ ఐక్యవేదిక పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న నిరసనల్లో భాగంగా బుధవారం ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం ఓవర్ బ్రిడ్జి సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించి, ధర్నా చేశారు. జోరున వర్షం కురుస్తున్నా వివిధ కార్మిక సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో నిరసనలో పాల్గన్నారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను విరమించాలి, విశాఖ ఉక్కు–ఆంధ్రుల హక్కు, విశాఖ ఉక్కు కార్మికుల పోరాటం విజయవంతం కావాలి, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేస్తే బుద్ధి చెబుతాం..వంటి నినాదాలతో జోరు వానలో హోరెత్తించారు. ఈ సందర్భంగా సోమసుందర్ మాట్లాడుతూ విశాఖ ఉక్కు పరిరక్షణ అంశాన్ని ఎన్నికల ప్రణాళికలో చేర్చి కేంద్రంపై పోరాడే పార్టీకే ప్రజలు మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. ఏ.ఐ.టి.యు.సి. ఏరియా కమిటీ కార్యదర్శి ఓసూరి వీర్రాజు మాట్లాడుతూ వేల కోట్ల విలువైన భూములను అస్మదీయులకు కట్టబెట్టి కాజేయడానికే ప్రైవేటు మంత్రం జపిస్తున్నారని విమర్శించారు. సి.పి.ఐ. జిల్లా కార్యవర్గ సభ్యుడు కళింగ లక్ష్మణరావు, సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వరరావు, ఏరియా భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు పడాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి



పోలిరాతి ఆదినారాయణ లు మాట్లాడారు. తాడికొండ శ్రీనివాస్, కె.కృష్ణంరాజు, నాగేంద్ర, తాడేపల్లి వెంకటేష్, మాదాసు సత్యనారాయణ, చంద్రశేఖర్, కె.ముత్యం, కాటమరాజు, యు.నాగరాజు, మండేల్లి రామకృష్ణ ఏ.కుమారస్వామి, పండు, అంజి, కె.శ్రీను, శివశంకర్ తాడికొండ గంగాభవాని తదితరులు నాయకత్వం వహించారు.

# అకాల వర్షంతో రైతన్నలకు పంట నష్టం జరగడం దురదృష్టకరం : ఎమ్మెల్యే కొఠారు



ప్రభాతవార్త–ఏలూరు : జిల్లాలో పంట చేతికందే సమయంలో అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరగడం దురదృష్టకరమని దెందులూరు ఎమ్మెల్యే కొట్టారా అబ్బాయి చౌదరి ఆవేదన వ్యక్తం చేశారు. బుదవారం దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్య చౌదరి అకాల వర్షాల కారణంగా దెందులూరులో తడిసిన వరి ధాన్యాన్ని జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ తదితరులతో కలిసి పరిశీలించారు. రైతన్నలతో మాట్లాడి జరిగిన నష్టం గురించి తెలుసుకొని వారికి ఏ రకమైన ఇబ్బంది లేకుండా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. రైతన్నలకు ఎటువంటి నష్టం జరగకుండా అండగా నిలబడతాము. రైతులు ఎవరూ అధైర్య పడవద్దని భరోసా కల్పించారు. పండించిన చివరి ధాన్యం గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అది తడిసినదైనా, రంగు మారినా, మొలకెత్తినదైనా సరే ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా అధికారులు కొనుగోలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకున్నారని ఎమ్మెల్యే చెప్పారు. ధాన్యం కొనుగోలు విషయంపై వ్యవసాయ శాఖ మంత్రి, సంబంధిత శాఖ అధికారులు, ముఖ్యమంత్రి కార్యాలయంలోనూ మాట్లాడినట్లు వివరించారు. జగనన్న ప్రభుత్వంలో అన్నదాతలకు ఎప్పుడూ అన్యాయం జరగదని, అందువల్ల రైతుల ఎటువంటి ఆందోళన చెందవద్దని ఎమ్మెల్యే అబ్బాయి చౌదరి భరోసా ఇచ్చారు.

# పాతూరు రామాలయం పున:ప్రతిష్టాపన మహోత్సవం



తాడేపల్లిగూడెం,మే03,ప్రభాతవార్త : స్థానిక పాతూరు రామాలయం పున:ప్రతిష్టాపన మహోత్సవం బుధవారం ప్రారంభమయింది. మూడు రోజులు పాటు ఈ మహోత్సవం జరగనుంది. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కర్రి సీతారామయ్య ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు ఏర్పాటు చేసారు. యజ్ఞ యాగాదులు నిర్వహిస్తున్నారు. ఈ నెల 5వ తేదీ శుక్రవారం విగ్రహాల ప్రతిష్ట జరగనుంది. తొలి రోజు బుధవారం ఉత్సవ మూర్తులను గ్రామోత్సవం నిర్వహించారు. స్థానిక మహాలక్ష్మీ నగర్ లోని కర్రి ప్రభాకర్ బాలాజీ ఇంటి నుంచి ప్రత్యేకంగా అలంకరించిన వాహనంలో ఉత్సవ మూర్తుల గ్రామోత్సవం గా పాతూరు రామాలయం వద్ద కు తీసుకువచ్చారు. అనంతరం యజ్ఞ యగాదులు హోమశాలలో ప్రారంభమయ్యాయి. సుమారు 175 సంవత్సరాల క్రితం జమిందారు కర్రి నారాయణ అప్పారావు పాతూరు రామాలయాన్ని నిర్మించారు. అప్పట్లో తాడేపల్లిగూడెంలో ఇదొక్కటే శ్లాబ్ కట్టడమని, మిగిలినవన్నీ తాటాకిళ్లు, పెంకుటిల్లులేనని కర్రి సీతారామయ్య ఈ సందర్భంగా తెలియజేసారు. కాలక్రమంలో ఆలయం జీర్ణావస్థకు చేరడంతో పునర్నిర్మాణం చేపట్టామన్నారు. విగ్రహాలను జైపూర్ నుంచి తీసుకువచ్చినట్లు కర్రి ప్రభాకర బాలాజీ వెల్లడించారు. ఆలయాలతో పాతూరు ఆధ్మాత్మిక శోభ సంతరించుకుంటుందని కర్రి భాస్కరరావు అన్నారు. ఈ మూడు రోజులు పాటు జరిగే రామాలయం పున:ప్రతిష్టాపన మహోత్సవంలో భక్తులందరూ పాల్గని రాములు వారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. కొడవటిగంటి నరసింహాచార్యులు యాజ్ఞికులుగా వ్యవహరిస్తున్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



పోడూరు,(పాలకొల్లు రూరల్), మే 03, ప్రభాత వార్త : పాలకొల్లు మండలం తిల్లపూడి గ్రామంలో వర్షాల కారణంగా దెబ్బతిన్న వారి చేలు, కళ్ళాలలో తడిసిన ధాన్యాన్ని పాలకొల్లు శాసన సభ్యులు డా.నిమ్మల నాయుడు బుధవారం పరిశీలించారు. రైతులు వారి ధాన్యం అమ్ముకోవడానికి పడే కష్టాలను శాసనసభ్యుల దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా డా.నిమ్మల మాట్లాడుతూ ఈరోజు ఏ కళ్ళాల్లోకి వెళ్ళినా, ఏ చేలోకి వెళ్ళినా, ఏ పుంతలకి వెళ్ళినా ధాన్యం తడిసిపోయి, రంగు మారుతూ రైతులు దీనావస్థలో ఉన్న పరిస్థితి. ఇది ప్రకృతి తప్పిదం కాదు ప్రభుత్వ తప్పిదం. ఎందుకంటే ఏప్రిల్ మొదటి వారంలోనే కోతలు కోసి పంట చేతికొచ్చినా కూడా ఏప్రిల్ 15వ తేదీ వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడంతో, ధాన్యం కొనేవాళ్ళు లేకపోవడంతో, మొదటి వారంలో కొయ్యవలసిన కోతలు కూడా మూడవ వారంలో కోసే పరిస్థితికి తీసుకురావడంతో రైతులు నష్టపోయినటువంటి పరిస్థితి. ధాన్యం పట్టుబడికి సంచులు ప్రభుత్వమే ఇస్తానని చెప్పి తీరా రైతులు భరోసా కేంద్రాలలో సంచులు సరిగా అందుబాటులో లేకపోవడంతో ఒక విధంగా సంచులు పోగేసుకుని ధాన్యం పట్టుబడి చేసి ట్రాక్టర్లకు ఎగుమతి చేస్తే, అగ్రికల్చర్ అసిస్టెంట్ సొసైటీ అసిస్టెంట్ వచ్చి ఫోటోలు తీసి అప్లోడ్ చేసి ఏ మిల్లుకు తీసుకువెళ్లాలో వాళ్ళు చెప్పేదాకా వేచి చూడడంతో అక్కడ వర్షాలు పడితే తడిసిపోయే పరిస్థితి. ఏం ఎందుకు పంపాలని నిర్ణయమైన తరువాత ఆ మిల్లుకు తీసుకువెళ్తే మళ్ళీ అక్కడ ప్రభుత్వము మిల్లర్ల మధ్య ఏ రహస్య ఒప్పందం జరుగుతోందో తెలియదు గానీ అక్కడ 5000 కట్టాలి 10000 కట్టాలి అని మిల్లర్లు డబ్బులు డిమాండ్ చేసి అలా కట్టకపోతే మీ ధాన్యం వెనక్కి పంపించేస్తాం అని బెదిరించి ఎదురు డబ్బులు కట్టించుకోవడం వల్ల కూడా రైతులు నష్టపోతున్నారు. ఇప్పటికైనా ఈ ప్రభుత్వం మేల్కొని రంగు మారిన ధాన్యం మొలకెత్తిన ధాన్యం, చేలలో కళ్ళల్లో నాని పోతున్న ధాన్యానికి కూడా సంచులు ఇచ్చి ఆ ధాన్యం కొనుగోలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉంది. లేదంటే తెలుగుదేశం పార్టీ తరపున రైతుల పక్షాన, ఎంతటి స్థాయిలోనైనా ఆందోళన చేసి రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని అన్నారు.

# ఇచ్చిన వాగ్దానాలను అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి దే...

ఉండి. మే3. ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను 98% అమలు చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిదే అని ఉండి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ పి.వి.ఎల్. నరసింహారాజు అన్నారు .మండల పరిధిలోని కలిగొట్ల గ్రామంలో రెండు రోజు గడపగడప మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం జరిగింది .నరసింహారాజు గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా అని ఆరా తీశారు .లబ్ధిదారులు నరసింహ రాజు పలకరింపుతో ఆనందం వ్యక్తం చేశారు . ఈసారి తప్పకుండా మీరు ఉండి నియోజకవర్గ ఎమ్మెల్యే కావటం ఖాయమని నరసింహారాజుకు లబ్ధిదారులు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నరసింహారాజు మాట్లాడుతూ రైతులు ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని వెంకయ్య వయ్యేరు కు వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు .మీ గ్రామ పంచాయతీకి గడపగడపకు కార్యక్రమం పూర్తయిన తర్వాత 20 లక్షలు నిధులు మంజూరు చేయడం జరుగుతుందని వెల్లడించారు .గ్రామంలోని సమస్యల పరిష్కారానికి మరో 20 లక్షలు నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు . ఈ రాష్ట్రంలో ఇచ్చిన వాగ్దానాలను 98 శాతం అమలు చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డి అన్నారు .రాష్ట్రం అభివృద్ధి చెందాలన్నా, సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి చేరాలన్న రెండోసారి జగన్మోహన్ రెడ్డిని సీఎం చేయవలసిన బాధ్యత మనందరిపై ఉందని పిలుపునిచ్చారు .ప్రభుత్వంపై ప్రతిపక్షాలు కుట్రలు కుతంత్రాలతో లేనిపోని నిరాధారమైన



నిందారోపణలు చేయటం సిగ్గుచేటు అన్నారు .జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సహాయ సహకారాలు చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తాయని గుర్తు చేశారు .టిడిపి జనసేన ఏరు దాటకముందు ఏరు మల్లయ్య ఏరు దాటాక బోడి మల్లయ్య అనే విధంగా వ్యవహరించటం మనమందరం చూసామని గుర్తు చేశారు. ఆ పార్టీలను నమ్ముకుంటే రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడుతుందని పేర్కొన్నారు .ప్రజలు విజ్ఞతతో ఆలోచించి జగన్మోహన్ రెడ్డిని రెండు సారి సీఎం చేసుకోవలసిన బాధ్యత మనందరిపై ఉందని తెలిపారు . ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ ప్రభావతి, వెంకట్ రాజు ,బోర్డు మెంబర్ రఘుపతి రాజు ,ఆచారావు,తాటిపటి పెదవీరప్ప , వెంకటేశ్వరరావు, సుబ్బారావు,బ్యాంకు అధ్యక్షులు పేరిచర్ల సూర్యనారాయణ రాజు ,కరీమేరకు నాగరాజు,పాకలపాటి రాము ,కృష్ణంరాజు ,తదితరులు పాల్గొన్నారు .

# అధిక ధరలతో ఇదేంకర్మ మనకి

భీమవరం మే 3 ప్రభాతవార్త : భీమవరం పట్టణ తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు ఇందుకూరి సుబ్రహ్మణ్యంరాజు ఆధ్వర్యంలో భీమవరం పట్టణం 7 వార్డు గాంధీనగర్ లెపర్సీ కాలనీ, ఎస్టీ కాలనీలో ఇదేంకర్మ మనరాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యదర్శి వెంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ పేద మధ్య తరగతి ప్రజలు పెరిగిన నిత్యావసర సరుకులు ఇంధన గ్యాస్ కరెంటు చార్జీలతో సతమత మవుచు ఇదేంకర్మ మనరాష్ట్రానికి అని వాపోతున్నారన్నారు. పట్టణ అధ్యక్షుడు హిందూపూర్ సుబ్రహ్మణ్య రాజు మాట్లాడుతూ 7 వార్డు గాంధీనగర్లో స్థానికులకు మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడుతున్నారని ఎన్నిసార్లు ప్రభుత్వానికి అర్జీలు పెట్టుకున్న ఎటువంటి సబ్సిడీ మంజూరు చేయలేదని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు మామిడిశెట్టి ప్రసాద్ నాయకులు యద్దు ఏసుపాదం గూడూరి రామకృష్ణ నాయకులు మాదాసు కనకదుర్గ



సయ్యద్ నసీమా బేగం ఎండి షబీనా కోళ్ల నాగబాబు చల్లబోయిన సుబ్బారావు మైలాబత్తుల ఐజాక్ బాబు చల్లబోయిన గోవింద్ మద్దుల రాము పాలా శ్రీరామదాసు గూడూరి సుబ్బారావు లంకి చిన్ని బొత్స వెంకటరమణ నేదునూరి గంగాధర్ దొంగ వెంకటేశ్వరరావు మాంతి గణపతి అంగర వెంకటేశ్వరరావు వాసర్ల ప్రభాకర్ మిర్తిపాటి గున్నేశ్వరరావు గూడూరి రమేష్ మరపట్ల శ్యాంబాబు మాత సురేష్ బాబు తదితర నాయకులు పాల్గొన్నారు.

# కండిగలమ్మ అమ్మవారి ఆలయ శంకుస్థాపన లో పాల్గొన్న ఎమ్మెల్యే తలారి

ద్వారక తిరుమల ప్రభాతవార్త: మండలంలోని గుండుగొలనుకుంట గ్రామ శివారులో రైతు చిలుకూరి ధర్మారావు తోటలో కండిగలమ్మ అమ్మవారి ఆలయ నిర్మాణానికి స్థానిక ఎమ్మెల్యే తలారి వెంకట్రావు బుధవారం ఉదయం శాస్త్రోక్తం గా శంకుస్థాపన చేశారు. అనంతరం అమ్మవారికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ద్వారకాతిరుమ మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువనేత బొండాడ వెంకన్న బాబు, జడ్పిటిసి చిగురుపల్లి సామ్యూల్, డీసీఎంఎస్ డైరెక్టర్ జంగా వెంకటకృష్ణారెడ్డి, ఎంపీటీసీ పెద్దిరెడ్డి రమ్య కుసుమక నాగేశ్వరావు, పార్టీ టౌన్ ప్రెసిడెంట్ ఉక్కుర్తి వెంకట్రావు, రుద్ర సురేష్, షేక్ అన్సారీ భాష, వైయస్ ఎంపీపీ ఎలమర్తి దుర్గాదేవి, బొండాడ సాత్విక్ రావు, చిలుకూరి నాగసుబ్రమణ్యం, చిలుకూరి చంద్రశేఖర్,చిలుకూరి ధర్ములు, అచ్యుత ఏసుబాబు, తేలు పెదబాబు, స్థానిక గ్రామ సర్పంచ్ బండారు ధనలక్ష్మి కాశీ, గోప నాగేశ్వరావు, బాలం వెంకటేశ్వరరావు, ప్రజాప్రతినిధులు, వైఎస్ఆర్సిపి నాయకులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# లక్నో వర్సెస్ చెన్నై జట్ల మ్యాచ్ రద్దు

## అకాల వర్షంతో చెరొక పాయింట్‌తో సరి




**లక్నో:** ఐపిఎల్ 2023సీజన్‌లో 45వ మ్యాచ్‌గా జరిగిన లక్నో పోరు అర్థాంతరంగా ముగిసింది. చెన్నై సూపర్‌కింగ్స్, లక్నోసూపర్‌జెయింట్స్ జట్లమధ్య జరిగిన మ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. మ్యాచ్‌ను రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించారు. బుధవారం సాయంత్రం ఈ మ్యాచ్‌మొదలుకావడమే వర్షం కారణంగా ఆలస్యంగా మొదలయింది. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్‌చేసిన లక్నో ఇన్నింగ్స్ పూర్తికావడా నికి నాలుగు బం తులు ఉండగా 19.2 ఓవర్లవద్ద వరుణుడు మరోసారి ఎంట్రీ ఇచ్చాడు. దీనితో అంపైర్లు మ్యాచ్‌ను నిలిపివేసారు. తర్వాతకూడా మ్యాచ్ నిర్వహించేపరిస్థితి లతేకపోవడంతో అంపైర్లు మ్యాచ్‌ను పూర్తిగా రద్దుచేస్తు న్నట్లు ప్రకటించారు. ఐపిఎల్ చరిత్రలో వర్షం కారణంగా రద్దయిన అతికొద్దిమ్యాచ్‌ల్లో ఈ మ్యాచ్‌కూడా చేరింది.

ఈ మ్యాచ్‌కు ముందువరకూ చెన్నై 9 మ్యాచ్‌లు ఆడి ఐదింట విజయం సాధించి పాయింట్ల పట్టికలో నాలుగోస్థానంలో ఉంది. లక్నోపైనెగ్గి 12 పాయింట్లతో రెండోస్థానానికి రావాలనిచూసింది. మ్యాచ్ రద్దయి ఒక్కపాయింట్ రావడంతోమూడోస్థానానికి చేరింది. అటు లక్నోకూడా మూడోస్థానంనుంచి రెండోస్థానానికి ఎగబాకింది. గుజరాత్ టైటాన్స్ 12పాయింట్లతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా లక్నో, చెన్నై సూపర్‌కింగ్స్ చెరొక 11 పాయింట్లతో వరుసగా రెండుమూడుస్థానాల్లోకొనసాగుతున్నాయి. మ్యాచ్‌కు ముందువరకూ పది పాయింట్లతో రెండోస్థానంలో ఉన్న రాజస్థాన్ రాయల్స్ నాలుగోస్థానంలోకి పడిపోయింది.ముంబై పంజా బ్‌మధ్య నేడు జరుగుతున్న రెండో మ్యాచ్‌లో పంజాబ్ విజయం సాధిస్తే ఆ జట్టు 12 పాయింట్లతో రెండోస్థానానికి ఎగబాకే అవకాశం ఉంటుంది.



## పిచ్‌కవర్లను కప్పుతూ జాంటీరోడ్స్ పెద్దమనసు!

**లక్నో:** ఐపిఎల్ సీజన్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌కు కోచ్‌గా వ్యవహరిస్తున్న దక్షిణాఫ్రికా క్రికెటర్ జాంటీ రోడ్స్ మంచి ఫీల్డర్‌మాత్రమేకాకుండా ఎంతోమంచి మనసున్నవాడు కూడా. సాధారణంగా మ్యాచ్‌లకు వర్షం అంతరాయి కలిగిస్తే పిచ్‌పై కవర్లను కప్పడం చూస్తాం. కానీ ఆ కవర్లు లాగడానికి గ్రౌండ్‌మెన్ చాలా కష్టపడతారు. చాలా బరువుండే దానికి గ్రౌండ్‌లోకి తీసుకురావడం కత్తిమీద సామే. ఆకష్టం తెలిసినోడు కాబట్టే జాంటీరోడ్స్ గ్రౌండ్‌మెన్‌కు తనవంతు సాయం చేసాడు. బుధవారం సిఎస్కే, ఎల్ఎస్జీ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించింది. లక్నో ఇన్నింగ్స్‌సమయంలో వర్షం రావడంతో గ్రౌండ్ సిబ్బంది రెయిన్ టర్పయిన్ కవర్‌తో గ్రౌండ్‌లోకి వస్తున్నారు. ఇదిచూసిన జాంటీరోడ్స్ వారితోపాడు కవర్‌ను లాగేందుకు యత్నించాడుప. సిబ్బంది వద్దని వారించినా రోడ్స్ వినిపించుకోకుండా తన పనిచేసాడు. ఇంతలో ఒక వ్యక్తి వచ్చి వద్దుసార్ మేం చూసుకుంటాం అనగానే రోడ్స్ అక్కడినుంచి నిష్క్రమించాడు. ఇందుకు సంబంధించిన విడియో ఇపుడు నెట్టింట వైరల్ అవుతోంది. అయితే ఈమ్యాచ్ వర్షం కారణంగా రద్దయింది. లక్నో తొలి ఇన్నింగ్స్‌లోనే ప్రారంభం అయిన వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో మ్యాచ్‌రద్దుచేస్తున్నట్లు అంపైర్లుప్రకటించిన సంగతి తెలిసిందే.

## ఐపిఎల్‌కు లక్నోకెప్టెన్ దూరం

### మిగిలిన మ్యాచ్‌లకు కృనాల్‌పాండ్య కెప్టెన్

**లక్నో:** ఐపిఎల్2023సీజన్‌లో లక్నోసూపర్‌జెయింట్స్‌కు సూపర్‌షాక్ తగిలింది. గాయంతో లక్నో కెప్టెన్ కెఎల్‌రాహుల్ ఐపిఎల్ టోర్నీ మొత్తానికి దూరం కానున్నాడు. సోమవారం ఆర్సీబీతో జరిగినమ్యాచ్‌లో కెఎల్‌రాహుల్ ఫీల్డింగ్‌చేస్తూ తీవ్రంగా గాయపడ్డాడు. బౌడరీ లైన్‌వద్ద బంతిని ఆపేందుకు పరిగెడుతూ మైదానంలో కుప్పకూలాడు. దీనితో తొడ కండరానికి గాయం కావడంతో లేవడానికి ఇబ్బందిపడ్డాడు. ఫిజియోలు వచ్చి స్ట్రెచర్‌పై రాహుల్‌ను తీసుకెళ్లారు. అయితే లక్నో బ్యాటింగ్ సమయంలో చివరిలో వచ్చిన రాహుల్ పరిగెత్తడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నాడు. కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం లక్నోజట్టుతో ఉన్నప్పటికీ సిఎస్కేతో మ్యాచ్‌కు దూరం అవుగతాడు. రాహుల్ బుధశారమే ముంబయికి బయలుదేరాడు. బిసిసిఐ అధ్వర్యంలో వైద్యులు స్క్రీనింగ్‌చేసారు. రిపోర్టులతో వచ్చే ఫలితంపైనే కెఎల్‌రాహుల్ ఆడతాడా లేదా అనే అంశంపై స్పష్టత రానుంది. రాహుల్ గాయంతో తీవ్రత ఎక్కువ ఉంటే ఐపిఎల్ టోర్నీమొత్తానికే దూరం అవుతాడు. డబ్ల్యుటిసి ఫైనల్ కూడా అనుమానమే. ఆర్సీబీతో మ్యాచ్‌కుముందుప్రాక్టీస్‌లో గాయపడిన లక్నో బౌలర్ జయదేవ్ ఉనద్కట్ ప్రస్తుతంముంబైలో బిసిసిఐ పర్యవేక్షణలోనే వైద్యుల పర్యవేక్షణలో ఉన్నాడు. ఇక లక్నోకు కెప్టెన్‌గా కృనాల్‌పాండ్యా కొనసాగుతాడు. జూన్ 7నుంచి 11వరకూ జరిగే డబ్ల్యుటిసి ఫైనల్ ఆడేందుకు టీమిండియా జట్టులో రాహుల్ ఉన్నాడు. రాహుల్ దూరంఅయితే ఆతనిస్థానంలో ఎవరిని ఎంపికచేయాలన్నది బిసిసిఐ ఆలోచిస్తోంది. సోషల్‌మీడియాలోమాత్రం రాహుల్ దూరం అయితే సర్ఫరాజ్‌ఖాన్ ఇషాన్‌కిషన్ హనుమ విహారిల్లో ఎవరో ఒకరిని ఎంపికచేసే అవకాశం ఉందని అభిమానులు వెల్లడించారు.



## కాల్‌గర్ల్స్‌తో షమీ కాలక్షేపం

### షమీభార్య హాసీన్ జహాన్ ఆగ్రహం

**న్యూఢిల్లీ:** టీమిండియా స్టార్‌పేసర్ మహ్మద్‌షమీపై ఆతడిభార్య హసిన్‌జహాన్ మరోసారి సంచలన ఆరోపణలుచేసారు. షమీ తనను కట్నం డిమాండ్‌చేసాడని, ఆతడికి వేశ్యలతో వివాహేతర సంబంధాలున్నాయని ఆమె ఆరోపించారు. ఇప్పటికీ ఆతడు వేశ్యలతో గడుపుతున్నాడని ఆమె ఆరోపించింది. షమీ అరెస్టు వారంట్‌పై స్టే ఎత్తివేయాలని ఆమె దాఖలుచేసిన పిటిషన్‌ను కలకత్తా హైకోర్టు కొట్టివేసింది. దీనితో తనభర్తపై మరిన్ని ఆరోపణలుచేసిన ఆమె సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్‌పిటిషన్ దాఖలుచేసారు. షమీ జహాన్‌మధ్య సంబందాలు దెబ్బతిన్నాయి. షమీపై గృహహింసకేసు పెట్టిన హసన్ ఆతడికి ఇతరస్త్రీలతో సంబంధాలున్నాయని ఆరోపించారు. దీనితోకోల్‌కత్తా పోలీస్ ఉమెన్స్ గ్రీవెన్స్ సెల్ షమీని ప్రశ్నించింది. తర్వాత ఆతడిపై అరెస్టు వారంట్ జారీ అయింది. తనపై హసిన్‌చేసిన ఆరోపణలు షమీ ఖండించారు. 2019సెప్టెంబరులోసెషన్స్‌కోర్టు అరెస్టు వారంట్‌తోపాటుక్రిమినల్ విచారణపైనా స్టే విధించిందని చెప్పాడు. దీనితో హసిన్ కలకత్తా హైకోర్టును ఆశ్రయించింది. అక్కడా ఆమెకు బ్రేక్‌పడింది. ఈసారి సేఉప్రీం కోర్టుకువెళ్లింది. షమీ కట్నం కావాలని డిమాండ్‌చేసాడని, వేశ్యలతో సంబందాలుపెట్టుకున్నాడని, ముఖ్యంగా బిసిసిఐ పర్యటనల సమయంలో ఆతడు వేశ్యలతోగడిపాడని తాజాగా ఆరోపించింది. నెలకు పదిలక్షలు భరణం చెల్లించాలని ఆమె కోర్టునుకోరారు. కాని కోర్టు మాత్రం ప్రతినెలా రూ.1.30 లక్షలు భరణంగా చెల్లించాలని షమీని ఆదేశించింది. గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్న షమీ ఇప్పటివరకూ తొమ్మిది మ్యాచ్‌లు ఆడి14 వికెట్లుతీసిపర్పుల్‌క్యాప్‌అందుకున్నాడు.ఢిల్లీకేపిటల్స్ మ్యాచ్‌లో షమీ 4వికెట్లుతీసాడు.



## ఇదే నా రిటైర్మెంట్ అని మీరే డిసైడ్‌చేసుకున్నారు!

### కామెంటేటర్‌కు ధోనీ ఝలక్

**చెన్నై:** ఐపిఎల్ 16వ సీజన్ సిఎస్కె కెప్టెన్ ఎంఎస్‌ధోనీకి చివరిదని అందరూ అనుకుంటున్నారు. అందుకే సిఎస్కె ఎక్కడ మ్యాచ్ ఆడినా కేవలం ధోనీని చూడటంకోసమే పోటెత్తినట్లుగా ఫ్యాన్స్ వస్తున్నారు. సిఎస్కె గెలవడంతో సంబంధం లేకుండా కేవలం ధోనీకోసమే ఐపిఎల్‌చూస్తున్నట్లుగా అభిమానులుసైతం వివరిస్తున్నారు. ఎక్కడ మ్యాచ్ ఆడినాధోనీ బ్యాటింగ్‌కోసమే ఎంతో ఆతృతతో చూస్తున్నారు. రెండు బంతులాడినా చాలన్నట్లుగా ఫ్యాన్స్‌తీరు ఉంది. స్టేడియంలోని స్టాండ్స్‌మొత్తం సిఎస్కె జెర్సీలతో నిండిపోతాయి. టాస్ పడటానికి ముందునుంచే స్టేడియానికి పోటెత్తిన అభిమానులు ధోనీ ధోనీ అంటూ లక్నోస్టేడియంలో బుధవారం హోరెత్తించారు. టాస్ గెలిచిన సిఎస్కె కెప్టెన్‌ధోనీ బౌలింగ్ ఎంచుకున్నాడు. ఇది చివరి ఐపిఎల్ అని ఫేర్‌వెల్‌గా మీకు సపోర్టుచేయడానిక ఇఇంతమంది వచ్చారు. దీన్ని ఎలా స్వీకరిస్తారు అని కామెంటేటర్ ప్రశ్నించాడు. ధోనీ ఇదినా చివరి ఐపిఎల్ అని మీరే డిసైడ్ అయ్యారు. నేనుకాదు అని నవ్వుతూ చెప్పాడు. అయితే వచ్చే ఏడాది ఐపిఎల్‌లో లక్నోలో మళ్లీ ధోనీని చూస్తాం సిద్ధంగా ఉండండి అనగానే అభిమానులు ధోనీ ధోనీ అని గట్టిగా అరుస్తూ చప్పట్లు చరిచారు. ఐపిఎల్ తర్వాత రిటైర్ కావాలని అనుకోడంలేదని, వచ్చే ఐపిఎల్‌కూడా ఆడే ఛాన్స్ ఉందని అభిమానులు తమకుతాము ఊహించుకుంటున్నారు. ఏదైనా ధోనీ రిటైర్మెంట్ వెనుక ఉన్న మిస్టరీకి కొంత జవాబు దొరికింది. క్లియర్ కావాలంటే ఐపిఎల్ 16వ సీజన్‌ఎండింగ్‌వరకూ చూడాల్సిందే.



## కోహ్లీ వర్సెస్ గంభీర్

### జరిమానా సరిపోదు.. శిక్ష పడాల్సిందే

### దిగ్గజ క్రికెటర్ సునీల్ గవాస్కర్

**న్యూఢిల్లీ:** గౌతమ్ గంభీర్, విరాట్‌కోహ్లీ మైదానంలోచేసిన హల్‌చల్ సోషల్‌మీడియాలో పదేపదే వైరల్ అయింది. దీనితో ఐపిఎల్ నిబంధనలమేరకు వారిద్దరికి మ్యాచ్‌ఫీజులో 100శాతం కోత విధించారు. విరాట్‌కు కోటిరూపాయలకుపైగాను, గౌతమ్ గంభీర్‌కు 25 లక్షలవరకూ జరిమానాపడింది. ఈక్రమంలో క్రికెట్ దిగ్గజం సునీల్ గవాస్కర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసాడు. సీనియర్లుప్రవర్తించిన తీరు ప్రపంచానికి ఏం చెపుతామనుకున్నారని ప్రశ్నించాడు. ఇలాంటి సంఘటన జరిగినపుడు కేవలం జరిమానాతో సరిపెట్టడం సరైందికాదని కఠిన శిక్ష విధించాలనిసూచించాడు. లక్నో ఆర్సీబీ మ్యాచ్ లైవ్ చూడలేదని, వాగ్వాదం మాత్రం విజువల్స్ చూసానని ఇలాంటివి క్రికెట్‌కు మంచిది కాదు. వందశాతం జరిమానా ఏంటి. కోహ్లీ సీజన్‌కు 17 కోట్లు తీసుకుంటాడు. టోర్నీమొత్తం ప్లే ఆఫ్స్ ఫైనల్‌కలిపి 16 మ్యాచ్‌లు ఆడతాడనుకుంటే ఒక్కోమ్యాచ్‌ఫీజు కోటి అవుతుంది. ఆతడిపై జరిమానా కోటి అవుతుంది. ఇది భారీ జరిమానాయే. అయితే గంభీర్‌పరిస్థితి నాకు తెలియదు. ఆతడి ఫీజువివరాలుఫ్రాంచైజీకే తెలుసు. ఐపిఎల్ నిర్వాహకులు ఇలాంటివి మళ్లీ రాకుండా చూడాలి.

ఇప్పటికైతే భారీ శిక్ష వేసినట్లే అయితే ఇది సరిపోదు. పనిష్‌మెంట్‌మోతాదు పెంచాలి. మాకాలంలోను మైదానంలో పోటీతత్వం ఉండేది. మరీ ఇంత దూకుడును ఎవరిలోనూ చూడలేదు. ఇపుడు అంతా టీవీల్లోప్రత్యక్షంగా మ్యాచ్‌లను చూస్తున్నారని కాబట్టి మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం క్రికెటర్లుకు ఎంతో ఉందని అన్నాడు. మళ్లీరిపీట్‌చేస్తే క్రికెటర్లను సస్పెండ్‌చేయాలని సూచించాడు.

# గోఫస్ట్‌పై ప్రాట్ అండ్ విట్నీ కౌంటర్!

**న్యూఢిల్లీ, మే 3:** బడ్జెట్ ధరలో విమాన సేవలు అందించే గోఫస్ట్ విమాన సంస్థను ఆర్థిక కష్టాలు చుట్టుముట్టాయి. దీంతో మూడు రోజుల పాటు సర్వీసులను నిలిపివేసింది. స్వచ్ఛంద దివాలా ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టిని ఆశ్రయించింది. అమెరికాకు చెందిన ప్రాట్ అండ్ విట్నీ సంస్థ సకాలంలో ఇంజిన్లను సరఫరా చేయకపోవడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందని గోఫస్ట్ ఆరోపించింది. ఈ ఆరోపణలను పిడబ్ల్యు సంస్థ ఖండించింది. తమకు గోఫస్ట్ సంస్థ సకాలంలో చెల్లింపులు చేయని దాఖలాలు చాలా ఉన్నాయని తెలిపింది. 'ప్రాట్ అండ్ విట్నీ సంస్థ ఎయిర్‌లైన్ కస్టమర్ల విజయానికి కట్టుబడి ఉంటుంది. మేం కస్టమర్లందరికీ డెలివరీ షెడ్యూల్‌ల విషయంలో ప్రాధాన్యత నిస్తూనే ఉన్నాం. గో ఫస్ట్‌కి సంబంధించిన మార్చి 2023 మధ్యవర్తిత్వ తీర్పును మా సంస్థ పాటిస్తోంది. ఇది న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఇంతకుమించి మేం ఏమీ మాట్లాడబోం' అని ప్రకటనలో పేర్కొంది. చెల్లింపుల వివరాలను మాత్రం ఆ సంస్థ వెల్లడించలేదు. ఇంజిన్ల సమస్యలతో గోఫస్ట్ సంస్థ 57 విమానాల్లో 28 కార్యకలాపాలు ఆపేయడంతో ఆర్థిక సమస్యలు తీవ్రమయ్యాయి. ఫలితంగా ఈ నెల 3,4 తేదీల్లో సర్వీసులను నిలిపి వేయడంతో పాటు దివాలా పరిష్కార ప్రక్రియ కోసం ఎన్‌సిఎల్‌టి ఢిల్లీ బెంచ్‌కి స్వచ్ఛందంగా దరఖాస్తు చేసుకుంది.




గోఫస్ట్‌కు అనుకూలంగా సింగపూర్ ఇంటర్నేషనల్ ఆర్బిట్రేషన్ సెంటర్ ఇచ్చిన తీర్పును అమలు చేసేందుకు అమెరికా ఇంజిన్ల సంస్థ ప్రాట్ అండ్ విట్నీ నిరాకరించడంతోనే తాము ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని తెలిపింది. ఎన్‌సిఎల్‌టి కనుక తమ దరఖాస్తును అంగీకగిస్తే, విమానాలు మళ్లీ నడుపుతామని సంస్థ తెలిపింది. గోఫస్ట్ దివాలా నేపథ్యంలో స్టాక్ మార్కెట్లో ఇంటర్‌గ్లోబ్ ఏవియేషన్, స్పైస్‌జెట్ షేర్లు పరుగులు తీశాయి. గోఫస్ట్ దివాలా పరిష్కారానికి దరఖాస్తు చేయడం, మూడు రోజుల పాటు సర్వీసుల రద్దు నేపథ్యంలో ఈ స్టాక్స్‌కు కొనుగోళ్లు వెల్లువెత్తాయి. బిఎస్ఇలో ఇండిగో షేరు 7.99 శాతం మేర లాభంతో 2,235 వద్ద ట్రేడవుతుండగా, స్పైస్‌జెట్ షేరు కూడా 5.58 శాతం లాభంతో 33.25 వద్ద ట్రేడవుతోంది.

## గుజరాత్‌లో అంబానీ వర్సెస్ అదానీ..

**అహ్మదాబాద్, మే 3:** కొంత గ్యాస్ తీసుకున్న తర్వాత గౌతమ్ అదానీ మళ్లీ పతస్పీడ్ అందుకున్నారు. అయితే ఈ సారి పోరుకు గుజరాత్ క్షేత్రంగా మారబోతోంది. దేశంలోని దిగ్గజ వ్యాపారవేత్తలు అంబానీ, అదానీ ఒక కంపెనీ కోసం సొంత రాష్ట్రంలో పోటీకి దిగడం ఆసక్తిని రేకెత్తిస్తోంది. దివాలా తీసిన కంపెనీని కొనుగోలు చేసేందుకు దిగ్గజాల మధ్య గట్టి పోటీ మొదలైంది. ఈ క్రమంలో గుజరాతకు చెందిన భద్రేశ్వర్ విద్యుత్‌ను కొనుగోలు చేసేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీపవర్, టొరెంట్ పవర్, వేదాంత, జిందాల్ పవర్ సహా 14 కంపెనీలు రేసులో నిలిచాయి. దివాలా ప్రక్రియలో ఉన్న భద్రేశ్వర్ విద్యుత్‌ను సొంతం చేసుకునేందుకు వీటి మధ్య గట్టి పోటీ జరగనుందని తెలుస్తోంది. విద్యుత్ ప్లాంట్‌కోసం రిలయన్స్ ఇండస్ట్రీస్, అదానీ గ్రూప్ మధ్య పోటీ ఎలా ఉండనుందనే దానిపై మార్కెట్లో ఆసక్తి నెలకొంది.



గతంలో కూడా రెండు సంస్థలు అనేక ప్రాజెక్టుల్లో ముఖాముఖి పోటీలో నిలిచాయి. ఈ రెండు హెవీవెయిట్ కార్పొరేట్ హౌస్‌లు గతంలో ఎస్‌కెఎస్‌పవర్, ల్యాంకో అమర్‌కంటక్ పవర్ కోసం రిజల్యూషన్ ప్లాన్‌లను అందించిన విషయం విదితమే. అయితే అప్పటిలో రెండు దూకుడుగా వేలం వేయలేదని అంతర్గత వర్గాల ద్వారా సమాచారం. ఇప్పటికే రెండు గ్రూప్స్ తమ బిడ్లను దాఖలు చేశాయి. అలాగే పెద్ద కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్, అదానీ గ్రూప్స్ ఫ్యూచర్ రిటైల్ వ్యాపారాన్ని చేజిక్కించుకోవడం కోసం తమఆసక్తిని సమర్పించాయి. భద్రేశ్వర్‌విద్యుత్‌పై ఆసక్తి చూపిన ఇతర కంపెనీలు షెరిషా టెక్నాలజీస్, అనిల్ జైన్‌కు చెందిన రిఫెక్స్ ఇండస్ట్రీస్‌లో కంపెనీ ఇటీవల 22.7శాతం వాటాలను కొనుగోలుచేసింది. జెపి ఇస్కాన్, కాండ్లా ఆగ్రో అండ్ కెమికల్స్, కచ్ కెమికల్స్ ఇండస్ట్రీస్ కూడా ప్రారంభ బిడ్‌లను సమర్పించినట్లు సమాచారం. భద్రేశ్వర్ విద్యుత్‌కు గుజరాత్‌లోని కచ్‌లో ఒక్కొక్కటి 150 ఎండబ్ల్యు సామర్థ్యంతో రెండు బొగ్గు ఆధారిత విద్యుత్ ప్లాంట్లు ఉన్నాయి. మొదటి యూనిట్ 2015 ఫిబ్రవరిలో పూర్తికాగా, రెండో యూనిట్ ఫిబ్రవరి 2016లో పూర్తయింది.

## స్పైస్‌జెట్ సేవలు పునరుద్ధరణ

**ముంబై, మే 3:** దేశీయ విమానయాన రంగంలో కొంత గందరగోళ పరిస్థితులు అలుముకున్నాయి. మంగళవారం గో ఫస్ట్ డబ్బు కొరతతో దివాలా తీస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. అయితే ఈ అవకాశాన్ని అనుకూలంగా మలుచుకోవాలని స్పైస్‌జెట్ ప్రయత్నాలు ముమ్మరం చేసింది. గోఫస్ట్ దివాలా తీసిన తీయడంతో స్పైస్‌జెట్ పెద్ద నిర్ణయం తీసుకుంది. గ్రౌండ్ ఫ్లీట్‌ను తిరిగి ప్రారంభించేందుకు కృషి చేస్తున్నట్లు స్పైస్‌జెట్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ సింగ్ వెల్లడించారు. దాదాపు 25 విమానాలను పునరుద్ధరించడానికి రూ.400కోట్ల రుణం తీసుకోవాలని చూస్తోంది. పునరుద్ధరణ కోసం నిధులను ప్రభుత్వ ఎమర్జెన్సీ క్రెడిట్ లైన్ గ్యారెంటీ స్కీమ్ (ఇసిఎల్‌జిఎస్) తీసుకోనున్నట్లు తెలిపారు. త్వరలోనే గాల్లోకి తమ గ్రౌండెడ్ విమానాలు తిరిగి సేవల్లోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తున్నట్లు అజయ్‌సింగ్ తెలిపారు.




ఇసిఎల్‌జిఎస్ నిధుల్లో ఎక్కువ భాగం వినియోగించి, రాబోయే పీక్ ట్రావెల్ సీజన్‌ను కేపిటలైజ్ చేయడంలో, సద్వినియోగం చేసుకోవాలని కంపెనీ ప్రయత్నిస్తోంది. ఇంజిన్ తయారీదారు ప్రాట్ అండ్ విట్నీ సరఫరాను నిలిపివేయడంతో చాలా విమానాలు ఎగరగలేని పరిస్థితిలో ఉన్నాయని వాడియా గ్రూప్ ఎయిర్‌లైన్ గోఫస్ట్ సిఇఒ కౌశిక్ ఖోనా తెలిపారు. దీనివల్ల కంపెనీకినిధుల కొరత ఏర్పడి చమురుకంపెనీలకు బకాయిలను చెల్లించలేనిపరిస్థితులు ఏర్పాడ్డాయి. దీంతో కంపెనీలు చమురు సరఫరాను నిలిపివేయగా, రెండు రోజులు పాటు విమాన సేవలను తాత్కాలికంగా నిలిపివేసింది.

## 13యేళ్ల గరిష్టానికి సేవల రంగం

**న్యూఢిల్లీ, మే 3:** కొత్త ఆర్డర్లు, ఉత్పత్తి అత్యంత వేగంగా వృద్ధి చెందడంతో భారత సేవల రంగ కార్యకలాపాలు ఏప్రిల్‌లో దాదాపు 13యేళ్ల గరిష్టానికి చేరాయి. బుధవారం విడుదలైన డేటా ప్రకారం, ఎస్అండ్ పి గ్లోబల్ ఇండియా సర్వీసెస్ పిఎంఐ సూచి ఏప్రిల్‌లో 62 పాయింట్లకు పెరిగింది. 2010జూన్ తర్వాత ఇదే అత్యధికం కావడంవిశేషం. అంతకుముందు మార్చిలో పిఎంఐ సూచి 57.8 పాయింట్లుగా నమోదైంది. ధరల ఒత్తిడి ఉన్నప్పటికీ సేవల రంగ కార్యకలాపాలకు డిమాండ్ ఊపందుకుంది. ముఖ్యంగా ఆర్థిక, బీమా రంగాల్లో కొత్త ఆర్డర్లతోపాటు అంతర్జాతీయఆర్డర్లు కూడా భారీగా పుంజుకున్నాయి. వరుసగా మూడోనెలా కొత్త ఎగుమతి వ్యాపారాలు పెరిగాయి. అందుకు సేవల పిఎంఐ రికార్డు దశాబ్దానికి పైగా గరిష్టంగా నమోదయ్యాయి. ఇదే సమయంలో ఇన్‌పుట్ ఖర్చులు గడచిన మూడు నెలల్లో అత్యధికంగా పెరిగాయి. గిరాకీతో పాటు ఖర్చులు పెరగడంతో ఈ రంగంలోని కంపెనీలు సేవల ధరలను పెంచాయి. అయితే కొత్త ఉద్యోగాలు మాత్రం స్థిరంగానే ఉన్నాయని ఎస్అండ్‌పి నివేదిక తెలిపింది. కాగా పిఎంఐ సూచి సాధారణంగా 50పాయింట్లకుపైన నమోదైతే వృద్ధిగానూ, 50కంటే తక్కువ ఉంటే క్షీణతగాను పరిగణిస్తారు.



# వాణిజ్యం

## తగ్గనున్న వంట నూనె ధరలు!

**ముంబై, మే 3:** ఆర్థిక సంవత్సరం మొదలైందంటే చాలా ప్రజలు ఎన్నో ఆశలతో ఎదురుచూస్తుంటారు. నిత్యావసర వస్తువుల ధరల్లో మార్పులు జరుగుతాయని ఆశతో ఉంటారు. నిత్యావసర వస్తువుల్లో ఒకటైన వంట నూనె ధరలు కొద్ది రోజుల నుంచి స్థిరంగా కొనసాగుతున్నాయి. ప్రస్తుతం పెళ్లిళ్ల సీజన్ కావడంతో కేంద్రం గుడ్ న్యూస్ అందించింది. వంట నూనె ధరలను తగ్గిస్తూ ఊరటనిచ్చారు. గ్లోబల్ మార్కెట్‌లలో రేట్ల తగ్గుదలకు అనుగుణంగా దేశీయ మార్కెట్లో కూడా వంట నూనె ధరలను తగ్గించాలని ఆయిల్ కంపెనీలకు ప్రభుత్వం ఆదేశాలు జారీచేసింది. కుకింగ్ ఆయిల్ ధరలను ఏకంగా 6శాతం తగ్గించాలని అధికారులు నిర్ణయం తీసుకున్నారు. అంతేకాకుండా ఇంటర్నేషనల్ మార్కెట్‌లో కమొడిటీ రేట్లకు అనుగుణంగా వంట నూనె ధరలు కూడా తగ్గించాలని తెలిపింది. ఫార్చ్యూన్ బ్రాండ్ ఆయిల్, జెమిని ఎడిబుల్ అండ్ ఫ్యాట్స్ వంటి కంపెనీలు వంట నూనె ధర లీటరుకు రూ.5 నుంచి రూ.10 చొప్పున తగ్గించనున్నట్లు తెలిసింది. ఈ రేట్లు త్వరలో అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది.



## అదానీ విల్మార్ లాభాలు 60% డౌన్

**ముంబై, మే 3:** మార్చి 2023తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలోని చివరి నాలుగో త్రైమాసికంలో అదానీ విల్మార్ లాభం యేడాది ప్రాతిపదికన ఏకంగా 60శాతం తగ్గి రూ.94 కోట్లకు పరిమితమైంది. ఆదాయం కూడా 7శాతం క్షీణించింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో నికర లాభం రూ.234 కోట్లుగా నమోదయింది. ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.13,872.6గా నమోదయింది. గత యేడాది ఇదే త్రైమాసికంలో ఆపరేషన్స్ ద్వారా వచ్చిన ఆదాయం రూ.14,917.2 కోట్లుగా నమోదయింది. అంటే ఏడు శాతం క్షీణించింది. 2022-23 పూర్తి ఆర్థిక సంవత్సరానికిగాను ఆదాయం రూ.58,185 కోట్లు కాగా, లాభం రూ.582 కోట్లుగా నమోదైంది.




2023లో ఈ కంపెనీ సేల్స్ 5 మిలియన్ మెట్రిక్ టన్నులను క్రాస్ చేసింది. వీట్, రైస్ ఈ రెండింటి వ్యాపారం గత ఆర్థిక సంవత్సరంలో రూ.1000 కోట్లు దాటింది. ఎడిబుల్ ఆయిల్ రంగంలో 8శాతం వృద్ధి నమోదయింది. అదానీ విల్మార్ అన్ని కేటగిరీల వ్యాల్యూమ్ పెరుగుదల 3శాతంగా నమోదైంది. 2023లో ఫుడ్ అండ్ ఎఫ్ఎంసిజి సెగ్మెంట్ రెవెన్యూ రూ.4000 కోట్లుగా నమోదయిందని, యేడాది ప్రాతిపదికన 39శాతం వృద్ధిని నమోదు చేసిందని, వ్యాల్యూమ్ పరంగా 55శాతం పెరిగిందని కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. ఎడిబుల్ ఆయిల్స్ బ్రాండెడ్ సేల్స్ వ్యాల్యూమ్ 4 శాతం పెరిగినట్లు వెల్లడించింది. కాగా హిండెన్ బర్గ్ రీసెర్చ్ నివేదిక అనంతరం గత కొన్ని నెలలుగా అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు నష్టాల్లో కూరుకుపోయిన విషయం విదితమే.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, మే 3:** సెన్సెక్స్‌లో వరుస ఎనిమిది రోజుల లాభాలకు బుధవారం బ్రేక్ పడింది. ఉదయమే నష్టాలతో ప్రారంభమైన దేశీయ స్టాక్ మార్కెట్లు రోజంతా అదే బాటలో పయనించాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు మార్కెట్లపై ప్రభావం చూపాయి. ఉదయం సెన్సెక్స్ 61,274.96 పాయింట్ల వద్ద ప్రారంభమైంది. ఇంట్రాడేలో 61,024.44 పాయింట్ల వద్ద కనిష్టానికి చేరింది. సెన్సెక్స్ చివరికి 161.41 పాయింట్ల నష్టంతో 61,193.30 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 57.80 పాయింట్లు క్షీణించి 18,089.85 వద్ద ముగిసింది.



మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఆరు పైసలు పుంజుకొని 81.81 వద్ద నిలిచింది. హిందుస్థాన్ యూనిలీవర్, ఏసియన్ పెయింట్స్, టాటా మోటార్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఐటిసి, నెస్లే ఇండియా, కోటక్ మహీంద్రా బ్యాంకు, మారుతి సుజుకి షేర్లు పుంజుకున్నాయి. భారతీ ఎయిర్‌టెల్, టెక్ మహీంద్రా, యాక్సిస్‌బ్యాంకు, టిసిఎస్, ఎల్అండ్‌టి, బజాజ్ ఫైనాన్స్, సన్‌ఫార్మా, రిలయన్స్, ఎస్‌బిఐ, విప్రో వంటి షేర్లు నష్టపోయాయి. హావెల్స్ ఇండియా షేరు బుధవారం 1.57 శాతం పెరిగి రూ.1,244 వద్ద నిలిచింది. రూ.1 ముఖ విలువ కలిగిన ఒక్కో షేరుపై రూ.4.50 తుది డివిడెండ్ ఇవ్వాలని కంపెనీ నిర్ణయించింది. మార్చితో ముగిసిన త్రైమాసిక ఫలితాలను అదానీ విల్మార్ ప్రకటించింది. పన్నేతర లాభాలు 56శాతం, ఆదాయం 8శాతం క్షీణించడం విశేషం. దీంతో కంపెనీ షేరు ఈ రోజు 4.59 శాతం నష్టపోయి రూ.396.40 వద్ద నిలిచింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.